V3 NEWS
www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
సోమవారం
09-09-2024
సంపుటి : 01 | సంచిక : 127 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD

## భారత్‌లో చేరండి !

పాకిస్తాన్ మాదిరి విదేశీయుల్లా కాదు.. మా సొంతంగా భావిస్తున్నాం..

370రద్దు నుంచి జమ్ముకశ్మీర్‌లోని భద్రతా పరిస్థితిలో భారీ మార్పు వచ్చింది

బీజేపీ ఉన్నంత వరకు 370 పునరుద్ధరణ అసాధ్యం

పీవోకే ప్రజలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



2



## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు
# న్యాయం చేస్తాం



- అక్రిడేషన్ కార్డు, ఇళ్ల పట్టా, హెల్త్ కార్డు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది
- వ్యవస్థల మీద నమ్మకం పెంచాలన్నదే మా లక్ష్యం
- వృత్తిపరమైన గౌరవం మనకు మనమే పెంచుకోవాలి"
- ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఇస్తాం..
- జర్నలిస్టులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

**విశ్వంభర, హైదరాబాద్**

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. "గతంలో జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది. సమస్యను పరిష్కరించాల్సిన వ్యక్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. అలా వ్యవహరించినప్పుడే సమస్యను పరిష్కరించవచ్చు. మా ప్రభుత్వం అనేక సమస్యలకు పరిష్కారం చూపింది. వృత్తిపరమైన గౌరవం మనకు మనమే పెంచుకోవాలి"

"గతంలో అసెంబ్లీ జరిగినప్పుడు జర్నలిస్టులను లోపలికి అనుమతించలేదు. మా ప్రభుత్వం వచ్చాక స్పీకర్ ను నేనే అసెంబ్లీ లోపలికి జర్నలిస్టులను అనుమతించాలని కోరా. ఏ వర్గంలో అయినా కొందరు చేసే పని వల్లనే ఇబ్బంది కలుగుతోంది. గతంలో సచివాలయానికి వెళ్లేందుకు మాకే అనుమతి లేదు. కొంత మందికి పాస్ లు ఇచ్చి లోపలికి రప్పించి ఇబ్బంది కలిగిస్తున్నారు. అలాంటి వారిని కట్టడి చేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపైనే ఉంది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు, ఇళ్ల పట్టా, హెల్త్ కార్డు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. వ్యవస్థల మీద నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో 73 మంది నిజాన్ని చూడక ముందే కన్ను మూశారు. అర్హులైన ప్రతి జర్నలిస్ట్కు ఫ్యూచర్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తాం" అని రేవంత్రెడ్డి అన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ డ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రష్యాకు
# అజిత్ దోభాల్!

- యుద్ధం ఆపేందుకు తొలి అడుగు
- ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే ప్రయత్నాల్లో భారత్



2

## నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తాం

రాష్ట్రవ్యాప్తంగా వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు

మోటారు వాహన చట్టం భవిష్యత్‌లో మరింత కఠినతరం

కేంద్ర రవాణా చట్టానికి అనుబంధంగా మరికొన్ని సంస్కరణలు


రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

9

## దేశంలో మంకీపాక్స్
# తొలి కేసు?

- భయాందోళన వద్దు
- ఇటీవల భారత్‌కు తిరిగి వచ్చిన యువకుడ్ని అనుమానిత కేసుగా గుర్తించాం
- ఆ రోగిని ఐసొలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నాం
- అతడి ఆరోగ్యం నిలకడగా ఉంది : కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడి

2



## ప్రకృతి సృష్టించిన
# వైపరీత్యం



2

- అందరం కలిసి కట్టుగా ఎదుర్కోవాలి
- ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలి
- ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటన

# హైడ్రా కీలక నిర్ణయం..

- ఎన్టీఎల్, బఫర్లో జోన్లో వచ్చే
- కొత్త నిర్మాణాలను మాత్రమే కూలుస్తున్నాం
- నివాసం ఉంటున్న ఏ ఇంటినీ కూల్చబోం
- కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి..

**విశ్వంభర, హైదరాబాద్:**

చెరువులు, కుంటలు, నాలాలను ఆక్రమించి ఇళ్లు, వాణిజ్య భవనాలు నిర్మించిన వారిపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కొరడా ఝళిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్రమ కట్టడాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదివారం వివరణ ఇచ్చారు. ఎన్టీఎల్, బఫర్లో జోన్లో వచ్చే కొత్త నిర్మాణాలను..

మిగతా2లో...





9


## తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉంది : కేసీఆర్

## 9 నెలల కాంగ్రెస్ పాలన
# రైతుల పాలిట శాపం

రేషన్ కార్డు సంబంధం లేకుండా అమలు చేస్తామని చెప్పారు

మేము లిస్ట్ ఇచ్చినా ఒక్క రైతును కూడా ఆదుకోలేదు

- రుణమాఫీ చేసింది రూ.15 వేల కోట్లే
- గిరిజనేతర రైతులకు కూడా రుణమాఫీ కాలేదు
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు



2

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి

## అల్లూరి జిల్లాకు
# ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరికలు

విశాఖలో కొండచరియలు విరిగిపడ్డాయి

కొల్లేరు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విజయవాడలో ఎనిమిదో రోజు కూడా బాధితులు నీటిలోనే ఉన్నారు.
- ఆహారం, తాగునీరు అందించాం.. కూరగాయలు పంపిణీ చేశాం..
- వరద సహాయక చర్యలపై గవర్నర్ సంతృప్తి
- కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం చంద్రబాబు

2





## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 99 | ₹ 121 |
| స్కిన్ | స్కిన్‌లెస్ |
| ₹ 175 | ₹200 |

# పారదర్శక పాలనకు కృషి అభినందనీయం



3

- ఉద్యోగ క్యాలెండర్ ముందస్తు ప్రకటన ప్రయోజనకరం
- అవినీతి అధికారులపై వెంటనే చర్యలు శుభ పరిణామం
- క్షేత్రస్థాయిలో అధికారులు భయంతో పని చేస్తున్నారు
- సమాచారహక్కు మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు
- ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయం
- సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు: డా.కాచం

# హైడ్రా కీలక నిర్ణయం..

## కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి..

(మొదటి పేజీ తరువాయి)



మాత్రమే కూలుస్తున్నామని తెలిపారు. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇప్పటికే నిర్మించి, అందులో ఎవరైనా నివాసం ఉంటే ఆ ఇళ్లను పడగొట్టబోమని కీలక ప్రకటన చేశారు.ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంటే మాత్రం కూల్చేస్తామని స్పష్టం చేశారు. మల్లంపేట చెరువులో కూల్చివేస్తున్న భవనాలు నిర్మాణదశలో ఉన్నాయని, బఫర్‌జోన్‌లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని ధ్వజమెత్తారు. సున్నం చెరువులో నిర్మించిన కొన్నిషెడ్లు వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారని, గతంలో కూడా వాటిని కూల్చినట్లు గుర్తుచేశారు. మళ్లీ నిర్మాణాలు చేపట్టడంతోనే ఇప్పుడు కూల్చివేస్తున్నట్లు వివరించారు.


ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న ఇళ్లు, ప్లాటు, భూమి కొనుగోలు చేయవద్దు..

బిల్డర్ విజయలక్ష్మిపై క్రిమినల్ కేసులు నమోదు చేశామన్న కమిషనర్, మాజీ ఎమ్మెల్యే కాటసాని భూపాల్‌రెడ్డిపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఆక్రమణలో ఉన్న ఏ ఇంటినీ కూల్చబోమని ప్రజలందరికీ హామీ ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న స్థలాలు, ఇళ్లు మాత్రం కొనుగోలు చేయొద్దని ఏవీ రంగనాథ్ తెలిపారు.

మరోవైపు హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ లోని నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నారు. ఐదు అంతస్తుల భవనం సహా మూడు అంతస్తుల ఇంటిని కూల్చివేశారు. వీటికి తోడు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఏర్పాటు చేసిన 15 షెడ్లు, 20కిపైగా గుడిసెలు, ఒక హోటల్‌ను కూడా హైడ్రా ఆఫీసర్లు తొలగించారు. అనుమతి లేకుండా నిర్మించిన అన్ని నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు.

ఇప్పటికే ఆ పరిధిలోని భవనాలకు మార్కు చేసిన హైడ్రా సిబ్బంది కూల్చివేతలను సాగిస్తున్నారు. సున్నం చెరువు మొత్తం విస్తీర్ణం 26 ఎకరాలు కాగా, చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో భారీ షెడ్లు, భవనాలను హైడ్రా బృందాలు ధ్వంసం చేస్తున్నాయి. సర్వే నంబర్లు 12, 13, 14, 16లో పదుల సంఖ్యలో షెడ్లు నిర్మించి కబ్జాదారులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. వాటిని హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేస్తున్నారు. అందుకోసం భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు.

# దేశంలో మంకీపాక్స్ తొలి కేసు?




**దిల్లీ:** ప్రపంచాన్ని భయపెడుతున్న మంకీపాక్స్ తొలి కేసు దేశంలో నమోదైనట్లు తెలుస్తున్నది. ఈ వైరస్ లక్షణాలున్న వ్యక్తికి ఎంపాక్స్ సోకినట్లు అనుమానిస్తున్నారు. ప్రత్యేక ఆసుపత్రిలోని ఐసొలేషన్‌లో అతడ్ని ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఆ వ్యక్తి నుంచి సేకరించిన నమూనాలను పరీక్షకు పంపినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవద్దని పేర్కొంది. ఎంపాక్స్ వైరస్‌తో పోరాడుతున్న దేశం నుంచి ఇటీవల భారత్‌కు తిరిగి వచ్చిన యువకుడ్ని అనుమానిత కేసుగా గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. ఆ రోగిని ఐసొలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు చెప్పింది. అతడి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు పేర్కొంది. ఆ వ్యక్తికి ఎంపాక్స్ సోకిందా లేదా అన్నది నిర్ధారించేందుకు అతడి నమూనాలను పరీక్ష కోసం పంపినట్లు వెల్లడించింది.

కాగా, ఎంపాక్స్‌కు సంబంధించిన ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఈ కేసును డీల్ చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఆ వ్యక్తిని కలిసిన వారిని గుర్తించేందుకు, అతడి నుంచి వైరస్ వ్యాప్తిని నిర్ధారించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్సీడీసీ) జారీ చేసిన ప్రమాద అంచనాలకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మంకీపాక్స్‌ను ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉన్నట్లు వివరించింది.

మరోవైపు తాజాగా ప్రపంచాన్ని వణికిస్తున్న ఎంపాక్స్ వ్యాప్తిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా గత నెలలో ప్రకటించింది. 2022 జనవరి నుంచి 2024 ఆగస్ట్ వరకు 120కుపైగా దేశాల్లో ఎంపాక్స్ వ్యాప్తి చెందినట్లు తెలిపింది. లక్షకుపైగా కేసులు నిర్ధారణ కాగా, 220కుపైగా మరణాలు నమోదైనట్లు పేర్కొంది.

# రష్యాకు అజిత్ డోభాల్!

**దిల్లీ:** ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే ప్రయత్నాల్లో భారత్ ఓ అడుగు ముందుకు వేయనుంది. దీనిలో భాగంగా మన దేశ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఈ వారం రష్యాకు వెళ్లనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు ఓ ఆంగ్ల మీడియా పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఆయన బ్రిక్స్ జాతీయ భద్రతాదారుల సదస్సులో పాల్గొననున్నారు.

**రష్యా, చైనా కీలక అధికారులతో భేటీ!**

అదే సమయంలో రష్యా, చైనా కీలక అధికారులతో ఆయన భేటీ కానున్నారు. గత నెలలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్ మాట్లాడిన సమయంలో డోభాల్ పర్యటన అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ఎన్ఎస్ఏల సదస్సు సమయంలో ఉక్రెయిన్ శాంతి కోసం ఆలోచనలను ఆయన పంచుకుంటారని వెల్లడించినట్లు సమాచారం.

అయితే ఈ ఏడాది ఆగస్టులో ప్రధాని మోదీ ఉక్రెయిన్‌ను సందర్శించారు. ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అ సమయంలో చర్చలు, దౌత్యమే యుద్ధానికి పరిష్కార మార్గాలని సూచించారు. తన వ్యక్తిగత హోదాలో ఓ మిత్రుడిలా ఉక్రెయిన్ శాంతి కోసం రష్యాతో మధ్యవర్తిత్వం చేస్తానని ఆఫర్ చేశారు. "యుద్ధంలో భారత్ ఏమాత్రం తటస్తంగా లేదు. కేవలం శాంతి పక్షమే వహిస్తోంది" అని మోదీ పేర్కొన్నారు.

# ప్రకృతి సృష్టించిన వైపరీత్యం

- ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటన



**విశ్వంభర, ఖమ్మం:** ఖమ్మం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పర్యటించారు. ఖమ్మంలోని 16వ డివిజన్ దంసాలపురం, పాలేరు నియోజకవర్గం తిరుమాలాయపాలెం, రాకాసి తండాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. వరద ప్రభావం గురించి బాధితులను అడిగి తెలుసుకున్న కిషన్‌రెడ్డి బియ్యం, నిత్యవసర వస్తువులతో పాటు రగ్గులు పంపిణీ చేశారు. అనంతరం పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు.వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన అవరసం ప్రభుత్వంపైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర విపత్తు నిధులను వినియోగించుకోని బాధితులకు నిత్యావసర వస్తువులతో పాటు తాత్కాలిక నివాసాలు కల్పించాలని కోరారు. ప్రకృతి సృష్టించిన వైఫరీత్యం అందరం కలిసి కట్టుగా ఎదుర్కొవాలన్నారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని కిషన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర బృందాలు వచ్చి సర్వే చేస్తాయని తర్వాత కేంద్రం నిధులు ఇస్తుందన్నారు.

రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం పని చేస్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, సాయం రాష్ట్ర సర్కార్ ఎప్పుడు ఆశిస్తుందన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ సహాయం చేయకపోవడమే కాకుండా వరదతో బురద రాజకీయాలు చేస్తుందని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలోని విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి ఆదుకోవాలని శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# 'భారత్‌లో చేరండి..

- పీవోకే ప్రజలకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపు



**శ్రీనగర్:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) ప్రజలు భారత్‌లో చేరాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. విదేశీయులుగా పరిగణిస్తున్న పాకిస్థాన్ మాదిరి విదేశీయుల్లా కాకుండా మిమ్మల్ని మా సొంతంగా భావిస్తున్నామని అన్నారు. జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అభ్యర్థి రాకేష్ సింగ్ ఠాకూర్‌కు మద్దతుగా రాంబన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. 'పాకిస్థాన్ మిమ్మల్ని విదేశీయులుగా పరిగణిస్తోంది. అయితే భారత్ ప్రజలు మిమ్మల్ని అలా పరిగణించరని పీవోకే నివాసితులకు చెప్పాలనుకుంటున్నా. మిమ్మల్ని మా స్వంతంగా పరిగణిస్తాం. వచ్చి మాతో చేరండి' అని అన్నారు."జమ్మూకశ్మీర్ లో బీజేపీకు మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్తో కలిసి ఉండటం ఇష్టం లేదు.. భారత్కు వెళ్తామని పీవోకేలోని ప్రజలూ చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పీవోకేను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. పాకిస్థాన్ అదనపు సొలిసిటర్ జనరల్ ఆ దేశ కోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేశారని, పీవోకే విదేశీ భూమిగా అందులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. బీజేపీ ఉన్నంతవరకు జమ్మూకశ్మీర్లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు.

కాగా, 2019 ఆగస్ట్ 5న ఆర్టికల్ 370ను రద్దు చేసినప్పటి నుంచి జమ్ముకశ్మీర్‌లోని మొత్తం భద్రతా పరిస్థితిలో భారీ మార్పు వచ్చిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఇప్పుడు యువకులు పిస్టల్స్, రివాల్వర్‌లకు బదులుగా ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లను చేత పట్టుకుంటున్నారని అన్నారు. ఆర్టికల్ 370ను పునరుద్ధరిస్తామన్న నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి ఎన్నికల వాగ్దానంపై ఆయన మండిపడ్డారు. బీజేపీ ఉన్నంత వరకు అది అసాధ్యమని అన్నారు. జమ్ముకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు బీజేపీకి మద్దతివ్వాలని అక్కడి ప్రజలను కోరారు.ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# సీఎం, మంత్రుల మధ్య సమన్వయం లేదు

- అర్థం లేకుండా కాంగ్రెస్ పాలన
- రైతులను గందరగోళంలోకి నెడుతున్న ప్రభుత్వం
- వరదసాయంపై ఉలుకూపలుకు లేదు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**విశ్వంభర, సూర్యాపేట:** తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలన ఏ మాత్రం అర్థంపర్థం లేకుండా సాగిందని, ముఖ్యమంత్రి,మంత్రుల మధ్య సమన్వ యంలేదని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ చేయలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతు బంధుకే దిక్కు లేదని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలు నెరవేర్చక, వచ్చిన సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, ప్రజలను గందరగోళంలోకి నెడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రూ.49 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చెప్పి రూ. 31 వేల కోట్లకు కుదించి చివరకు బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు కేటాయించి రూ.18 వేల కోట్లు విడుదల చేసి రైతులకు రూ.10 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసిందని ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి, మంత్రుల చెబుతున్న మాటలకు పొంతన లేదని, రెండు లక్షల పైన రుణం ఉంటే బ్యాంకులో కట్టాలని చెబితే రైతులు అప్పు చేసి బ్యాంకుల్లో ఇప్పటికే జమ చేశారని తెలిపారు.

ప్రస్తుతం వ్యవసాయశాఖ మంత్రి రూ.2 లక్షల పైన రుణం కట్టవద్దని అనడం తప్పించుకునే ప్రయత్నమని దుయ్యబట్టారు. రెండు లక్షలకు పైన రుణం కడితేనే మాఫీ వర్తిస్తుందని బ్యాంకర్లు రైతులను ఇబ్బందులు పెట్టి కట్టించుకున్నారని చెప్పారు. ఇప్పటికైనా రుణమాఫీపై స్పష్టత ఇవ్వాలని, ఎగ్గొట్టే ఆలోచన ఉంటే అదైనా చెప్పాలని డిమాండ్ చేశారు. వానకాలం పెట్టుబడికి రైతులు అప్పు చేసి పెట్టుబడి పెట్టారని పంట చేతికి వచ్చే సమయం ఆసన్నమైనా నేటికి రైతు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. సూర్యాపేట, ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, ములుగు, ఆదిలాబాద్ ప్రాంతాల్లో రైతులు పంట నష్టపోయారని వారికి వెంటనే రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 10న పద్మావతి అమ్మవారి ఆలయంలో


# కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**విశ్వంభర, తిరుపతి :** తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక పవిత్రోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 10న ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఉదయం 7 నుంచి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుందన్నారు. ఈ కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్ సేవను రద్దు చేసినట్లు వెల్లడించారు.పద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 16 నుంచి 18వ తేదీ వరకు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా జరుగనున్నాయని అన్నారు. సెప్టెంబరు 15న సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని పేర్కొన్నారు. సెప్టెంబరు 16న పవిత్ర ప్రతిష్ఠ, 17న పవిత్ర సమర్పణ, 18న మహాపూర్ణాహుతి నిర్వహణ ఉంటుందని తెలిపారు.

# ఏపీలో వర్షా లపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్..

## ఫోన్లకు అలర్ట్ మెసెజ్‌లు పంపాలని ఆదేశాలు



**విశ్వంభర, అమరావతి :** ఏపీలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారుల హెచ్చరికల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఆయా ఆయా జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలపై కలెక్టర్లను, అధికారులను అప్రమత్తం చేసి ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.సోమవారం పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశముందని, కాలువలు, చెరువులు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. వరద, భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్‌లు పంపాలని సూచించారు. ఆహారం, తాగునీరు. వైద్య శిబిరాల ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలని, ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణనష్టం లేకుండా చేసుకోవాలని తెలిపారు.వరదప్రాంత ప్రజలకు నచ్చజెప్పి పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. నాగావళి, వంశధారకు వరద పెరిగే అవకాశముందని పేర్కొన్నారు . జిల్లా స్థాయిలో చేస్తున్న పనులకు తక్షణం నిధులు విడుదల చేస్తామన్నారు.

## అల్లూరి జిల్లాకు

# ఫ్లాష్ ఫ్లడ్స్ హెచ్చరికలు

### విజయవాడ కలెక్టరేట్ వద్ద మీడియాతో సీఎం చంద్రబాబు

**విశ్వంభర, విజయవాడ:** అల్లూరి జిల్లాకు ఫ్లాష్ ఫ్లడ్స్ వస్తాయని హెచ్చరికలు ఉన్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల పరిశీలన అనంతరం విజయవాడ కలెక్టరేట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖలో కొండచరియలు విరిగిపడ్డాయి.. జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. కొల్లేరు పరిసర ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు.

"విజయవాడలో ఎనిమిదో రోజు కూడా బాధితులు నీటిలోనే ఉన్నారు. వరద ప్రాంతాల్లో ఇంకా 0.51 టీఎంసీ నీళ్లు ఉన్నాయి. ఇవాళ కూడా ఆహారం, తాగునీరు అందించాం. కూరగాయలు పంపిణీ చేశాం. వరద ప్రాంతాల్లో 260 ట్యాంకర్లు తిరుగుతున్నాయి. 1200 వాహనాల ద్వారా రేషన్ సరకులు సరఫరా చేస్తున్నాం. రోడ్లపై ఇసుక, మట్టి లేకుండా శుభ్రం చేస్తున్నాం. పాడైన ఆటోలు, బైక్ లు, కార్లు బాగు చేయిస్తాం. గృహోపకరణాలకు మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు బాగు చేయించడం మాకు పెద్ద సవాల్. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా కృష్ణానదిలో ప్రవాహం వచ్చింది. వాతావరణంలో పెను మార్పులే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. బుడమేరులో కబ్జాల వల్ల లక్షల మంది ఇబ్బంది పడ్డారు. వరద సహాయక చర్యలపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేశారు" అని చంద్రబాబు వివరించారు.

# ప్రజల దృష్టిని మళ్లించేందుకే హైడ్రామా!

- అన్నిరంగాల్లో విఫలమైన కాంగ్రెస్ సర్కారు
- కేసీఆర్ ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్న ప్రజలు
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌కు పూర్వవైభవం: కార్తీక్‌రెడ్డి




**విశ్వంభర, మణికొండ:** ప్రజల దృష్టిని మళ్లించేందుకే రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా పేరిట డ్రామా నడుపుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. గండిపేట మండలం అల్కాపూర్ టౌన్‌షిప్‌లో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో జరిగింది. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. అభివృద్ధి చేయడం చేతకాక, నాటి సంక్షేమ పథకాలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం హైడ్రా పేరుతో ఒక కొత్త స్టంట్ మొదలుపెట్టిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

సాధ్యంకాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రభుత్వాన్ని నడపడంలో అన్నిరంగాల్లో విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఆశలు సన్నగిల్లాయని తెలిపారు. గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణకు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవేత్తలు పెట్టుబడుల పెట్టేందుకు క్యూ కట్టారని తెలిపారు. ఇప్పుడు అన్ని రంగాల్లో కుదేలైన తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తాడని ప్రజలంతా వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని తెలిపారు.

హైడ్రా 10 శాతం చేసినా గొప్పే!

ఎఫ్టీఎల్ పేరుతో 30 వేల ఎకరాల చెరువులు ఆక్రమణకు గురయ్యాయని చెప్తున్న ప్రభుత్వం.. వాటిల్లో 10 శాతం అయినా స్వాధీనం చేసుకుంటే గొప్పేనని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి చెప్పారు. అప్పుడే తాము హైడ్రా పనితీరు గురించి మాట్లాడుతామని తెలిపారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. దీనికోసం నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# విశాఖను వణికిస్తున్న వర్షా లు..

## ఆ నాలుగు జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు



**విశ్వంభర, అమరావతి :** ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో విశాఖపట్నంవాసులు భయాందోళనకు గురవుతున్నారు. నగరంలోని గోపలపట్నంలో రామకృష్ణ నగర్ కాళీమాత ఆలయం దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. కొండచరియల ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. ఎంవీపీ కాలనీలోని ప్రధాన డ్రైనేజ్ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వాయుగుండంగా మారడంతో రాగల 24 గంటల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సోమవారం వర్షాల కారణంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం జిల్లాల్లోని విద్యా సంస్థలకు ముందస్తుగా సెలవు ప్రకటించారు.

విశాఖ కలెక్టరేట్‌లో సైక్లోన్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు...

విశాఖ కలెక్టరేట్‌లో సైక్లోన్ కంట్రోల్ రూమ్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. విశాఖ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 08912590100, 08912590102, పోలీసు కంట్రోల్ రూమ్ 08912565454, డయల్ 100, 112 కు ఫోన్ చేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లాలోని పలు మండలాల్లోనూ కంట్రోలు రూమ్‌లు ప్రారంభించారు.

# పారదర్శక పాలనకు కృషి అభినందనీయం



**విశ్వంభర, బషీర్ బాగ్:** రాష్ట్రంలో పారదర్శకత పాలన అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమని ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన సమాచార హక్కు వికాస సమితి తొమ్మిదవ రాష్ట్ర మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు యర్రమాద కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో గతంలో కొందరు అక్రమ కట్టడాలు నెలకొల్పారని, వాటిని కూల్చేందుకు ప్రభుత్వ హైడ్రా అనే వ్యవస్థ ను ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా అక్రమ కట్టడాలు కూల్చడం ప్రజా పాలన కు నిదర్శనం అన్నారు. టీజీపీఎస్సీ లో భారీ ప్రక్షాళన చేసి ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం, ఉద్యోగ క్యాలెండర్ ముందస్తుగానే ప్రకటించడం అభినందనీయం అన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఏసీబీ అధికారులు దాడులు చేయడం, అవినీతికి పాల్పడిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. దీంతో క్షేత్రస్థాయిలో అధికారులు భయంతో పని చేస్తున్నారని కొనియాడారు. అనంతరం వీ3 న్యూస్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ నూతన కమిషన్లు ఏర్పాటు చేసి, వాటికి నిజాయితీ గల అధికారులను నియమించడం అభినందనీయం అని ఆయన అన్నారు. అన్ని స్థాయిల్లో సమర్థత గల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను నియమించి ప్రజలకు సమర్థవంతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు. అలాగే రాష్ట్రంలోని మంత్రులందరూ వారి దృష్టికి వచ్చిన సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడం ప్రజాపాలనకు పడుతుందని ఆయన తెలిపారు. నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నేటి పాలకులు, అధికారులు చొరవ చూపడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మారం వెంకట గోనారెడ్డి, సిహెచ్ విద్యాసాగర్, హేమలత, వీరారెడ్డి, వినోద్ రెడ్డి, ఆశోక్ రెడ్డి, పాపిరెడ్డి, నయీం, సురేష్, అనిల్ కుమార్, కిరణ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## విఘ్నేశ్వరునీ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- ఎమ్మెల్యే బండారి**



**విశ్వంభర, చిల్కానగర్ :** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ నివాసంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి మండపంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ నివాసంలో పిల్లలు ఏర్పాటు చేసిన మినీ విఘ్నేశ్వరుని మండపంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం సాయిరాం నగర్ కాలనీలో ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అనంతరం మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలందరూ వినాయక చవితిని సుఖ సంతోషాలతో ఆనందోత్సవాలతో చేసుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో బన్నాల కుటుంబ సభ్యులు వాణి, శ్రీకాంత్ లావణ్య, సౌగండ్, గౌతమ్ సాయి రమ కృష్ణ, శ్రీ చరణ్ సాయి సమీక్ష, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్, అధ్యక్షులు కిషోర్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్రెడ్డి కోల్మొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, శ్యామ్, సుఖ కిరణ్, రామ్ రెడ్డి, అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చైతన్యపురిలో వీ3 ఛానల్, విశ్వంభర దిన పత్రిక ఆధ్వర్యంలో నిరుపేదలకు, యాచకులకు అన్నదానం చేస్తున్న సిబ్బంది.
- విశ్వంభర, చైతన్యపురి

## వీ3 న్యూస్ ఛానల్ లో ఘనంగా వినాయక చవితి



**విశ్వంభర, హైద్రాబాద్ :** వినాయకచవితి పండుగను పురస్కరించుకొని చైతన్యపురిలోని V3 న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంలో చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. V3 న్యూస్ ఛానల్ , విశ్వంభర తెలుగు దిన పత్రిక ల అధినేత డా. కాచం సత్యనారాయణ గణపతి కి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాసం ఏకసాయి, సీనియర్ కరెస్పాండంట్‌లు దుమ్మాజి నవీన్ కుమార్, ఏలే మహేష్ నేత, సీనియర్ సబ్ ఎడిటర్ శివ ప్రసాద్, రాజేష్, సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షులు డా. యర్రమాద కృష్ణారెడ్డి, పీసీఆర్ ఇంచార్జి వరలక్ష్మి, నాగసాయి, రాఘవ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల ముందే కుల గణన

### డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్



**విశ్వంభర, హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం నలుగురు సభ్యులతో సామాజిక న్యాయం పాటిస్తు కమిషన్ ఏర్పాటు చేయడం మూలంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలు హర్షం వ్యక్తం చేశారని డీసీసీ అధికార ప్రతినిధి బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అన్ని కులాలను సమన్వయ పరుస్తు ముందుకు వెళ్తున్నారని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకంతో మహిళలందరూ బస్సు సౌకర్యం వినియోగించుకుంటున్నారని అన్నారు. విద్యుత్, గ్యాస్ సబ్సిడిలను ఉపయోగించుకుంటున్నారని అన్నారు. రైతులకు ఆగస్టు 15 లోగా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ప్రభుత్వం దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల కాలంలోనే అన్ని కులాలకు కార్పొరేషన్లు చైర్మన్‌లను సభ్యులను నియమించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దిశగా అడుగులు వేసిందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు ఎమ్మెల్సీల పదవి చెల్లదని కోట్లు మెట్లు ఎక్కి కోర్టులో కేసు వేసిన అనతి కాలంలోనే కోర్టు వారికి చెంప చెల్లుమనిపించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులను, ఎంపీలను, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను ప్రభుత్వ విప్పులను సమన్వయపరచుకొని పాలన దిశగా అడుగు వేస్తున్నారని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా పాలన సాగిస్తున్నారు. తెలంగాణలో అనతి కాలంలోనే స్థానిక ఎన్నికల నిర్వహించి ఎన్నికల ముందే కులగణన చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ ఆలోచనతోనే ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అందుకనే రాష్ట్రంలో బీసీ కమిషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్‌గా గోపి శెట్టి నిరంజన్ సభ్యులుగా రాపాలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను నియమించడం చాలా సంతోషం అని తెలిపారు. జనాభాలో మెజార్టీ ఉన్న బీసీలు తమ వాటా కావాలని కోరుతున్నారు. పంచాయతీ ఎన్నికల ముందే కులగణన చేసి ఎన్నికలకు వెళుతుందని ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం కులగణన చేసి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ చేసి పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందని దాని మూలంగా బీసీ కులాలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు.

## కొందరు జర్నలిస్టులు హద్దులు దాటుతున్నారు

### సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

**విశ్వంభర, హైదరాబాద్:** అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు న్యాయం చేస్తామన్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలో సభ్యులకు భూకేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై ప్రసంగించారు. సొసైటీ సభ్యులకు భూమిని కేటాయించడం, వారికి ఇళ్ల స్థలాలు అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించారు.

సమాజంలో జర్నలిస్టులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారన్నారు సీఎం రేవంత్. జర్నలిస్టుల కృషిని గుర్తించి వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచే దిశగా భూపంపిణీ కార్యక్రమం ఒక అడుగుగా పరిగణించబడుతుందన్నారు. అయితే, కొంతమంది జర్నలిస్టులు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్టులు హద్దులు దాటి వ్యవహరించకూడదన్నారు. కొన్ని పత్రికలు చాలా చిల్లర రాతలు రాస్తున్నాయని సీఎం రేవంత్ విమర్శించారు. కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్ ను చీప్ మినిస్టర్ అంటూ కుర్చీకి ఉన్న గౌరవం పోగొడుతున్నారని మండిపడ్డారు. వ్యక్తి నచ్చకపోవచ్చు వ్యవస్థలో గౌరవప్రతమైన పదవికి విలువ ఇవ్వాలన్నారు.

ఎదుటివారు విలువలు దాటితే తాము దాటుతామని తేల్చిచెప్పారు. అసలు జర్నలిస్టుల కంటే కొసరు జర్నలిస్టులు ఎక్కువయ్యారన్నారు సీఎం రేవంత్. నిజమైన జర్నలిస్టులను అగౌరవపరిచే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రస్తుతం ఎవరు పడివారు యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని జర్నలిస్టులంటున్నారని అన్నారు.ఢిల్లీలో పనిచేసే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయం అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. అయితే, జర్నలిస్టులు సమస్యలు సృష్టించవద్దన్నారు. కొంతమంది చిట్ చాట్‌లను కూడా బద్నాం చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు.

## ఎంజీబీఎస్‌లో అరుణ్‌టీ స్నాక్స్ స్టోర్ ఘనంగా ప్రారంభోత్సవం




**విశ్వంభర, హైదరాబాద్ :** ఎంజీబీఎస్‌లో అరుణ్ అంబేద్కర్ నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ్ టీ, స్నాక్స్ స్టోర్ ఆదివారం ఘనంగా ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా V3 ఛానల్, విశ్వంభర దిన పత్రిక అధినేత కాచం సత్యనారాయణ గుప్త, ఎల్బీనగర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, కేఎస్ శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, డా.మేడే శాంతి కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కంచర్ల బద్రి, వలిగొండ నరసింహ, ప్రశాంత్




చిన్న, హరీష్, దారమల్ల రామేశ్, బాన్సువాడ వేదాంత్ మౌర్య, జనార్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ పేటిఎం బ్యాచ్‌తో విషప్రచారం

**- ఏపీ మంత్రి అనిత**



**విశ్వంభర, అమరావతి :** ఏపీలో భారీవర్షాలు, వరదల వల్ల నష్టంపై వైఎస్ జగన్ తన పేటీఎం బ్యాచ్‌తో విష ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. ఆదివారం ఆమె విజయవాడలో మీడియా మాట్లాడుతూ గత తొమ్మిదిరోజులుగా విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు జగదిగ్బంధంలో చిక్కుకోగా ప్రభుత్వం, మంత్రులు నిద్రాహారాలు మాని ప్రజలకు అండగా నిలిచామని పేర్కొన్నారు.చంద్రబాబు అనుక్షణం విపత్తుపై అప్రమత్తం చేస్తూ కాలనీల్లో పర్యటిస్తూ బాధితులను పరామర్శించారని గుర్తు చేశారు. బాధితులకు ఆహారం, నీరు, పాలు అందించామని వివరించారు. అయితే వైసీపీ అధినేత జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ కూడా ఇవ్వలేదని, బెంగళూరులో కూర్చుని పులిహోర కబుర్లు మాత్రం చెబుతున్నారని ఆరోపించారు. పట్టుమని 20 నిమిషాలకు కూడా బాధితుల వద్ద గడపలేదని విమర్శించారు.

వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో ఇప్పటి వరకు 27వేలకు పైగా ఇళ్లల్లో బురదను తొలగించామని, డ్రోన్లతో ఆహారం సరఫరాతో పాటు క్లోరినేషన్ చేపట్టామని పేర్కొన్నారు. విజయవాడలో ఇంకా కొన్ని చోట్ల నీరు నిల్వ ఉందని, ఉదయం టిఫిన్లు, మంచినీరు, పాలప్యాకెట్లు సరఫరా చేశామన్నారు. రోజూ 170 వాటర్ ట్యాంకులు వందల ట్రిప్పుల ద్వారా మంచినీటిని అందిస్తున్నాయని స్పష్టం చేశారు. మంత్రి నిమ్మల మూడురోజుల పాటు బుడమేరు వద్దే కూర్చుని గండ్ల పనులను పూర్తి చేయించారని అన్నారు.

## కనీసం పులిహోర ప్యాకెట్లయినా ఇచ్చావా జగన్: నారా లోకేష్!



**విశ్వంభర, అమరావతి:** ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను మంత్రి నారా లోకేష్ టార్గెట్ చేశారు. చంద్రబాబు ఇంటిని రక్షించుకోవడానికి బుడమేరు గేట్లు ఎత్తారు అని జగన్ ఆరోపించడంతో పాటు వరద సహాయక చర్యల్లో చంద్రబాబు సర్కార్ ఫెయిల్ అని జగన్ విమర్శిస్తున్నారు. ఈ క్రమంలో జగన్ పై నిప్పులు చెరిగిన మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ఆయనపై విరుచుకుపడ్డారు.

జగన్ బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్...

చంద్రబాబు అహర్నిశలు వరద ముంపు బాధితుల కోసం పని చేస్తుంటే ఆయనపై విమర్శలు చేయటానికి నీకు మనసెలా వచ్చిందని లోకేష్ ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తున్న మీకు ఆ హుందాతనం ఉందా జగన్? అంటూ ప్రశ్నించిన లోకేష్ బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ గా మారి అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు.

నీకు మనసెలా వచ్చింది...

జగన్ పాస్ పోర్ట్ సమస్య లేకపోతే ఎప్పుడో లండన్ ఎగిరిపోవాల్సిన మీరు బెంగుళూరు ప్యాలస్ లో రిలాక్స్ అవుతున్నారని విమర్శించారు. 74 ఏళ్ల వయస్సు లో క్షణం తీరిక లేకుండా వరద బాధితులకు సాయం అందిస్తున్న చంద్రబాబు గారి పై విమర్శలు చెయ్యడానికి మనస్సు ఎలా వచ్చింది జగన్ అంటూ లోకేష్ ప్రశ్నించారు. విపత్తుకు ప్రధాన కారణం మీరే విపత్తులు వచ్చి ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ అందజేసిన చరిత్ర మీకు లేదని ఎద్దేవా చేశారు. పైగా మీరు ప్రకటించే సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందే! నాడు చంద్రబాబు గారు బుడమేరు ఆధునీకరణకు రూ.464 కోట్లు కేటాయించి పనులు ప్రారంభిస్తే మీ రివర్స్ పాలనలో పనులు నిలిపి విపత్తుకు ప్రధాన కారణం అయ్యారని లోకేష్ ఆరోపించారు.

రూ.500 కోట్లు విలువైన 600 ఎకరాలు...

వైసిపి నాయకులు కబ్జా బుడమేరు పొంగడానికి ప్రధాన కారణం జగన్.. ఇది జగన్ మేడ్ డిజాస్టర్ అని లోకేష్ వ్యాఖ్యానించారు. ఆధునీకరణ, మరమ్మత్తుల పనులు ఆపేశారని, సుమారుగా రూ.500 కోట్లు విలువైన 600 ఎకరాలు వైసిపి నాయకులు కబ్జా చేశారని లోకేష్ ఆరోపించారు. 2022 లోనే గండి పడినా పట్టించుకోలేదన్నారు. 5 ఏళ్ళలో సరైన నిర్వహణ లేదని విమర్శించారు.

**మీ పాలన వైఫల్యాలే నేడు ప్రజల కష్టాలు..**


విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారని మండిపడ్డారు. మీ పాలన వైఫల్యాలే నేడు ప్రజల కష్టాలు అని లోకేష్ జగన్ ను టార్గెట్ చేశారు . అన్ని సమస్యలను అధిగమిస్తాం. చివరి వరద బాధితుడికి సాయం అందించే వరకూ విశ్రమించం అని తమ పాలనలో ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేశారు లోకేష్.

## ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని ఏకగ్రీవం

**విశ్వంభర, అమరావతి :** ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని శివనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేశ్ ఆదివారం ఎన్నికల ఫలితాలను వెల్లడించారు. ఏసీఏ ( ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్)లోని ఇతర పదవులకూ కేశినేని శివనాథ్ ప్యానల్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షుడిగా వెంకట ప్రశాంత్, కార్యదర్శిగా సానా సతీష్ , జాయింట్ సెక్రటరీగా విష్ణుకుమార్ రాజు, కోశాధికారిగా దండమూడి శ్రీనివాస్, కౌన్సిలర్‌గా విష్ణుతేజ్ ఎన్నికైనట్లు నిమ్మగడ్డ రమేశ్ తెలిపారు. గత 20 రోజుల క్రితం అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించగా కేశినేని చిన్ని(శివనాథ్) ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన లాంఛనంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఎన్నికలైన సందర్భంగా కేశినేని సీఎం సహాయ నిధి కింద వరద బాధితులను ఆదుకునేందుకు రూ. కోటి విరాళాన్ని ప్రకటించారు.

## శ్రీశైలం జలాశయం 8 గేట్లు ఎత్తి నీటి విడుదల

**విశ్వంభర, అమరావతి :** శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహం భారీగా వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు జలాశయానికి చెందిన 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 2.19 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలానికి 1.7 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుందని తెలిపారు.గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులకు గాను, ప్రస్తుతం 884.80 అడుగుల వరకు నీరు నిల్వ ఉంది. గరిష్ఠ నీటి నిల్వ 215.80 టీఎంసీలకు ప్రస్తుత నీటి నిల్వ 214.36 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుదుత్పత్తి చేసి 64,323 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.



## చిరుత నగర శివారుల్లోనే సంచరిస్తోంది.. జర జాగ్రత్త

**డీఎఫ్‌వో**


**విశ్వంభర, అమరావతి :** రెండు రోజులుగా రాజమహేంద్రవరం శివారు ప్రాంతాల్లో సంచరిస్తున్న చిరుతపులితో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళ్లలో కనిపిస్తున్న చిరుతను పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నా గాని దాని జాడ తెలియడం లేదు. సీసీ కెమెరాల్లో రికార్డు అవుతున్న సీసీ ఫుటేజీల బట్టి చిరుత శివారు ప్రాంతాల్లో నే సంచరిస్తుందని గుర్తించారు. దీంతో అధికారులు శివారువాసులకు హెచ్చరికలు జారీ చేశారు.

రాజానగరం మండలం దివాన్ చెరువు పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ పరిసరాల్లో జాతీయ రహదారి 16కు ఇరువైపులా విస్తరించిన రిజర్వ్ ఫారెస్ట్ పరిసరాల్లో చిరుత సంచరిస్తోంది. చిరుత కదలికలపై మరింత నిఘా పెట్టిన అటవీ అధికారులు 50 ట్రాప్ కెమెరాలు, నాలుగు బోన్లు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.శివారు ప్రాంతాల వాసులు సాయంత్రం తర్వాత ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని డీఎఫ్‌వో భరణి కోరారు. రిజర్వ్ ఫారెస్ట్ పొలాల్లో పనిచేసేవారు జాగ్రత్తగా ఉండాలని, రాత్రివేళ పొలాల్లో ఒంటరిగా పడుకోవద్దని సూచించారు. త్వరలోనే చిరుతను బంధిస్తామని పేర్కొన్నారు .

# విశ్వ మానవుడు కాళోజీ

“

**పోరాటంలో ఓరుగల్లు వారసత్వ ప్రతీక అతడు.. ప్రతిరోజు ఉదయించే తొలిపొద్దు సూర్యుడ తడు.. ప్రజాపక్షం వహించిన ప్రజాస్వామ్యవాది అతడు.. ప్రజల జీవితాల్ని పీడిత ప్రజల ఆకలిని, ఆవేశాన్ని కవిత్వంగా సమాజంలోకి తీసుకెళ్లిన ప్రజాకవి అతడు. ప్రజల గొడవను తనగొ-డవగా చేసు 'కొని 'నాగొడవ'గా సాహిత్య ప్రపంచాన్ని ఆలోచింపజే సిన *మన కాలపు వేమన' అతడు. అణచివేత ఎక్కడున్నా ప్రశ్నించా-డు. అన్యాయం ఎక్కడున్నా ఎదిరించాడు. మనసులో ఏముందో అదే చెప్పాడు, చెప్పిందే చేశాడు, నిరంకుశ పాలనపై 'కలం' గట్టి పోరాటం చేశాడు. తెలంగాణ సాంస్కృతిక నేలనుండి మొలకె త్తిన మొక్క అతడు. కవితావటవృక్షంగా మారి సాహితీ ప్రియుల సేదతీర్చిన తెలంగాణ కవి-తానీడ అతడు.**



తెలంగాణ ఆధునిక సాహిత్యముఖద్వారం అతడు. మొహమాటానికి అడ్డుకట్ట వేసిన "మొండివాడు" అతడు. ఆ మొండితనం ప్రశ్నగా, భాషగా, యాసగా, ఆత్మగౌరవంగా, ఖచ్చితమైన అభి ప్రాయంగా మారి ప్రజా విముక్తి పోరాటంలో నిప్పు కణిక అయ్యాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో రజకార్ల గుండెలపై ఎక్కు పెట్టిన కవితాక్షర గునపం అయ్యాడు.

నేను ప్రస్తు తాన్ని, నిన్నటి స్వప్నాన్ని, రేపటి జ్ఞాప కాన్ని" అని చెప్పు కున్న నిజమైన జ్ఞాపక శిఖరం ఆ కవితా "శిఖరాగ్రం" పేరే కాళోజీ నారాయణరావు,

50 సంవత్సరాల క్రితం రాసిన కాళోజీ కవిత్వం నేటి సమాజ పరిస్థితు లను ప్రతిబింబిస్తుందంటే, ఏ విధమైన సమాజం ఉంటుందో అని ముందే ఊహించిన దార్శనికుడు

"పాలకుడైతేనేమి ప్రశ్నించాలే ఒక్కడైతేనేమితిర గబడాలే " అని అక్షర బుల్లెట్లను కురిపించిన కవి కాళోజీ.

991914 రోజున ఒక ఉషోదయం ప్రభవించింది, కాంతిరేఖలు వెదజల్లుతూ దినదిన ప్రవర్ధ మానం అయ్యింది. ఆ చీకటి తెరలను చీల్చిన, వెలుగురేఖ పేరే "కాళోజీ నారాయణరావు"

కర్ణాటక ప్రాంతం లోని, పాతబొంబాయి ప్రెసిడెన్సీలోని బీజాపూర్ జిల్లా లోని ' రట్టహళ్ళి' అనే గ్రామంలో జన్మించినప్పటికీ, తెలంగాణ ప్రాంతంలోని ఇల్లెందు దగ్గర కారేపల్లిలో నివసించారు. 1917వ సంవత్సరంలో హన్మకొండ దగ్గర గల మడికొండలో స్థిరనివాసం ఏర్పరుచుకొని ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. 3సంవత్సరాల వయసులో వరంగల్ జిల్లాతో అనుబంధం ఏర్పరచుకున్న కాళోజీ తెలుగు భాషామాండలికం , పక్కావరంగల్ ప్రాంత భాషలో ఉపన్యసించే వారు. తెలంగాణ పోరా టాన్ని, మట్టిని, గాలిని నరనరాన జీర్ణించుకున్న అసలుసిసలైన 'తెలంగాణ మనిషి' కాళోజీ. కాళోజీ తన సోదరుడు రామేశ్వరరావు న్యాయశాస్త్రం చదవడానికి వెళ్లన ప్పుడు తనతో వెళ్లి, పాతబస్తీలోని రెసిడెన్సీ మోడల్ స్కూల్లో విద్యాభ్యాసం కొనసాగించారు. 1934లో జరిగిన కాలేజియేట్ హైస్కూల్లో ఇంటర్ పూర్తిచేసి 1939లో 'లా' పూర్తిచేశాడు.

కాళోజీ అంటేనె ప్రశ్న, ప్రశ్నించేవాడే తనకు ఆద ర్శమంటారాయన. తెలంగాణ పక్షాన నిలిచిన కవి తాక్షర కణం ఆయన. కవిత్వమే బ్రతుకుగా బ్రతుకే పోరాటంగా, పోరాటమే ఆత్మగౌర వంగా పోరు చేసిన తాడిత, పీడిత ప్రజల, తెలంగాణ అస్థిత్వ ఉద్యమ గుండెచప్పుడు కాళోజీ నారాయణ రావు, నిరంకుశ రాజ్య పాలనకై కలంపట్టి పోరాటం చేసిన కలం యోధుడు కాళోజీ, రాజకీయాల్లో పాల్గొన్నా, ప్రజా ఉద్యమాలు చేసినా, కవిత్వాన్ని కోపంతో, ప్రేమతో, బాధతో, తిరుగుబాటుతో రాసే తత్వమే ఆయనను తెలంగాణ వైతాళికులలో ముందువ వరుస లో నిలిపింది. రజాకార్లు, ఖాసీంరజ్వీ కనుసన్నల్లో చేసిన దురాగతాలు, దుర్మార్గాలు, అణచివేత, హత్యా కాండలు ఆయనను ఎంతగానో 'కోపాద్రిక్తున్ని' చేశాయి, ఆ ద్వేషంలో నుంచి ఉద్భవించిన కవిత పేరే ' "కాటేసి తీరాలే"

"మన పిల్లలను చంపి మనల బంధించిన మాన వాధములను మండలాధీశులను మరిచిపోకుండా గురుతుంచుకోవాలి కసి ఆరి పోకుండా బుసకొట్టు చుండాలే. కాలంబురాగానే కాటేసి తీరాలె'

ధనిక పేదవర్గాలు, ఎప్పుడూ పీడించేవాళ్ళు పీడించబడేవాళ్ళుగా ఉంటున్నారు. మార్పులు జర గాలన్నారు. సంపద అంతా ఒకేచోట కేంద్రీకృతమై ఉండ దాన్ని నిరసించాడు. "అన్నపురాసులు ఒకచోట ఆకలి మంటలు మరోచోట గట్టిదవడలు ఒకచోట సకినాలన్నీ ఇంకోచోట" అని ఉన్నవాడు లేనివాని బతుకు చిత్రంను వివరించాడు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుజీవితం గడిపిన కాళోజీ కనబడిన ప్రతి సభను, సదస్సును, మీటింగును, తెలంగాణ విముక్తి కే వినియోగించారు.

పలుకుబడుల భాష, బడి పలుకుల భాష, రెండని పలుకుబడులభాష జనజీవన వ్యవహా రంలో ఉన్న జీవభాష అని, ఆ జీవభాషయే మాండలికము అయ్యిందని, అదే నిజమైన భాషని తెలుగు భాష గురించి వివరించి తెలంగాణ మాండలిక భాషను భాషకాదన్న ఆంధ్ర ప్రాంతపు భాషావాదుల తో జీవధాతువుగా ఉన్న భాషను హేళనచేయడం సబబుకాదన్నారు.కాళోజీ భాషను తప్పుపడితే ఒప్పుకునేవాడు కాదు. ఆంగ్లభాషా వ్యామోహంతో, తెలుగు భాషను మరిచిపోతున్న వాళ్ళను దూషించి నంత పనిచేశాడు. మాతృభాషా మమకారం ఉండాలని తెలుగు భాష ఎప్పటికైనా తెగువ ఉన్నభాషే అని కవితా త్మకంగా చురకలు అంటించాడు.

**"ఏ భాషరా నీది ఏమి వేషమురా**

నీ భాష నీ వేశ మెవడికోసంరా సూటుబూటు హ్యాటు నీటుగా దగిలింది అన్యభాషలు నేర్చి ఆంధ్రం బురాదంటు సకిలించు ఆంధ్రుడా సావవెందుకురా!"


అని తెలుగుభాషను అవమానించే వాళ్ళ తమ నాలుకలు మడిచి, మూతులు ముడుచుకునేటట్లు చేసిన భాషాభిమాన కవి కాళోజీ, పి.వి మాటమీద కాంగ్రెస్ పార్టీలో చేరిన కాళోజీ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. పార్టీయే సర్వస్వం, పార్టీ ఏ తప్పు చేసినా సమర్ధించడం చేతకాలేదు. నలుగురిలో తలెత్తు కొని తిరగాలని, ధనంకు తలవంచవద్దని, మోసాలకు పాల్పడవద్దని పార్టీ శ్రేణులను కోరాడు. అది జరగడం కష్టసాధ్యమనిపించిది. పాతివ్రత్యం మంచిదే కానీ, " పార్టీవ్రత్యం' మంచిది కాదన్నాడు. నీ అభిప్రాయాల్ని స్వేచ్ఛగా ప్రకటించి నీ హక్కుల కోసం అవసరమైతే నా ప్రాణాలు ఇచ్చి పోరాడుతా' అనే మాటలు కాళోజి జీవితంలో భాగమై పోయాయి.

''శ్రీశ్రీ' మాటలలో కాళోజీ ఫ్రెంచి కవి 'లూయీ ఆరగాన్'తో సమాసంఫ్రాన్స్ యుద్ధకాలంలో, సాహితీ వేత్తలు, కవులు పారిపోయినప్పుడు లూయీ ఆరగాన్ ఒక్కడే దేశంలో నిలబడి అత్మవిశ్వాసాన్ని పెంపొందించే కవితల్ని దేశభక్తి రాతలను దేశ ప్రజలకు అందించి గెలిచి, నిలిచిన కవి 'లూయీ ఆరగాన్', 'కాళోజీ కూడా'' నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించారు. తెలంగాణ యుద్ధ భూమిలో ప్రజల ఆత్మవిశ్వాసం కోసం కవితలు రాశారు. ప్రభుత్వ దమన నీతిని నిరసించారు' తెలంగాణ సమాజంను ఏకంచేసిన ఉద్యమ సారధి కాళోజీ, కాళోజీకి కులం, మతం లేవు, ఆయనది మానవ మతం, సూఫీతత్వం, హిందూ, ముస్లిం, సెయింట్స్ సాధువులు అందరూ వారి నాన్నగారితో చర్చిస్తూ ఉండేవాడు అందువల్ల కాళోజీకి లౌకికవ్వం అనేది చిన్నప్పుడే అలవడింది.

1992లో పద్మవిభూషణ్ అవార్డు ఇచ్చేటప్పుడు దివంగత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు ఆయనను సంప్రదించిన తర్వాతే దానిని ప్రకటించారు. కవిగా కథకుడిగా ఆయనకు పేరు తెచ్చినవి 1943లో 'కాళోజీ కథలు' 1946లో 'ప్రార్ధన్మయం', 1953లో నాగొడవ, 1988లో ఖలీల్ జిబ్రాన్ రాసిన 'ద పోయెట్' అనువాదం 'జీవనగీత' మొదలైనవి. 'జీవనగీత' తెలుగు అనువాదానికి ఉత్తమ అనువాద రచనతోపాటు, బూర్గుల పురస్కారం లభించింది. ప్రథమ తెలుగు మహా సభల సన్మానం, 1992లోకాకతీయ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్, 1996లోసహృదయ సాహితీ సంస్థ వారి గురజాడ అవార్డు. 1996లో మద్రాసు కళా సాగర్ వారి విశిష్ట పురస్కారం, 1997లో ఉండేలమా కొండారెడ్డి విజ్ఞానపీఠ అవార్డు, 2000లో రామినేని ఫౌండేషన్ పురస్కారం. ఇవన్నీ ఆయనకిచ్చే గౌరవ సూచికలు మాత్రమే. కాళోజీ కవిత్వాలు ముట్టుకుంటే కాలుతాయి. కాళోజీ సన్నిహితులు రామశాస్త్రి గారు చెప్పినట్లు 'ఒక ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక నేను వలక పోసింది సీసాలకొద్దీకాదు పీపాల కొద్ది అయినా ఎవడి మెదడూ కదలడం లేదు అని కాళోజీ ధర్మాగ్రహంను వెల్లడించారు.


"ఇచ్చేనా ఈశ్వరుడు అని ఖచ్చితంగా నమ్ముతాను. ఇచ్చ వచ్చినట్లు నేను ఆచరించి తీరుతాను. జరిగిన దానిని తలవను జరిగే దానికి వగవను, జరగనున్నది ఇది, అదీ అని ఊహాగానం చేయను.. సంతసముగా జీవింపగా సతతము, యత్నించుగాని ఎంతటి సౌఖ్యాని కైనా ఇతరులను పీడింపను." అని తన విశాల దృక్పథాన్ని మానవత్వాన్ని నిజాయితీని వెల్లడించిన కవిశ్రేష్ఠుడు కాళోజీ. ప్రపంచ ఆవేదన అంత తన ఆవేదనగానే భావించాడు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కాళోజీ జయంతి సందర్భంగా 'తెలంగాణ భాషా' దినోత్సవం జరుపుకో వడం సంతోష దాయకమే. అయినప్పటికీ తెలుగుభాషను పరిపాలనా భాషగా పూర్తి స్థాయిలో ఆమోదించాలి. తెలుగు భాషా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి. తెలుగు భాషకు అన్ని పాఠశాలలు,, కళాశాలలు , విశ్వవిద్యాలయాల లో ప్రత్యేక నిధులు కేటాయించాలి. అప్పుడే మనం జరుపుకునే తెలంగాణ భాషాదినోత్సవం కు 'కాళోజీ'కి ఇచ్చే గౌరవం కు నిండుదనం వస్తుంది.



**- డా. మెంతబోయిన సైదులు**
**9010910956**

# బహుముఖ ప్రజ్ఞాశాలి.. రఘువీర్ ప్రతాప్



తెలుగు సాహిత్యంలో ఎంతో కాలం నుండి సేవలందిస్తున్న కవి రచయిత, విమర్శకులు నారాయణ దాసు విశ్వజ్ఞ రఘువీర్ ప్రతాప్.వీరు వివిధ ప్రక్రియలలో కవిత్వం రాసే కవి. రచయితగా, చిత్రకారులుగా, నటులుగా, గాయకులుగా, సాహిత్య సామాజిక సేవాతాత్పరులుగా సాహితీ లోకానికి పరిచయమున్న వ్యక్తి. సాహిత్య రంగంలో ధర్మకేతనం సాహిత్య కళా పీఠం వ్యవస్థాపకులైన ఎన్. వి. రఘువీర్ ప్రతాప్ ప్రస్తుతం నల్లగొండ అటవీ శాఖలో ఉద్యోగం చేస్తున్నారు. వీరి స్వస్థలం తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లాలో పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోలు గ్రామం. నారాయణదాసు వెంకట శేషమ్మ, నారాయణదాసు శ్రీ రామాచార్యులు అనే పుణ్య దంపతులకు 1964, జులై 29న జన్మించారు . పదో తరగతి వరకు కల్వకోలు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన తర్వాత, ఇంటర్మీడియట్ విద్య ను మహబూబ్ నగర్ బాలుర జూనియర్ కళాశాలలో చదివాడు. బి.ఎ. డిగ్రీ విద్యను హైదరాబాదులోని శ్రీ ఎస్వీఈఎస్ కాలేజ్ లో చదివారు. 1986 జనవరి 30న మహబూబ్ నగర్ జిల్లా సామాజిక అటవీ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరి కుటుంబం నేపథ్యం చూస్తే రఘువీర్ ప్రతాప్ గారికి 1987,మే 15 న జోత్స్నా దేవితో వివాహము జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు ఎన్వి శ్రీ కేతన్. యు.కే. లోని మిడిల్స్ బ్రో యూనివర్సిటీలో ఎం.ఎస్ చేశారు. చిన్న కుమారుడు ఎన్వితేజోధర్మ పి .జీ. పూర్తి చేశారు. రఘువీర్ గారికి నానీలు, గజల్స్, రుబాయిలు ,మణి పూసలు , రెక్కలు, హైకూలు, త్రిపదలు మొదలగు ప్రక్రియలలో ప్రావీణ్యం ఉంది. చిత్రలేఖనం, పుస్తక పఠనం, నటన, గానం , వ్యాఖ్యానం, సామాజిక సేవ, రాజయోగభ్యాసం అంటే ఇతనికి చాలా ప్రీతి. ప్రాచీన పర్యాటక ప్రదేశాలు, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, సందర్శించడం అంటే మరీ ఇష్టపడతారు. ఉత్తర, దక్షిణ భారతదేశంలోని దాదాపుగా అన్ని పర్యాటక ప్రదేశాలు, పుణ్యక్షేత్రాలు సందర్శించారు. రఘువీర్ ప్రతాప్ గారి తండ్రి స్వయంగా సాహితీ వేత్త. ఆయన దగ్గర గ్రంథాలయం ఉండేది. ప్రతినిత్యం ఎందరో సాహితీ వ్యక్తులు ఆయన దగ్గరకు వచ్చేవారు. బహుశా ఆ సాంగత్యం, ఆ బీజాలు రఘువీర్ గారిలో పడి ఉంటాయని చెప్పవచ్చు. తొట్ట తొలుతగా అందాల సినీ నటుడు శోభన్ బాబు గురించిన కవిత రాశారు. తర్వాత ఇంటర్మీడియట్ చదువుతున్నప్పుడు కాలేజీ మ్యాగజైన్లో మరో కవితను రాశారు. ఆ తర్వాత నుండి వెలువడిన పసిడి మొగ్గలు కవితా సంకలనంలో స్మశాన వాటిక పై కవిత, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన అక్షర కిరణం పత్రికలో అక్షరాస్యత గురించి కవిత రాశారు. ఇక అప్పటినుండి ఎడతెరిపి లేని ధారగా కవిత్వాన్ని కురిపిస్తున్నాడు.అలా మొదలైంది మన రఘువీర్ ప్రతాప్ గారి సాహిత్య ప్రస్థానం. అప్పటినుండి అంచలంచలు గా సాహితీ రంగాన ఎదుగుతూ వస్తున్నారు . వీరి కవితలు నేటి మేటి దిన, వార, పక్ష మాస పత్రికలలో ప్రచురితమైనవి. నేటికీ నిరంతర కృషివలుడు వలె స్వయంకృషితో ఇంకా రాస్తూనే ఉన్నారు. ఇతర టెలివిజన్ మాధ్యమాలలో ఆకాశవాణి కేంద్రాలలో రఘువీర్ గారి సాహిత్య ప్రస్థానం ముఖాముఖి కార్యక్రమాలు ఎన్నో ప్రసారమైనవి.

రఘువీర్ ప్రతాప్ గారు వచన కవిత్వంలో కవితాంజలి(2006), అమ్మంటే (2009 ), చిగురాశల ఊహలలో (2017) అనే మూడు పుస్తకాలు అచ్చు వేశారు. ఇంకా "నిశ్శబ్ద లయ " అనే పుస్తకం ఆ ముద్రితంగా ఉంది. వీరు నానీలు రాయడంలో మంచి దిట్ట. 2011లో అంతర్వాహిని, 2018లో నాని ముత్యాలు సంపుటాలు వెలువరించారు. 2020లో రెక్కలు ప్రక్రియలో "పరిస్త్రాలోకం ", 2021లో గజల్ ప్రక్రియలో "గజల్ జోత్స్న " 2017లో విశిష్టమైన వృక్షాలపై "మహోన్నత వృక్షాలు ", 2010లో సృష్టి విశేషత గురించి "విశ్వ రహస్య విశేషం " మొదలైన పుస్తకాలు తన కలము నుండి జాలువారాయి. "కావ్య మధూలిక" రూబాయిల పుస్తకం. మణిపూసలు ప్రక్రియలో "మనోసంద్రాన ", హైకూ ప్రక్రియలో "కవనోన్మిలనం ", "అమృత ధార" అనే కవితా సంకలనాలు వచ్చినవి. అంతేకాదు రఘువీర్ గారు రాసిన "అమ్మంటే "అనే పుస్తకాన్ని ఆంగ్లంలో "మదర్ "పేరిట స్వాతి శ్రీపాద గారు, హిందీలో కామలేకర్ నాగేశ్వర రావు గారు అనువదించారు. వీరి సంపాదకత్వంలో 2012లో " అవ్యక్త " అనే కవితా సంకలనం దాదాపు ఇరు రాష్ట్రాల నుండి 155 మంది కవులతో "స్నేహం " అనే సంకలనం తీసుకొచ్చారు. ఇంతటి సాహితీ మహోన్నత లక్షణాలు ఉన్న రఘువీర్ ప్రతాప్ గారు ఎన్నో ప్రక్రియలు రాసినప్పటికీ, వారు రాసిన నానీ ల గురించి మరి కొంచెం వివరంగా తెలుసుకుందాం.

ఈ భూమ్మీద మనిషి రెండు పాదాలతో నడవడం పరిపాటి. కానీ కొంతమంది కవులు నాలుగు పాదాలతో నడుస్తున్నారు. ఆ నాలుగు పాదాల సమూహమే నానీలు. ధర్మం నాలుగు పాదాలతో నడిచినట్లే నేటి మినీ కవిత నాలుగు పాదాలతో నడవడం ఒక కవితా ధర్మం. తెలుగు కవితా వ్యాసాంగంలో ఒక సృజన కార్యక్రమముగా నానీల ప్రక్రియ కొనసాగుతుంది. అసలు నానీల ప్రక్రియను సృష్టించిన వారు డాక్టర్ ఆచార్య ఎన్. గోపి గారు. దాదాపు 28 సంవత్సరాల క్రితం కవితా ప్రక్రియలో సృష్టించిన లఘు రూపమే ఈ నానీల ఆవిర్భావం. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతూనే ఉంది. అనేకమంది కవులు అనేక నానీల సంపుటాలు ఇప్పటికే వెలువరించారు. తెలుగు సాహిత్యంలో నాలుగు పాదాలు కలిగి ఉండి, కనీసం 20 అక్షరాలకు తక్కువ కాకుండా 25 అక్షరాలకు మించకుండా అక్షరాలలో సాగే సూక్ష్మ కవితా ప్రక్రియను 'నానీలు' అంటారు. మొట్టమొదటిసారిగా నానీలను 2002 సంవత్సరంలో డాక్టర్ ఎన్. గోపి గారు తన పుస్తకం ద్వారా పరిచయం చేశారు. నాని అనేది తెలుగు సమాజంలో తమ పిల్లలను ప్రేమగా పిలవడానికి ఉపయోగించే పదం.' నానీలు 'అంటే అర్థం ఇందులోని మొదటి అక్షరం 'నా ' అంటే " 'నా'కు" చెందినవని, 'నీ'అంటే " 'నీ'కు "కు చెందినవని అర్థం. అనగా ఈ ప్రక్రియలోని భావాలు "నాకు, నీకు "అనగా అటు రచయితకు,ఇటు పాఠకునికి చెందినవిగా భావించాలి . ఈ నానీలు అనేవి మినీ కవితల కంటే క్లుప్తమైనవి, శక్తివంతమైనవి. అతి సూక్ష్మమైన, సున్నితమైన భావాన్ని అతి తక్కువ పదాలతో వెల్లడించడమే నానీల ప్రధాన ప్రయోజనం. ఇవి ఒక రకంగా చెప్పాలంటే వెనుకటి వేమన ఆటవెలది పద్యాల వలె ఔషధ గుళికలు గానూ , రసగుళికలు గానూ సాహిత్య సమాజానికి ఉపయోగపడుతున్నాయి . ఇందులో చెప్పబడిన దానికంటే ఊహించవలసింది ఎక్కువ. ఇది ఒక చైతన్యవంతమైన ప్రక్రియగా భావించవచ్చు. ఏ క్షణాన ఆచార్య గోపి గారు నానీలకు శ్రీకారం చుట్టాడో అప్పటినుండి నేటి వరకు ఎంతోమంది నానీల ప్రక్రియను ఎంచుకొని సమాజాన్ని నిత్య చైతన్యంగావించే విధంగా నిరంతర కృషి చేస్తున్నారు. అట్లా చేస్తున్న వారిలో రఘువీర్ ప్రతాప్ అతి ముఖ్యమైన వ్యక్తి. అటవీ శాఖలో ఉద్యోగం చేస్తూ ప్రవృత్తి పరంగా అక్షర వ్యాసాంగం కొనసాగిస్తున్నాడు. వర్తమాన సాహిత్యంలోని ఎత్తుగడలను గమనిస్తూ నానీల పరంపరను వెలువరిస్తున్నాడు. అందులో భాగంగానే 2011లోనే మొట్టమొదటిసారిగా ' అంతర్వాహిని ' అనే మొదటి నానీల సంపుటిని తీసుకు వచ్చారు. ఆరేళ్ల తర్వాత రెండో నానీల సంపుటిగా ఎన్వి.రఘువీర్ ప్రతాప్ కలం నుండి జాలువారిందే ఈ "నానీ ముత్యాలు ". ఈ కవి హృదయంలో చక్కని కవిత్వ చెలిమి అంతర్వహినిగా ప్రవహిస్తున్నారదానికి నిదర్శనమే ఈ పుస్తకం అని చెప్పవచ్చు. 83 పేజీలలో 250 అంశాలతో చక్కని ఆణిముత్యాల రూపంలో మనకు అందించడం జరిగింది. ఈ పుస్తక ముఖచిత్రమే బహు ఆకర్షణీయంగా ఉంది. దీన్ని చూస్తే కవి యొక్క అంతరంగం ఇట్టే తెలుస్తది. ఇందులోని ప్రతి నానీలో ఏదో ఒక సామాజిక అంశాన్ని స్పృశించాడు. ప్రతి నానిలో చరువు (పంచ్) కుదిరింది. ముఖ్యంగా ధారాళమైన నడక సాగింది . ప్రతీది నాణ్యతతో కూడి పరిణతవైపు కొనసాగాయి ఈ నానీ ముత్యాలు . నిజానికి మంచి నానీలు రాయడం అంత సులభమేమి కాదు. ఎద లోపల ఎంతో తండ్లాట ఉంటే తప్ప సాంద్రమైన నానీ రాదు. చక్కని భావమే కాక కవితాత్మక వ్యక్తిగా నున్నప్పుడే నానీలు పుట్టుకొస్తాయి. రాస్తునంతసేపు కవిని , రాసినంక పాఠకున్ని నిద్రపోకుండా చేయడమే మంచి పుస్తకం లక్ష్యం అన్నట్లు ఒక నానీ చదివి ముగించగానే ఇంకా ఇంకా చదవాలనే జిజ్ఞాస ఇందులోని నానీలు చదువుతుంటే పాఠకునికి కలుగుతది. మిత్రుడు రఘువీర్ ప్రతాప్ గారి కలానికున్న బలమేమిటో కానీ, చదవగానే సులభరీతిలో అర్థమవుతుంది. ప్రతి నానీలో గాఢత కల్పించడానికి ప్రతాప్ ప్రయత్నం చేశాడు. సాంద్రత, శైలి,శిల్పం వంటి అంశాలు ఉండే విధంగా కడుజాగ్రత్త వహించాడు. ఇందులో బోలెడు చమక్కులు, పంచులు కనిపిస్తాయి . ఇవన్నీ ఎడతెరిపి లేకుండా కవితా ధార కురిపిస్తాయి . మచ్చుకు కొన్నిటిని పరిశీలిద్దాం.

**"చీకటి కుచ్చిళ్లను/**
**కాళ్ళదాకా కప్పకుంది /**
**చిలిపి / చంద్రుడొస్తాడని"** .... ఈ నానీని చూడండి.

ఇదో కవిత్వం ముద్ద. చదివితే మనషులో కరిగిపోయే వెన్నపూస. పై నానీలో కప్పుకున్నది రాత్రి. ఉత్తమైన రాత్రులు వర్ణించిన తీరు. రాత్రికి చంద్రుడే ప్రియుడు. చంద్రుడు రాక మునుపు అంతా చీకటి. అతడొస్తే కాళ్ళే కాదు కళ్ళూ కనబడతాయి. వ్యాఖ్యా సాపేక్షకతమైన నానీ ఇది.

**"శిల శిల్పమైంది/**
**ఉలి దెబ్బలతో /**
**మరి సుత్తి దెబ్బలు తిన్న/**
**ఉలితలో! "** అనే మరో నానీలో....

ఇంతవరకు ఇటువంటిది ఎవరికీ తోచలేదు. శిలకు దెబ్బలు తగిలాయన్నారే కానీ ఉలిని అందరూ మర్చిపోయారు. శిల గాయపడ్డది నిజమే మరి ఉలి సంగతి ఏమిటి? అని కవి అడుగుతున్నారు. వస్తువును విలక్షణంగా చూడడం అంటే ఇదే.

**"పాపం చెర్వు /**
**బలవంతులకు బందీ/ చేతులు/**
**కట్టుకు నిల్చుంది "** ఈ నానీ ని చూడండి . నేటి సమాజంలో అనేకమంది భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. పొలాలు, కొండలే కాదు చెరువులు కూడా మాయమవుతున్నాయి. ప్రాణధార అందించే చెరువుల్ని కూడా భూ బకాసురులు వదిలిపెట్టడం లేదు. కేవలం చిన్నచిన్న పాదాలతో కొండను అద్దంలో చూపినట్లుగా పెద్ద సమస్యను చూపించాడు.

అలాగే.... "మాట విసిరితే/ గుండె గాయం/ మనసు మురిసితే / ప్రేమ ఖాయం " నానీలో మాటకున్న విలువ తెలుస్తది. మాటే మంత్రమన్నారు. మంచి మాటలతో మనుషులనే కాదు లోకాన్నే జయించవచ్చు. నోరు మంచిదైతే ఊరు మంచిది అంటారు. అందుకే మాట్లాడటం ఒక కళ. మంచిగా మాట్లాడడం చేతకాకపోతే మౌనం మరింత ఉత్తమం. అది మనసును ఆకట్టుకుంటే ప్రేమ పెరుగుతుందని కవి భావన. రఘువీర్ ప్రతాప్ గారి నానీలలో ప్రాపంచిక, తాత్విక జీవన సత్యాలు చాలా కనిపిస్తాయి.

**" మొబైల్ మాయలాడి/ వచ్చింది/**
**లేఖల తల్లికి/**
**నూకలు చెల్లాయి "** ఈ నానీలో మొబైల్ ఫోన్ ను ప్రియురాలుతో పోల్చడం జరిగింది. అలాగే లేఖను తల్లితో పోలుస్తూ తల్లి లాంటి ఉత్తరమే ప్రేమను, మమకారాన్ని అందిస్తుందని తెలపడం సరదా ఆలోచన కలిగిస్తది. మళ్లీ ఉత్తరాల కాలం చూడాలనిపిస్తది.

రఘువీర్ ప్రతాప్ ప్రతిభకు తార్కరణంగా ఉద్యోగ పరంగా ఆరుసార్లు మహబూబ్ నగర్ లోనూ, మెదక్ లోనూ, నల్లగొండలోనూ ఉన్నతాధికారుల మరియు ఆయా జిల్లా కలెక్టర్ల నుండి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సాహితీ పరంగా కాకినాడ సూర్య సాహిత్య వేదిక వారు "స్వర్ణకంకణం" బహుకరించారు. ఆ తరువాత పాలమూరు యువ సాహితీ కెరటం, కవితా శ్రీ, సాహిత్య రత్న, సాహిత్యశ్రీ, సేవారత్న, కవన ప్రదీప, ప్రతిభా మూర్తి, సనాతన ధర్మ ప్రవర్ధక వంటి బిరుదులను అందుకున్నారు . జోత్స్నా కళాపీఠం అవార్డు, శ్రీ లలితా కల్చరల్ అసోసియేషన్ అవార్డు, విశ్వకర్మ లెజెండ్ అవార్డు, ఇందిరా ప్రియదర్శిని అవార్డు, గ్లోబల్ పీస్ అవార్డు, దార్ల సంస్థాపక అవార్డు ఇలా ఎన్నింటినో సొంతం చేసుకున్నారు. ఇంకా సాహితీపరంగా ముంబాయి తెలుగు వెలుగు సాహిత్య వేదికగా మారిషస్ దేశ ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పురస్కారం, గిడుగు రామమూర్తి పంతులు పురస్కారం, విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ జీవన సాఫల్య నగదు పురస్కారం, డాక్టర్ మాడా నాగభూషణం గుప్తా సాహితీ పురస్కారం, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి పౌండేషన్ పురస్కారం, డాక్టర్ సి నారాయణ రెడ్డి పురస్కారం, కీర్తి రత్న పురస్కారం, సుస్వభారతి పురస్కారం, కలహంస పురస్కారం, గుర్రాల రమణమ్మ సాహిత్య పురస్కారం, జాగృతి కిరణ్ ఫౌండేషన్ పురస్కారం, బండికల్లు వెంకటేశ్వర్లు స్మారక పురస్కారం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి పురస్కారం, చెలిమి సాహితీ పురస్కారం, ఎక్స్ రే శతాబ్ది పురస్కారం, సృజన ఆర్ట్స్ క్రియేషన్స్ విశిష్ట పురస్కారం, మానవ సాహిత్య అకాడమీ పురస్కారం, నేతాజీ ఫౌండేషన్ లెజెండ్ పురస్కారం, గురజాడ అప్పారావు సాహితీ పురస్కారం, పాతూరి మాణిక్యమ్మ కీర్తి పురస్కారం... ఇట్లా అనేక పురస్కారాలను వివిధ సంస్థల నుండి పొందడం జరిగింది. ఇన్ని పురస్కారాలు వచ్చాయంటెనే రఘువీర్ ప్రతాప్ ప్రతిభ ఎట్టిదో మనం అర్థం చేసుకోవచ్చు. ధర్మకేతనం సాహిత్య కళా పీఠం స్థాపించి నేటి సాహితీ లోకానికి ఎంతో సేవ చేస్తున్నారు. మీరు అవార్డులు, పురస్కారాలు తీసుకోవడమే కాదు ప్రతి ఏటా అమ్మా నాన్నల పేరుమీద స్మారక పురస్కారాలు కూడా ప్రధానం చేయడం జరుగుతుంది. వివిధ సాహితీ సంస్థల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహితీసేవలను నిరంతరంగా కొనసాగిస్తున్నారు.

రఘువీర్ ప్రతాప్ ది మాతృ హృదయం. తల్లి వలె చాలా సున్నితంగా కఠిన భావాలను సుతిమెత్తగా చెప్పే ప్రయత్నం చేస్తాడు. ఆయనలో ఉత్తమ భావకులు ఉన్నారు. తన నానీలలో చైతన్యం తొణికిసలాడుతుంది. ఏ పాదాన్ని ముట్టుకున్న కవిత్వం తెరిపి లేని ధారగా కురుస్తుంది. సామాజిక పరిణామాలను కవితాత్మకంగా వ్యక్తీకరించ గలిగే నైపుణ్యం రఘువీర్ ప్రతాప్ నానీలలో కనిపిస్తుంది. ఇతనికి అక్షరం అంటే అవ్యాజ్యమైన అనురాగం. వాదాలు వివాదాలు లేని సులక్షణమైన అక్షర ప్రేమికుడు. నల్లగొండలో ఉద్యోగం చేస్తున్నప్పటినుండి నేను అనేక సాహితీ వేదికల వద్ద నుండి గమనిస్తూ వస్తున్నాను. సాదాసీదాగా కనిపించే రఘువీర్ నిరాడంబరుడు. కడుపునిండా మాట్లాడే వ్యక్తి. ఒక్కసారి పరిచయమైతే ఏ మాత్రం స్నేహాన్ని విడనాడడు. మానవీయత అంశం కవిత్వానికి మూల దినుసని నమ్మినవాడు . తండ్రి ప్రభావం తొలినాళ్లలో సాహిత్యం పై మక్కువను పెంచింది కనుకనే అదే తొవ్వనా రఘువీర్ పయనిస్తున్నాడు. ప్రముఖ కవులు సినారే, ఆచార్య ఎన్.గోపి తదితరుల ప్రభావంతో తన భావాలను అక్షరీకరించడంలో తొందరగానే సాహిత్యాన సఫలీకృతులైనారు. అందుకే ఇతను బహుముఖ ప్రజ్ఞాశాలి ఐనారు.

**- వ్యాసకర్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,**
**సెల్ : 94415 61655.**

## గణనాథుని ఆశీస్సులు అందరి పై ఉండాలి



**విశ్వంభర,ఎల్బీనగర్:** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో మహా గణపతి 37వ నవ రాత్రి మహోత్సవాల లో భాగంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వాసవి కాలనీ అధ్యక్షుడు గౌరీ శెట్టి చంద్రశేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి కృష్ణయ్య, అష్టలక్ష్మి దేవాలయ అక్షయ ట్రస్ట్ సెక్రటరీ సుధాకర్ గుప్తా, గౌరిశెట్టి అరుణ్, కమిటీ సభ్యులు గౌరీ శంకర్, వనమా సుదర్శన్, తమ్మన్న శ్రీధర్, మాలే అనిల్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, గ్రంధి రమేష్, గందే శ్రీకాంత్, మేఘమాల, సుజాత, లక్ష్మీ, భ్రమరాంబా, లావణ్య, అరుణ, వనజ పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్:** నూతనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా (టీపీసీసీ) నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని ఆదివారం టీపీసీసీ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చే పథకాలను ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. మాజీ జెడ్పీటీసి బొక్క జంగారెడ్డి, పున్న గణేష్, మధుసూదన్ రావు,ధనరాజ్,రమేష్,జగన్,వెంకటేష్‌గౌడ్,జ్ఞానేశ్వర్,శేఖర్,కళ్యాణ్,భూపాల్‌రెడ్డి,యాదవ్‌రెడ్డి, సురేందర్,మహమ్మద్,గోవర్ధన్ రెడ్డి,హైమద్,సంతోష్,విజ్ఞాన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీధర్ గుప్త లేని లోటు పూడ్చలేనిది: రాం నరసింహ గౌడ్



**విశ్వంభర, ఎల్బీనగర్ :** తెలంగాణ ఉద్యమ నాయకురాలు వేద భవానీ భర్త మలిదశ ఉద్యమ నేత శ్రీధర్ గుప్తా దశదిన కర్మ ఎల్బీనగర్ లోని అలేఖ్య టవర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై, నివాలులు అర్పించిన తెలంగాణ ఉద్యమ కారులు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహ గౌడ్. ఆయన మాట్లాడుతూ శ్రీధర్ గుప్తా లేని లోటు పూడ్చ లేనిది అని అన్నారు . ఆయన వెంట బీరెల్లి వెంకట్ రెడ్డి, ఎలిమినేటి స్వప్న రెడ్డి, తెలంగాణ ఉద్యమ కారులు తెలంగాణ వెంకన్న, కొండ్రు శ్రీనివాస్,రిషి, పబ్బు శ్రీనివాస్ గౌడ్, బండారు మల్లేష్, వీరాస్వామి తదితరులు ఉన్నారు. చాదర్ ఘాట్ కమల్ నగర్ బస్తి యువజన సంఘం ఆధ్వర్యంలో కమల్ నగర్ బస్తీ అధ్యక్షుడు దర్శనం రామస్వామి బస్తీ గణనాదునికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతోఉండాలని కోరుకున్నట్లుతెలిపారు. పూజ కార్యక్రమంలో బస్తి ప్రజలు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



**విశ్వంభర, ఎల్బీనగర్:** గణనాథుని ఆశీస్సులు అందరి మీద వుండాలి అని టిపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా బి ఎన్ రెడ్డి నగర్ లోని ఆఫీసర్స్ కాలనీ లో నిర్వహించిన పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఆ గణేష్ దీవెనలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త, మహేష్, అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీ వీరవేంకట సత్యనారాయణ ఆలయంలో గణపతి పూజలు



**విశ్వంభర, చైతన్యపురి:** గడ్డిఅన్నవర క్షేత్రం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల పూజలలో మొదటి రోజు చైర్మన్ వూర నరసింహ గుప్తా విగ్రహాదాతలు పాల్తీ శ్రీనివాస్ మాజీచైర్మన్ వక్కలంక శ్రీని వాస రావు, మాజీ కార్యదర్శి సత్యనారాయణ, కాలనీ సభ్యులు వేణుగోపాల్, హాస్టల్ విద్యార్థులు పూజ లో పాల్గొన్నారు.

## మరో రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ

**విశ్వాంబర న్యూస్ ములుగు జిల్లా:** ఏటూర్‌నాగారం రాబోవు రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మరో రెండు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతా వరణ శాఖ. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఏటూరు నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. ఏటూరు నాగారం. సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ గారు తెలియజేశారు. ఇందుమూలంగా ఎస్సై తాజుద్దీన్ ఏటూర్ నాగారం గారు ప్రజలకు తెలియజేస్తూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో రిజర్వాయర్లలో చేపల వేట కు వెళ్లకూడదని వాగులు దాటే ప్రయత్నం అసలు చేయకూడదని ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు అడవులలోకి వెళ్లకూడదని తడిదనం వల్ల విద్యుత్ ఘాతానికి లోనయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని శిధిలావస్థలో ఉన్న నివాసాలలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బంధువుల ఇల్లలోకి గాని రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని ఎస్సై తాజుద్దీన్ గారు తెలియజేశారు.



విశ్వంభర, ఎల్బీనగర్: మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ అల్మాపూరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజలో పాల్గొన్న రామకృష్ణ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి .ఈకార్యక్రమంలో పిట్ట సుమతిహరినాథ్ రెడ్డి, పగడాల శ్రీశైలం, తిలక్, కృష్ణ, నగేష్, జావేద్, శ్రీకాంత్, కిట్టు, సంతోష్, లక్ష్మణ్, సాయి, మున్న, అనిల్, శివ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలీల సమస్యలు పరిష్కరించాలి: సిఐటీయు

**విశ్వంభర, ఎల్బీనగర్:** ఎన్టీఆర్ నగర్ కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీల సమస్యలు పరిష్కరించాలని సరూర్నగర్ సర్కిల్ సిఐటియు కన్వీనర్ ఎం వీరయ్య అన్నారు. ఆదివారం యన్ టి ఆర్ నగర్ కూరగాయల మార్కెట్లో సిఐటీయు ఆధ్వర్యంలో హమాలీల సమస్యల పై సర్వే నిర్వహించారు. యం వీరయ్య మాట్లాడుతు హమాలీ అన్ లోడింగ్, లోడింగ్ కు సరైన హమాలీ కార్మికుల గిట్టుబాటు రేటు ఇవ్వడం లేదు అని అన్నారు. అనేక సార్లు అధికార్లకు రాత పూర్వంగా ఇచ్చిన హమాలీ లైసెన్స్ ఇవ్వడం లేదని అన్నారు. వెంటనే హమాలీ సమస్యలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం హమాలీ లైసెన్స్ వెంటనే ఇవ్వాలని అధికార్లను డిమాండ్ చేశారు. హమాలీలకు గుర్తింపు కార్డు,సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని, ఇతర సమస్యలపై సర్వే చేయడం జరిగింది అని తెలిపారు.ఈసర్వేలో ఆర్‌కేపురం డివిజన్ సిఐటీయు నాయకులు యం గోపి, సిహెచ్ వెంకన్న, హమాలీ కార్మికులు పి శ్రీను, స్వామి, టి మల్లేష్, యస్ బాలరాజు, యం నర్సి ంహా, షాలవొద్దీన్ ఖాజా, మహేష్ ,రవి ,నవీన్, యం నర్సింహా తదితరులు పాల్గొన్నారు.ఇదే విష యం ఎస్ జి ఎస్ లోకిని శ్రీనివాస్ నీ ఫోన్లో వివరణ తీసుకోరగా హమాలీలు వాళ్లు పనిచేసే కమి షన్ ఏజెంట్ నుండి గుర్తింపు తెచ్చుకోవడం లేదు. ఒకరోజు పని చేసిన వాళ్ళు మళ్ళీ రావడం లేదు. ముఖ్యంగా హెల్త్ ఫిట్నెస్ సర్టిఫికెట్స్ తేవడం లేదని తెలిపారు. హామాలి ధరల పెంపుపై రంగారెడ్డి



అడిషనల్ కలెక్టర్ ద్వారా తప్పకుండా పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

***కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్***

**విశ్వంభర, మహబూబాబాద్ :** సోమవారం రోజు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో జిల్లాస్థాయి అధికారులను క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించేందుకు గాను మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించినందున, వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో భారీ వానలు పడే అవకాశం ఉన్నందున ప్రజల సౌకర్యార్థం సోమవారం నాడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి, ప్రజావాణి దరఖాస్తులతో ఈ సోమవారం కలెక్టర్ కార్యాలయమునకు రావొద్దని, వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

# వరుస దొంగతనాలను ఛేదించిన పోలీసులు

***నిందితులు అరెస్టు రిమాండ్‌కు తరలింపు***

***ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్***

**విశ్వంభర, ఏటూరు నాగారం:** మండలంలో గత కొన్ని రోజులుగా వరుస దొంగతనాలు జరుగుతుండడంతో. దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ చాక చక్యంగా ప్రతిరోజు నిత్యం రాత్రులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ నిందితులను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారస్తులు ఇంటి యజమానులు మీ యొక్క వ్యాపార సముదాయాల ముందు మీ ఇంటి ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు.

**దొంగతనాలకు పాల్పడిన వారి వివరాలు వెల్లడించారు**

ఏటూరునాగారం సాయిబాబా దేవాల యంలో హుండి దొంగతనం జరిగిందని ఫిర్యాదు ఇవ్వగా ఎస్సై తాజుద్దీన్ తన సిబ్బందితో ఏటూరు నాగారం ఏరియాలో సాయంత్రం 05:00 గంటలకు వాహనాలు తనిఖీ చేయుచుండగా అక్కడ ఒక వ్యక్తి అనుమానస్పదంగా ఉండగా అతడిని అదుపులోకి తీసుకొని ఎస్సై తాజుద్దీన్ గారు విచారించగా తిమ్మంపేట గ్రామం మంగపేట మండల గ్రామస్తుడు. సాయిబాబా దేవాలయంలో దొంగతనం చేసినది నేనేనని అతడు నేరాన్ని ఒప్పుకొన్నాడు మరియు కమలాపూర్‌లోని సాయిబాబా దేవాలయ హనుమాన్ దేవాలయంలో దొంగతనం చేసింది నేనేనని చెప్పగా అతనిపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించ్చనైనది అన్నారు. ఏటూరునాగారం గ్రామనికి చెందిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించరు రాత్రి 3:00 గంటల సమయంలో అనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు రాత్రి సమయంలో గ్యాస్ సిలండర్స్‌ని దొంగతనం చేస్తున్నారని ఒప్పుకున్నారూ. పిర్యాదు చేన్న 3గ్యాస్ సిలిండర్స్ పొయినవి. అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## ఉద్యమ నేత పిడమర్తి రవికి ఎమ్మెల్సీ ఇవ్వాలి





**విశ్వంభర,హైద్రాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా గల మాదిగలకు, ఉద్యమ నేత మాదిగ సామాజిక వర్గానికి చెందిన పిడమర్తి రవికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని నేషనల్ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బూదాల బాబురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగ లకు సముచిత స్థానం కల్పించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్య తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకే కేటాయించాలని నామినేటెడ్ పదవుల్లో మాది గలకు స్థానం కల్పించాలని కోరారు .తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మంత్రి పదవి మాదిగలకు అవ కాశం కల్పించాలని బాబురావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత దండు రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య, BSF రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ రాష్ట్ర అధ్య క్షులు నక్క మహేష్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జెర్రిపోతుల సాయి, నాయకులు మధుకర్ దేవరకొండ నరేష్, జోగు గణేష్, రేవంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్రీస్ పాయింట్ ప్రారంభం




**విశ్వంభర, వనస్థలిపురం** : వనస్థలిపురం శ్రీనివాసపురం కాలనీ రోడ్ నెంబర్ 2లో సత్యనారాయణ స్వామి కర్రీస్ పాయింట్ ప్రారంభోత్సవం చేశారు. నిర్వాహకులు, నందిని, లక్ష్మీనారాయణ, మాట్లాడుతూ.. తమ దగ్గర వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీస్ అందుబాటులో ఉంటాయని, వెజిటేబుల్స్, వివాహాది, గృహప్రవేశాలకు, అనేక రకాల ఫంక్షన్స్ కి క్యాటరింగ్ చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**విశ్వంభర, వనస్థలిపురం:** ఎన్జీవోస్ కాలనీలో గణేష్ వీరాంజనేయ సేవాసమితి ఆధ్వర్యంలో నాలుగవ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. యూత్ ఆధ్వర్యంలో 15వ తారీకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం నిర్వహించే పూజా కార్యక్రమా కాలనీ వాసులందరూ పాల్గొంటున్నారని, 18వ తారీకు సాయంత్రం శోభాయాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## పూజా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



**విశ్వంభర, చైతన్యపురి:** గణేష్ నవరాత్రుల సందర్భంగా విద్యార్థులు గణపతి ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సికింద్రాబాద్ ప్యాట్నీ సెంటర్ లోని స్వామి వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాల ఆవరణలో వినాయక మండపాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఐదు రోజులపాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. నిర్వాహకులు మానస్,ప్రచేత్,రాందేవ్, నిత్య, వికాస్, వివేక్, పార్ధు, మనీష్, జ్యోతిక పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

**విశ్వంభర చేగుంట :** చేగుంట పట్టణంలో ఇటీవల మరణించిన బయ్య సత్యనారాయణ కుటుంబానికి



మరియూ మిట్టపల్లి స్వరూప కుటుంబానికి వీరు నిరుపేద కుటుంబాలకి చెందిన వారని తెలుసుకుని చేగుంట పట్టణ మాజీ సర్పంచ్ చేగుంట మండల సర్పంచ్ పోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ రెండూ కుటుంబాలను పరామర్శించి రెండు కుటుంబాలకు 25 కిలోల బియ్యంతో పాటు చెరో రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో సంద్రుగు శ్రీను, ఎర్ర యాదగిరి, కర్రే తిరుపతి, కూర్మవెంకటి, బోగ రాజు, పిర్ల నాగరాజు తది తరులు పాల్గొన్నారు.

## గణేష్ ఎల్‌సీజీ యూత్ అసోసియేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**విశ్వంభర, వనస్థలిపురం :** వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలో గణేష్ ఎల్‌సీజీ యూత్ అసోసియేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 14వ తారీకు హెూమం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఎం చైతన్య, అభిషేక్, అనూప్ కుమార్ తెలిపారు. 19వ తారీకున సాయంత్రం శోభాయాత్రకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# దుర్గాదేవిఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**విశ్వంభర, భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గం కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో దుర్గాదేవి ప్రథమ వార్షికోత్సవ వేడుక నవదుర్గా ఆలయ కమిటీ, మహాదేవి మాత ఆశీర్వాదాలతో ఘనంగా జరిగాయి. కాగా, వారి ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ మెంబర్లు, ఆలయ ప్రధాన అర్చకుడు గజ్జెల్లి రవి పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులతో కొత్తపల్లిగోరి ప్రజలతో పాటు ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ చైర్మన్ సూదనబోయిన ఓంప్రకాష్ ఆధ్వర్యంలో వారి కమిటీ మెంబర్లు ఎమ్మెల్యే కు ఆలయానికి ప్రహరి గోడ, యాగశాల మరియు ఆర్చి నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం చదివిన ఎమ్మెల్యే దేవాలయానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, ఆలయ పూజారికి దూపదీప నైవేద్యం ద్వారా వేతనం వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## గోపా నూతన కమిటీ ఎన్నిక




**విశ్వంభర, ముషీరాబాద్ :** గోపా (గౌడ్ అఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్) నూతన కమిటీ ఎన్నికను హైదారాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల గోపా కమిటీ సభ్యులు, జీవిత సభ్యులు హాజరయ్యారు. అనంతరం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలను గోపా కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ ఈ శేషగిరి రావు గౌడ్, పూదరి వెంకట్రాజం గౌడ్, డాక్టర్ బీ విజయ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జీవీ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా మొగిలి రఘునాథ్ గౌడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు గోపా జీవిత సభ్యులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం

**విశ్వంభర, భూపాలపల్లి :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా బలపడుతోందని, దీని ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రెండు రోజులు జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడీఓలు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిందని జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలుఇండ్ల నుండి బయటకి రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వరద నీరు చేరి ప్రమాదకరంగా ఉన్న రహదారుల్లో ప్రయాణాలు చేయొద్దని అట్టి రహదారుల్లో రవాణా నియంత్రణకు భారికేడింగ్, ట్రాక్టర్లు వంటి వాహనాలు అడ్డుపెట్టాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. చెరువులు పటిష్ఠతను పరిశీలిస్తూ పరి రక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువులను చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని ప్రమాదం పొంచిఉందని ఆయన తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ కూలీలు పనులకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని, ముంపు గ్రామాల్లో ఎత్తైన ప్రదేశంలో పశువులు ఉంచాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విపత్తువేళ ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, చెరువుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏదేని అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ నందు 24గంటలు పనిచేయు ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**విశ్వంభర న్యూస్ , ఆత్మకూరు(ఎం) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి , మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షు లుగా మహేష్ కుమార్ గౌడ్‌ని నియమిచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే పదవులు దక్కుతాయని చెప్పడానికి మహేష్ కుమార్ గౌడ్ నియామకమే చక్కటి ఉదాహరణ అని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వ్యక్తం చేశారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



**విశ్వంభర, గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 18వ వార్డు లోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి మండపంలో మొదటిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వెంకటేశ్వర స్వామి ఆలయం కమిటీ చైర్మన్ బుక్క రమేష్, పురోహితులు శేషం శ్రీనివాసచార్యులు హాజరై మాట్లాడుతూ, గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని, ఆదిదేవుడు గణపతిని ఆరాధిస్తే శుభం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుడికి పూజలు




**విశ్వంభర, మెట్‌పల్లి:** మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పర్యావరణానికి హాని కలగకుండా మట్టి వినాయక ప్రతిమను నెలకొల్పి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఉత్సవ వెండి వినాయక విగ్రహాన్ని ఊరేగింపుగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి నివాసం నుండి మంగళ వాయిద్యాలతో వాసవి గార్డెన్ కు తీసుకురావడం జరిగింది.

## చెక్ డ్యాం నిండడంతో ఆనందంతో మొక్కులు తీర్చుకున్న అన్నదాతలు



**విశ్వంభర న్యూస్, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ ఆత్మకూరు(ఎం) గ్రామల మధ్యలో ఉన్న బిక్కేరు వాగులో ఇటీవల కురిసిన వర్షాలకు చెక్ డ్యాం నిండడంతో ఆనందంతో గంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న స్థానిక ఏటి పరివాహక ప్రాంత రైతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రభుత్వ సహకారంతో త్వరితగతిన చెక్ డ్యాం పనులు పూర్తి చేసి రైతులకు అందించడం భగవంతుని ఆశీస్సులతో వర్షాలు పడడం చెక్ డ్యాం నిండడం మా బోర్లు బావులలో సమృద్ధిగా నీళ్లు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. అందుకు సంతోషంతో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యకి కృతజ్ఞతలు తెలియచేస్తూ చెక్ డ్యాం వద్ద గంగమ్మ తల్లికి మొక్కు చెల్లించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కోరే బీరయ్య లక్ష్మినర్సయ్య, మల్లయ్య, నర్సయ్య, వెంకన్న, కుమార్,మల్లేశం, కృష్ణ, పాండు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ నూతన పీసీసీ చీఫ్‌గా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను వారి నివాసంలో తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టు సాయికుమార్ తో పాటు ముదిరాజ్ సహకార సంఘాల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## మానుకోటకు సిద్దిపేట ఆసరా



**విశ్వంభర, మహబూబాబాద్:** అకాల వర్షంతో ఇబ్బంది పడుతున్న మహబూబాబాద్ జిల్లా ప్రజలకి సిద్దిపేట ప్రజలు ఆసరాగా నిలిచారు. భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మహబూబాబాద్‌కు పంపిన వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు అందజేసిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యావతి రాథోడ్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ పాల్గొన్నారు.

## రాజాదర్బార్ సేవలోపాల్గొన్నకార్పొరేటర్



**విశ్వంభర,కాజీపేట:** కాజీపేట పట్టణం, 62వ డివిజన్ విష్ణుపురిలో స్వయంభు శ్వేతార్కమూలగణపతి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఘనంగా నిర్వహించిన విశిష్ట పూజ, రాజాదర్బార్ సేవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జక్కులదంపతులు, జక్కుల రమా రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ పాల్గొన్నారు. వారితోపాటు ప్రధాన అర్చకులు ఐనవోలు రాధాకృష్ణశర్మ, భక్తులు, దేవాలయ సిబ్బంది స్థానికులు ఉన్నారు.

## గణపతికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దండు నవీన్



**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో దగడ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి దగ్గర బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు దండు నవీన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. ప్రతీ ఏటా పల్లెర్ల గ్రామంలో దగడ్స్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగా వైభావంగా గణపతి ఏర్పాటు చేసి పూజలు ఘనంగా నిర్వహిస్తారు. ఈసారి కూడా ఘనంగా ఏర్పాటు చేశారు. గణపతి ఆశీస్సులతో దీవెనలతో ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం దగడ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలి

### తీజ్ పండుగ ఉత్సవాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**విశ్వంభర, షాద్‌నగర్ :** ఆదివారం కేశంపేట్ మండలంలోని దేవుని గుడి తండాలో గిరిజన లంబాడి సోదర సోదరీమణులు, అంగరంగ వైభవంగా, ఉత్సాహంగా జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ పండుగను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో వైభవంగా పండుగను జరుపుకోవడం సంతోషకరమని, గిరిజన సంస్కృతిని కాపాడుకోవాలని కోరారు. తీజ్ ను ఎనిమిది రోజులపాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ప్రతి ఏటా ఆషాడ మాసంలో గిరిజన యువతులు తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండగ ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్ అప్ప, మండల అధ్యక్షులు గూడ వీరేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు విశాల శ్రవణ్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, గిరి యాదవ్, పర్వతాలు, సురేష్ రెడ్డి, ఆనంద్, రాజేందర్ రెడ్డి, రమేష్, రూప్లా నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజాతంత్ర వర్తమాన సాహిత్య సంచిక 2024 ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ అకాడమీ చైర్మన్ దేవులపల్లి అమర్, శ్రీనివాసరెడ్డి ఆంధ్ర జ్యోతి సంపాదకులు, ప్రజాతంత్ర వ్యవస్థాపక సంపాదకులు సజాయ, కేంద్ర సాహిత్య అకాడమీ( అనువాదం) మామిడి హరికృష్ణ. కల్చర్ డిపార్ట్మెంట్ ప్రొ"సర్సూర్య పల్లి సుజాత తదితరులు. విశ్వంభర, హైదరాబాద్.

## జిల్లాస్థాయి బీజేపీ సంయుక్త మోర్చాల ముఖ్య సమావేశం




**విశ్వంభర, మెట్‌పల్లి:** బీజేపీ కార్యాలయంలో ఆదివారం జగిత్యాల జిల్లా బిజెపి సంయుక్త మోర్చాల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముఖ్య సమావేశంలో సంయుక్త మోర్చాల జిల్లా కన్వీనర్ దొనికెల నవీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును ప్రతి ఒక్క కార్యకర్త నమోదు చేయాలని, వచ్చేవి గ్రామీణ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసి ఎలక్షన్లు, రాబోయే మున్సిపల్ చైర్మన్ ఎలక్షన్లు జరుగుతాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పని చేసి సభ్యత్వం నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, కన్వీనర్ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, డాక్టర్ యాదగిరి బాబు, జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, ఏలేటి రేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఆకుల రంజిత్, బత్తుల శ్రీనివాస్, జెట్టి రూపేష్, తదితర మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.



విశ్వంభర, షాద్ నగర్: తెలంగాణ నూతన పిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్ , దంగు శ్రీను, ఎర్రగారి రమేష్.

# హైడ్రా పేరిట సీఎం రేవంత్‌రెడ్డి డ్రామాలు : కొప్పుల ఈశ్వర్



**విశ్వంభర, జగిత్యాల:** రాష్ట్రంలో హైడ్రా పేరిట సీఎం రేవంత్‌రెడ్డి డ్రామా చేస్తున్నారని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తరుణంలో అందరి దృష్టిని మళ్లించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా పేరిట ఇండ్ల కూల్చివేతకు పాల్పడుతున్నారన్నారు. హైడ్రా పేరిట రాజకీయం చేయడం దారుణమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చి కూల్చివేయాలే తప్పా, ఇష్టారాజ్యంగా నోటీసులు లేకుండానే కూల్చివేయడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 70 ఏండ్లు పాలన చేసి, చెరువులను సర్వనాశనం చేసిన చరిత్ర, ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ గత పాలకుల వల్లే చెరువులు కబ్జా అయ్యాయని, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లనో నిర్మాణాలు చేపట్టారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక, కేసీఆర్ పుణ్యమా..? అని చెరువులు తిరిగి బతికాయన్నారు. బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్‌ల్లో నిర్మాణాలన్నీ కాంగ్రెస్, టీడీపీల పాపమే అన్నారు. ఇప్పుడు హఠాత్తుగా ఇండ్ల నిర్మాణాలను కూల్చివేయడం సరికాదన్నారు. నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబీకులకు సంబంధించిన నివాసగృహాలు, అపార్ట్‌మెంట్లను పరిశీలించి వాటిని రైగ్యులరైజ్ చేసే విషయాన్ని ఆలోచించాలన్నారు. హైడ్రా పై కూల్చివేతలు, కక్షపూరిత చర్యలను సీఎం రేవంత్‌రెడ్డి విచక్షణకే వదిలివేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విష జ్వరాలు ప్రబలుతుంటే పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం




**విశ్వంభర, ఆత్మకూరు(ఎం) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి స్వామి తల్లి నరసమ్మ మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి రూ.5000/- ల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. పీఏసీఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహచారి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న కలెక్టరేట్ల ముట్టడికి ఆర్.కృష్ణయ్య డిమాండ్



**విశ్వంభర, హైదరాబాద్:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తక్షణమే కులగణన నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ లోకసభపక్ష నేతగా రాహుల్‌గాంధీ నిత్యం డిమాండ్ చేస్తున్నారని ఆర్.కృష్ణయ్య ఆ లేఖలో వివరించారు. కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ ఊసే తీయడం లేదని, మాట్లాడటానికి ప్రయత్నిస్తుంటే అణచివేస్తుందని ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం సీలింగ్ అని చెప్పి తప్పించుకునేందుకు వీలులేదని తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో 20వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి నిర్వహించాలని పిలుపునిచ్చారు. అప్పటికీ స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రెండు రోజుల్లో షెడ్‌ను తొలగిస్తాం హైడ్రా నోటీసులపై స్పందించిన మురళీ మోహన్



**విశ్వంభర, హైదరాబాద్ :** టీడీపీ మాజీ ఎంపీ, టాలీవుడ్ ప్రముఖ నిర్మాత మురళీ మోహన్ హైడ్రా నోటీసులపై స్పందించారు. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అధికారులు రంగలాల్ కుంట చెరువును పరిశీలించారు. బఫర్ జోన్‌లో మూడు అడుగుల మేరకు రేకుల షెడ్డు ఉన్నట్టు గుర్తించారు.. ఆ షెడ్ మేమే తొలగించేస్తాం. నేను 33 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నాను.. ఏనాడూ ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదు. మంగళ వారంలోపు తాత్కాలిక షెడ్ తొలగిస్తామని మురళీ మోహన్ స్పష్టం చేశారు.గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని రంగలాల్ కుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని జయభేరి నిర్మాణం సంస్థకు హైడ్రా అధికారులు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. 15 రోజుల్లో నిర్మాణాలు కూల్చకపోతే మేమే కూల్చేస్తామని హైడ్రా తన నోటీసుల్లో పేర్కొంది. చెరువులను ఆక్రమించి కట్టిన కట్టడాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తున్న సంగతి తెలిసిందే. మాదాపూర్‌లో తుమ్మిడికుంట చెరువులో నిర్మించిన ఎన్ కన్వెషన్ కొద్ది రోజుల క్రితం హైడ్రా కూల్చివేసింది. అలాగే దుర్గంచెరువు బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లో ఉన్న నిర్మాణాలకు నోటీసులు ఇచ్చింది. తాజాగా ఆదివారం ఉదయం మాదాపూర్‌లోని సున్నం చెరువులో నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. దుండిగల్ పరిధిలోని లక్ష్మీ శ్రీనివాస విల్లాలను కూడా అధికారులు కూల్చేసే పనిలో నిమగ్నం అయ్యారు.

## హైడ్రా కూల్చివేతలు లక్ష్మీ శ్రీనివాస విల్లాలు నేలమట్టం



**విశ్వంభర, హైదరాబాద్:** అక్రమ నిర్మాణాలపై హైడ్రా దూకుడు కొనసాగుతోంది. మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న అపార్ట్‌మెంట్‌ను హైడ్రా అధికారులు కూల్చేశారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని దుండిగల్‌లోనూ హైడ్రా చర్యలు చేపట్టింది. మల్లంపేట్ కత్వా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మించిన లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ విల్లాలను కూల్చేస్తున్నారు. కూల్చివేతలు కొనసాగుతున్న ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు.సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని హెచ్ఎంటీ కాలనీ, వాణీనగర్‌లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పోలీసు బందోబస్తు మధ్య కూల్చివే తలు కొనసాగుతున్నాయి. కూల్చివేతల కారణంగా ఆయా ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## శ్రీవారి భక్తులకు శుభవార్త హైదరాబాద్‌లో తిరుమల లడ్డూ ప్రతిరోజు లభ్యం



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్ చెప్పింది. తిరుమల లడ్డూ ప్రతి రోజు హైదరాబాద్‌లో లభ్యం కానుందని తెలిపింది. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానాల్లో కేవలం శని, ఆదివారాల్లో మాత్రమే శ్రీవారి లడ్డూ విక్రయించేవారు. భక్తుల కోరిక మేరకు ఇక నుంచి ప్రతి రోజు లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంటుందని టీటీడీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ ప్రభు, ఎన్ నిరంజన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఒక్కో లడ్డూను రూ. 50కు విక్రయించనున్నారు. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ తిరుమల తిరుపతి దేవస్థానాల్లో ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లడ్డూ విక్రయాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. భక్తులు గమనించి, లడ్డూ ప్రసాదాలను కొనుగోలు చేయాలని సూచించారు.

## గణేష్ మండపం వద్ద అగ్ని ప్రమాదం తప్పిన పెను ప్రమాదం



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో గల్లీ గల్లీకో గణేషుడు కొలువుదీరాడు. ప్రతి గల్లీలో వినాయక మండపాలను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. అయితే దిల్‌సుఖ్‌నగర్‌లోని పీఎన్‌టీ కాలనీలోని ఓ వినాయక మండపాన్ని పూర్తిగా పత్తితో అలంకరించారు. ఇక కాసేపట్లో వినాయకుడిని ప్రతిష్టించాలని ఏర్పాట్లు చేస్తున్న క్రమంలోనే ఆ మండపంలో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. మెయిన్ స్విచ్ ఆన్ చేయగానే మంటలు ఎగిసిపడ్డాయి. పత్తితో అలంకరించడంతో క్షణాల్లోనే ఆ మండపం కాలి బూడిదైంది.దైవ అనుగ్రహం ఉండడం వల్ల ఏ ఒక్కరికి కూడా చిన్న గాయం కాలేదు. ఘటనకు ఐదు నిమిషాల ముందు మండపం వద్ద ఉన్న చిన్నారులు అందరు తమ ఇంటికి వెళ్ళారు. అలా వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇలా జరిగిపోయింది. మండపం వద్ద చిన్నారులంతా కన్నీరుమున్నీరయ్యారు. స్థానికులు మంటలను ఆర్పేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వంపై హరీశ్‌రావు విషప్రచారాలు మానుకోవాలి : విప్ ఆది శ్రీనివాస్



**విశ్వంభర, హైదరాబాద్:** రుణమాఫీపై రైతులను రెచ్చగొట్టేందుకు మాజీమంత్రి హరీశ్?రావు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించవని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రభుత్వంపై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. రైతుల గురించి బీఆర్ఎస్ నాయకులు హరీశ్?రావు, కేటీఆర్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని ఆది శ్రీనివాస్ హితవు పలికారు.

### రైతులను రెచ్చగొడుతున్నారు..

రాష్ట్రంలో రైతులు సంతోషంగా ఉన్నారని హరీశ్?రావు దుఃఖంలో మునిగిపోయారని అది శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. రుణమాఫీ అవుతుందన్న బెంగతో ఆయనకు కన్నీళ్లు ఆగడం లేదని ఆరోపించారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారన్న ఉక్రోశంతో హరీశ్‌రావు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను రెచ్చగొట్టడమే హరీశ్‌రావు పనిగా మారిందని విమర్శించారు.

### రైతులను పరామర్శించలేదు..

మామ ఫామ్‌హౌస్‌లో, బామ్మర్ది అమెరికాలో జల్సా చేస్తుంటే హరీశ్?రావు హైదరాబాద్?లో విషం చిమ్ముతున్నారని ఆది శ్రీనివాస్ ధ్వజమెత్తారు. రైతులపైన అంత ప్రేమ ఉంటే కేసీఆర్?తో హరీశ్?రావు ఎందుకు ఒక ప్రకటన కూడా చేయించలేదని ప్రశ్నించారు. వర్షాల కారణంగా నష్టపోయిన ఒక్క రైతును కూడా ఎందుకు కేసీఆర్ పరామర్శించలేదని నిలదీశారు. మేనిఫెస్టోలో ఏమి పెట్టామో, అది చేస్తున్నామన్న ఆయన రుణమాఫీకి తమ ప్రభుత్వం ఏలాంటి కొత్త నిబంధన పెట్టలేదని పేర్కొన్నారు. రుణమాఫీపై గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే తాము అనుసరించినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. రెండు లక్షలకుపైగా ఉన్న రుణాన్ని ఎందుకు చెల్లించాలని హరీశ్‌రావు అడుగుతుండడాన్ని ఆయన తప్పు బట్టారు. రైతులను రుణ విముక్తి చేసి మళ్లీ రుణం తీసుకోవాలన్నదే తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లోని మళ్లీ వర్షం ప్రధాన ప్రాంతాల్లో దంచి కొడుతున్న వాన



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్‌ను మరోసారి భారీ వర్షం కుదిపేసింది. ఉదయం నుంచి ఆకాశమంతా మేఘావృతమై ఉండగా ఒక్కసారిగా వర్షం పడడంతో రోడ్లన్ని జలమయమయ్యాయి. బంజారాహిల్స్, అమీర్‌పేట్, సనత్‌నగర్, మియాపూర్ చందానగర్, మాదాపూర్ గచ్చిబౌలి, రాయదుర్గం, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో బోరబండ, మధురానగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్ జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, జీడిమెట్ల ప్రాంతాల్లో వాన పడుతుంది.వర్షం కురవడంతోనే జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా, రోడ్లపై నీరు నిలవ కుండా తగిన చర్యలు చేపట్టారు. ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, చిక్కడపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. నాంపల్లి, కోఠి, అబిడ్స్, బషీర్‌బాగ్, ఖైరతాబాద్, లక్డీకాపుల్, హిమాయత్‌నగర్, నారాయణగూడా, చైతన్యపూరి, దిల్‌సుఖ్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతుంది.అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం వాయువ్య పరిసర మధ్య బంగాళాఖాతంలో ప్రస్ఫుటమైన అల్పపీడన ప్రాంతంగా ఏర్పడినట్లు ఐఎండీ సంచాలకులు తెలిపారు. ఇది ఉత్తర దిశగా కదులుతూ బలపడి ఉత్తర ఒడిశా, పశ్చిమ బంగాల్ తీరంలోని వాయువ్య బంగాళాఖాతం వద్ద ఆదివారం వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. తరువాత ఇది పశ్చిమ, వాయువ్య దిశగా కదులుతూ వచ్చే 3 రోజుల్లో గంగెటిక్ పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, ఝూరండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.

## రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టాన్ని మిగిల్చిన భారీ వర్షాలు : క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు



విశ్వంభర, హైదరాబాద్: జోరువానలకి సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అపార నష్టం వాటిల్లింది. ఈసారి వరదల వల్ల జరిగిన నష్టం ఎప్పుడూ జరగలేదని జిల్లావాసులు వాపోతున్నారు. వానలు తగ్గుముఖం పట్టడంతో నష్టాన్ని లెక్కించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. సుమారు 27 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింగి. జిల్లావ్యాప్తంగా 15చోట్ల చెరువులు, ఆరు చోట్ల కాల్వల కట్టలు తెగిపోవడంతో వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. మొత్తం 11 చోట్ల రహదారులు ధ్వంసమయ్యాయి. 16 ప్రాంతాల్లో రహదారులపై నుంచి వర్షం నీరు ప్రవహించడంతో పాక్షికంగా దెబ్బతిన్నాయి. వాటి తాత్కాలిక మరమ్మతులకు రూ. 92.50 లక్షలు, శాశ్వత మరమ్మతులకు రూ.2280.00 లక్షలు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు.

***సర్వస్వం కోల్పోయిన బాధితులు..***

కోదాడ మండలంలో తొగర్రాయి, కూచిపూడి వరద బాధల నుంచి ఇంకా తేరుకోలేక పోతున్నాయి. గ్రామాల్లో 15కి పైగా ఇళ్లు కూలిపోగా మరో 15 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరదలతో 4 గేదెలు, 20 గొర్రెలు వరదల్లో కొట్టుకుపోయి మృత్యువాతపడ్డాయి. వరద తాకిడికి ఇంట్లో వస్తువులు చెల్లాచెదురై కట్టుబట్టలే మిగిలాయి. తినడానికి తిండి లేక ఉండడానికి ఇళ్లు లేక నానా అవస్థలు పడుతున్నారు గ్రామస్థులు. ప్రభుత్వమే స్పందించి అన్నివిధాల ఆదుకోవాలంటూ బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు.

***జలదిగ్బంధంలోనే గ్రామాలు...***

కరీంనగర్ జిల్లా రాగంపేటలోని పందివాగు వరదతో సమీప గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి రాగంపేట, రేవెల్లె, పెద్దకుర్మపల్లి, దేశాయిపేట గ్రామాల ప్రజలు బయటకి వెళ్లలేని పరిస్థితి. చొప్పదండి, రామడుగు మండలాల్లోని పది గ్రామాల వరద పందివాగులోకి చేరుతోంది. వరద ఉధృతికి లోతట్టు ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఎప్పుడు వర్షాలు వచ్చినా ఇదే పరిస్థితని హై లెవెల్ వంతెన నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. భారీ వర్షానికి సంగారెడ్డి నియోజకవర్గంలోని పలు చెరువులు, కుంటలు అలుగులు పారాయి. రోడ్లన్నీ జలమయమయ్యాయి. అండర్ డ్రైనేజీ సమస్య ఉండటంతో పలు చోట్ల ప్రధాన రహదారుల్లో నీరు నిలిచి ఇబ్బందికరంగా మారాయి. అంతర్గత రోడ్లలో నీరు నిలిచి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. మెదక్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వారం రోజులుగా జల దిగ్బంధంలోనే ఉంది సింగూర్ నుంచి నీటిని విడుదల చేయడంతో ఆలయ సమీపంలో నుంచి వరద పొంగి పొర్లుతోంది.

# రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్? విష ప్రచారం చేస్తోంది : మంత్రి తుమ్మల

**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీపై బీఆర్ఎస్ నేతలు? చేసిన విమర్శలను మంత్రి తుమ్మల తిప్పికొట్టారు. రుణమాఫీపై బీఆర్ఎస్? నేతలు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. '2018లో రుణమాఫీ అమలుకు కూడా కుటుంబమే యూనిట్?గా తీసుకున్నారని దాని నిర్ధారణకు ప్రాతిపదిక ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ప్రకారమని చెప్పినప్పటకీ ప్రామాణికంగా తీసుకున్నది రేషన్ కార్డు కాదని చెప్పగలరా' అని తుమ్మల ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం సగంమందికే ఇచ్చి, 20.84 లక్షల మందికి ఎగ్గొట్టిన విషయం నిజం కాదా? అని తుమ్మల విమర్శించారు. బోడిగుండును, మోకాలికి ముడివేసే పెద్దలు రుణమాఫీ కాకపోవడానికి 31 కారణాలు అని చెబుతున్నారన్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికి సమాచార పత్రం ఇచ్చి, అందులో కారణం పేర్కొని, వాటిని సరిదిద్దే విధంగా చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా తప్పించుకునే ప్రయత్నం చేయడంలేదని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో 2018లో రుణమాఫీ కాని 20 లక్షల మంది రైతుల పేర్లను తాము ఇవ్వగలమని తుమ్మల పేర్కొన్నారు. రుణమాఫీ 2024 పథకం అమల్లో ఉందని గత ప్రభుత్వంలా ఐదేళ్లు చేయమని ఈ పంట కాలంలోనే పూర్తి చేస్తామని తుమ్మల స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీకల్లా ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన, సరియైన వివరాలు ఉన్న రూ.2 లక్షలలోపు రుణం ఉన్న అన్ని ఖాతాలకు రుణమాఫీ వర్తింపచేశామని తెలిపారు. గత రైతుబంధులో రూ.25వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారని రైతుల్లో అభిప్రాయం వ్యక్తమైందన్నారు. అందువల్లనే మరింత పకడ్బందిగా పంట వేసినవారికి, కౌలు రైతులకు, సాగులో ఉన్న భూమికే రైతుభరోసా వర్తింపచేయడానికి నిశ్చయించి, విధివిధానాల రూపకల్పన జరుగుతుందని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చెప్పినా ఇంకా తన సహచర మంత్రివర్యులు చెప్పినా తామందరిదీ ఒకటే మాటగా తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. 100 శాతం రుణమాఫీ అయినట్లు తాము ప్రకటించినట్లు బీఆర్ఎస్? ఒక విష ప్రచారానికి తెరలేపి రైతులను ఆందోళన పరుస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని, అసత్య ప్రచారాలు



మానుకొని వడ్డీమాఫీ చేయకుండా వదిలేసిన 22 లక్షల కుటుంబాల దగ్గరకు వెళ్లి క్షమాపణ అడిగి మీ(కాంగ్రెస్) పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని హితవు పలికారు.

# ఎంపీ పదవికి టీఎంసీ నేత రాజీనామా సీఎం మమతకు ఘాటుగా లేఖ



**విశ్వంభర కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు చెందిన రాజ్యసభ ఎంపీ జవహర్ సిర్కార్ ఆ పదవికి రాజీనామా చేశారు. కోల్‌కతా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం ఘటనలో బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఆదివారం ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీకి ఈ మేరకు లేఖ రాశారు. చాలా నెలలుగా ఆమెతో స్వయంగా మాట్లాడలేకపోయినందుకు నిరాశ చెందినట్లు తెలిపారు. అవినీతి అధికారులు (లేదా వైద్యులు) టాప్ పోస్టింగ్‌లు పొందడం వంటి కొన్ని విషయాలను తాను అంగీకరించలేనని పేర్కొన్నారు.కాగా, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన టీఎంసీ ప్రభుత్వంపై పెరుగుతున్న అసంతృప్తిని ప్రజల ఆగ్రహం ప్రతిబింబిస్తోందని జవహర్ సిర్కార్ విమర్శించారు. ప్రభుత్వంపై ఇలాంటి పూర్తి అవిశ్వాసాన్ని తాను ఇప్పటి వరకు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్లపై ఘర్షణ రహిత విధానాన్ని చేపట్టాలని కోరారు. మరోవైపు పార్టీ పంథాను సరిదిద్దుకోకుంటే 'మతోన్మాద శక్తులు రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటాయని జవహర్ సిర్కార్ హెచ్చరించారు. 'మూడేళ్లుగా బెంగాల్ సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తడానికి మీరు ఇచ్చిన అవకాశానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. కానీ ఎంపీగా కొనసాగడం నాకు ఇష్టం లేదు. కేంద్రం, రాష్ట్రాల్లో అవినీతి, మతతత్వం, నిరంకుశత్వంపై పోరాడటమే నా నిబద్ధత. ఇందులో చర్చలకు తావులేదు' అని తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

# కన్నడ ప్రభుత్వంలో ఏం జరుగుతోంది?

## సీఎం పీఠంపై సీనియర్ల కన్ను

**విశ్వంభరబెంగళూరు:** స్థలం కేటాయింపు కేసులో గవర్నర్ అనుమతిని సవాల్ చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దాఖలు చేసిన పిటిషన్పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. కాగా ఇదే అదునుగా భావించి కొందరు కాంగ్రెస్ నేతలు సీఎం కుర్చీపై ఆశ పడుతున్నట్లుగా తెలుస్తోంది.సిద్ధరామయ్య తర్వాత సీఎం అయ్యే సీనియారిటీ, అవకాశం ఎవరికి ఎక్కువగా ఉందనే విషయంలో ఇద్దరు సీనియర్ మంత్రులు ఎం బి పాటిల్, శివానంద్ పాటిల్ మధ్య మాటల యుద్ధం జరిగినట్లుగా సమాచారం. ఇటీవల మీడియా సమావేశంలో ఎం.బి పాటిల్ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి కావడంలో సీనియారిటీ ప్రధానం కాదు.. పార్టీలో నాకంటే సీనియర్లు ఉన్నారు. అయినా ఇప్పుడు ముఖ్యమంత్రిని మార్చే ప్రశ్నే లేదు. సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారు. ఇప్పుడు ఆ విషయాల గురించి మాట్లాడటం అప్రస్తుతం" అని అన్నారు. తనకు సీఎం కావాలనే కోరిక లేదని శివానంద్ పాటిల్ గతంలో పేర్కొన్నారు. సీఎం అభ్యర్థిగా ఎంబీ పాటిల్ ఉంటే మద్దతు ఇస్తారా అని మీడియా శివానంద్ను ప్రశ్నించడంతో పార్టీలో ఆయన కంటే సీనియర్లు చాలామంది ఉన్నారని, ఎంబీ మరికొంత కాలం వేచి ఉండాల్సి ఉంటోందని. అన్నారు. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే, పరిపాలనా సంస్కరణల కమిషన్ చైర్పర్సన్ ఆర్వీ దేశ్పాండే సీఎం కావాలనే తన కోరికను ఇటీవలే వ్యక్తం చేశారు. ఆయన వ్యాఖ్యలపై సిద్ధరామయ్య స్పందిస్తూ ఎవరు సీఎం అవుతారో శాసనసభ్యులు, హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. కాగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలను భాజపా ఎత్తి చూపుతోంది. సీఎం స్థానం దక్కించుకోవడానికి కాంగ్రెస్లో అంతర్గత పోరు మొదలైందని, రాబోయే రోజుల్లో అది. మరింత ముదురుతుందని పేర్కొంది. కానీ, పైకి మాత్రం సిద్ధరామయ్య వెంటే తాము ఉన్నామంటూ పార్టీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని భాజపా ఎంపీ జగదీశ్ శెట్టర్ మండిపడ్డారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా సీఎం పదవి కోసం అంతర్గత ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంతకీ ఏం జరిగిందంటే మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) స్థలాల పంపిణీలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణకు హాజరు కావాలంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాత్ తాఖీదులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను 'ముడా' స్వాధీనం చేసుకుని మరొక చోట స్థలాలు



మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూముల కంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందనేది ఆరోపణ. ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఓ ఆర్టీఐ కార్యకర్త జూన్ 26న గవర్నర్ థావర్చంద్ గెహ్లాతు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఆ రాష్ట్ర సీఎస్ ఈ ఫిర్యాదుకు వివరణ ఇస్తూ గవర్నర్కు నివేదిక ఇచ్చారు. దాని ఆధారంగా ఆయన సీఎంకు తాఖీదులు ఇచ్చారు. వీటిని సవాల్ చేస్తూ సీఎం సిద్ధరామయ్య హైకోర్టును ఆశ్రయించారు.

# దళపతి విజయ్ పార్టీకి అధికారిక గుర్తింపు



**విశ్వంభర చెన్నై :** ప్రముఖ తమిళ కథానాయకుడు, దళపతి విజయ్ స్థాపించిన పార్టీ 'తమిళగ వెట్రి కళగం'కు ఎన్నికల కమిషన్ నుంచి అధికారిక గుర్తింపు లభించింది. పోల్ ప్యానెల్కు చేసిన అభ్యర్థనకు ఏడు నెలల తర్వాత ఆమోదం లభించింది. గత నెల చెన్నై శివారు పనైయూర్లోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో విజయ్ జెండాను ఆవిష్కరించారు. జెండాలో పైన, కింది భాగంలో ఎరుపు, మధ్యలో పసుపు రంగులు ఉన్నాయి. మధ్యలో ఎరుపురంగు వృత్తాకారం లోపల శిరీష పుష్పం, చుట్టూ 28 నక్షత్రాలు ఉన్నాయి. వాటిలో ఐదు నీలం, మిగతావి పచ్చ రంగులో ఉన్నాయి. శిరీష పుష్పానికి రెండు వైపులా ఘీంకరించే ఏనుగు రూపాలు ఉన్నాయి. విజయ్ మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు మన కోసం మనం శ్రమించాం.. ఇకపై తమిళనాడు, తమిళుల ఉన్నతి కోసం సమష్టిగా శ్రమిద్దాం' అని పిలుపునిచ్చారు. 2026 లో జరిగే రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని విజయ్ వెల్లడించారు.

# మగధ్ ఎక్స్ ప్రెస్‌కు తప్పిన ప్రమాదం రెండుగా విడిపోయిన రైలు!




**విశ్వంభర బక్సర్:** బిహార్ లోని బక్సర్ సమీపంలో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. దిల్లీ నుంచి ఇస్లాంపుర్ వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఎక్స్ప్రెస్ రైలు ట్వినిగంజ్– రఘునాథ్పుర్ రైల్వే స్టేషన్ల మధ్య రెండు భాగాలుగా విడిపోవడం తీవ్ర కలకలం రేపింది. దీంతో ప్రయాణికులంతా భయాందోళనకు గురయ్యారు. ఆదివారం ఉదయం 11.08గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుందని.. ఎవరికీ గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. ఆ సమయంలో వెనుక నుంచి ఎలాంటి రైళ్లు రాకపోవడంతో పెను ప్రమాదమే తప్పినట్లయింది.ఈ ఘటనపై తూర్పు మధ్య రైల్వే సీపీఆర్వో మాట్లాడుతూ.. "దిల్లీ నుంచి ఇస్లాంపూర్ వెళ్లే మగధ్ ఎక్స్ప్రెస్ (20802) రైలు కోచ్ల మధ్య కప్లింగ్ విడిపోయింది. ఈ ఎక్స్ప్రెస్ రైలు ట్వినిగంజ్ దాటిన తర్వాత ఎస్ 6, ఎస్ 7 బోగీల మధ్య కప్లింగ్ తెగిపోవడంతో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న రెస్క్యూ, సాంకేతిక బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతులు చేశాయి. ఈ మధ్యాహ్నం 2.25గంటలకు రైలుకు మరమ్మతులు పూర్తవ్వడంతో రైలు బయల్దేరింది. ఆ తర్వాత ఈ మార్గంలో మిగతా రైళ్లనూ అనుమతించాం. ఈ ప్రమాదంతో దాదాపు మూడు గంటలకు పైగా రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాదానికి అసలు కారణాలు తెలుసుకొనేందుకు దర్యాప్తును ఆదేశించాం' అని తెలిపారు.

### రైల్వే స్టేషన్లో చెలరేగిన మంటలు..

ఇదిలా ఉండగా.. పశ్చిమబెంగాల్లో లోని దక్షిణ 24 పరగాణాల జిల్లాలోని ఘుతియారీ షరీఫ్ రైల్వే స్టేషన్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం 10.30గంటల సమయంలో ఒకటో నంబర్ ప్లాట్ఫాంపైన ఓ దుకాణంలో మంటలు చెలరేగి.. ఇతర స్టాళ్లకు వ్యాపించాయి. ప్లాట్ఫాంలపై రైళ్ల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు.

# యూట్యూబ్లో చూస్తూ ఆపరేషన్.. బాలుడి మృతి..!



**విశ్వంభర పాట్నా:** దేశంలో నకిలీ వైద్యుల బెడద పెరిగిపోతోంది. వీరి కారణంగా పలువురు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలూ చోటుచేసుకుంటున్నాయి. తాజాగా సరైన విద్యార్హతలు లేని ఓ నకిలీ వైద్యుడు యూట్యూబ్ చూస్తూ బాలుడికి శస్త్రచికిత్స చేసిన ఘటన బిహార్ లో చోటు చేసు కొంది. ఈ ఘటనలో బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సరన్లో నివాసముంటున్న ఓ బాలుడు అనారోగ్యంతో పలుమార్లు వాంతులు చేసుకున్నాడు. ఆందోళన చెందిన తల్లిదండ్రులు అతడిని సమీపంలోని గణపతి ఆస్పత్రికి తరలించారు. కాసేపటికి వాంతులు తగ్గిపోయాయి. ఈ క్రమంలోనే అక్కడున్న నకిలీ వైద్యుడు బాలుడి పిత్తాశయంలో రాళ్లు ఉన్నాయని.. వాటిని తొలగించేందుకు ఆపరేషన్ తప్పనిసరంటూ చెప్పాడు. అందుకు కుటుంబసభ్యులను బలవంతంగా ఒప్పించాడు.అయితే.. యూట్యూబ్లో వీడియోలు చూస్తూ బాలుడికి ఆపరేషన్ చేశాడు. కాసేపటికే అతడి పరిస్థితి విషమించింది. కంగారు పడిన ఆ నకిలీ వైద్యుడు మెరుగైన చికిత్స కోసం అతడిని పెద్దాస్పత్రికి అంబులెన్స్లో తరలించాడు. బాలుడు మార్గ మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో మృతదేహాన్ని అక్కడే వదిలేసి నకిలీ డాక్టర్ సహా సిబ్బంది పరారయ్యారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుల కోసం గాలింపు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు."మా మనవడికి పలుమార్లు వాంతులు కావడంతో ఆస్పత్రికి తీసుకెళ్లాం. కాస్త కుదుటపడిన తర్వాత ఇంటికి తీసుకెళ్తుండగా.. ఆ వైద్యుడు ఆపరేషన్ చేయాల్సిందేనని పట్టుబట్టాడు. యూట్యూబ్ చూస్తూ సర్జరీ చేయడాన్ని మేం గమనించాం. అతడి విద్యార్హతలు తెలుసుకోకుండా.ఆస్పత్రిలో చేర్పించాం" అంటూ బాలుడి తాతయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

# హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిని ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో ఏసీబీ డీజీగా కొనసాగుతున్న సీవీ ఆనంద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సీవీ ఆనంద్‌కు హైదరాబాద్‌పై పూర్తి పట్టుంది. ఈ క్రమంలో తిరిగి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమిస్తూ.. కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా బదిలీ చేసిందని పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి కుమ్రం భీం ఆసిఫాబాద్ వెంకటేశ్ ధోత్రే



**విశ్వంభర,ఆసిఫాబాద్:** పండుగలను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో సంతోషంగా నిర్వహించుకోవాలని ప్రజలకు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. ఆదివారం ఆసిఫాబాద్ మండలంలో గొడెల్లివాగు వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, విద్యుత్ శాఖ ఏఈ. సదాశివ్, ఎస్ఐ రాజేశ్వర్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి, మిలాద్-ఉన్-నబి పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక నవరాత్రుల అనంతరం నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రాంతానికి వచ్చే వాహనాలు వచ్చేందుకు వీలుగా చెట్ల పొదలు తొలగించాలని, రోడ్లపై గుంతలను పూడ్చాలని నిమజ్జన ప్రాంతంలో క్రేన్ అందుబాటులో ఉంచాలని, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద నిబంధనలను కచ్చితంగా పాటించాలని, సంబంధిత శాఖల సమన్వయంతో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుధ్యం, విద్యుత్, మున్సిపల్, మండల ప్రజా పరిషత్ సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలిపారు. అనంతరం సమర్థ సాయి గణేశ్ మండలి వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు కింద కూర్చుని మాట్లాడుతుండగా పిడుగుపాటు ఏడుగురు మృతి.. పలువురికి గాయాలు

**విశ్వంభం ఛత్తీస్‌గఢ్: ఛత్తీస్‌గఢ్**లోని బలోదాబాజార్ భటపరా జిల్లాలో విషాదం నెలకొంది. మొహతారా గ్రామంలో పిడుగుపాటుకు గురై ఏడుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతదేహాలను అధికారులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం, గ్రామంలో పొలంలో పనులు చేస్తున్న సమయంలో ఉరుముల మెరుపులతో కూడిన వర్షం పడింది. ఆ సమయంలో కొంతమంది పొలం సమీపంలో ఉన్న చెట్టుకిందికి వచ్చి మాట్లాడుకుంటున్నారు. అకస్మాత్తుగా చెట్టుపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెంతారు. మృతులను సురేష్ సాహు, సంతోష్ సాహు, పప్పు సాహు, పోఖారం విశ్వకర్మ, థానేశ్వర్ సాహు, దేవదాస్, విజయ్ సాహులుగా అధికారులు గుర్తించారు. చేతన్ సాహు, బిందారం సాహు, బిసంభర్ సాహు గాయపడ్డారని చెప్పారు. మెరుగైన చికిత్స కోసం వారందరిని ఆస్పత్రికి తరలించినట్లు, చికిత్స కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

### వర్షాలపై హెచ్చరికలు జారీ చేసిన ఐఎండీ..

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్ కొనసాగుతోంది. కొరియా, కోర్బా, ధమ్తరి, గరియాబంద్, దంతేవాడ, సుక్మా, కాంకేర్, బీజాపుర్, నారాయణపుర్ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని, పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

### ప్రమాదంపై స్పందించిన సీఎం..

ప్రమాదంపై ఛత్తీస్‌గఢ్? ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. "మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని విష్ణు దేవ్ తెలిపారు.

# వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దు

## బ్రిజ్ భూషణ్‌కు బీజేపీ వార్నింగ్

విశ్వంభం చండీగఢ్: కాంగ్రెస్ పార్టీలో చేరిన ఒలింపిక్ రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ చీఫ్, బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌కు ఆ పార్టీ వార్నింగ్ ఇచ్చింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వారిపై ఎలాంటి ప్రకటనలు చేయవద్దని సూచించింది. బ్రిజ్ భూషణ్ సింగ్ తమను వేధించినట్లు మహిళా రెజ్లర్లు గత ఏడాది ఆరోపించారు. వారు చేపట్టిన నిరసనకు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా నేతృత్వం వహించారు. సెప్టెంబర్ 6న వారిద్దరూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. హర్యానా ఎన్నికల్లో పోటీ చేయనున్నారు.కాగా, వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఎన్నికల్లో పోటీ చేయడంపై బ్రిజ్ భూషణ్ స్పందించారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామని వారు అనుకుంటే పొరబడుతున్నట్లే. హర్యానాలోని ఏ అసెంబ్లీ స్థానంలోనైనా వారు పోటీ చేయవచ్చు. అయితే చిన్నస్థాయి బీజేపీ అభ్యర్థి వారిని ఓడిస్తారు' అని అన్నారు.మరోవైపు రెజ్లింగ్‌లో పేరు తెచ్చుకుని ప్రసిద్ధి చెందిన వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరిన తర్వాత కనుమరుగవుతారని బ్రిజ్ భూషణ్ విమర్శించారు. 'వారు (పునియా, ఫోగట్) పావులు. హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ హుడా, కాంగ్రెస్, కాంగ్రెస్ కుటుంబం వారిని పావుల్లా వాడుకుంటున్నారు. రెజ్లింగ్ ఫెడరేషన్‌పై పట్టు కోసం బీజేపీ, దాని భావజాలంపై దాడి చేసేందుకు ఇదంతా కుట్రపన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌తో కూడిన ఈ బృందం ఈ పనులు చేయిస్తున్నారు' అని ఆరోపించారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఆయనకు వార్నింగ్ ఇచ్చింది. వినేష్ ఫోగట్, బజరంగ్ పునియాపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని పేర్కొంది.





# నిబంధనలు ఉల్లంఘిస్తే డ్రైవింగ్ లైసెన్స్? రద్దు చేస్తాం : పొన్నం



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో మోటారు వాహన చట్టానికి విరుద్ధంగా తిరుగుతున్న 6,936 వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్‌లను రద్దు చేశామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. భవిష్యత్‌లో దీనిని మరింత కఠినతరం చేస్తామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాలు, సిగ్నల్ జంపింగ్ ఇతర సుప్రీం కోర్టు మార్గదర్శకాలు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ లైసెన్స్‌ల రద్దు ఇంకా కఠిన చర్యలు ఉంటాయన్నారు. లక్డీకపూల్?లోని సెంట్రల్ కోర్టు హెూటల్లో జరిగిన తెలంగాణ రవాణా శాఖ సాంకేతిక అధికారుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం కీలక వ్యాఖ్యలు చేశారు. పాశ్చాత్య దేశాల్లో అమెరికాలో డ్రైవింగ్ లైసెన్స్ రద్దుతో పాటు ఇంకా కఠిన శిక్షలు ఉంటాయని, ఇక్కడ కూడా అటువంటి చట్టాలు తెచ్చి ప్రమాదాలను నివారించే విధంగా రవాణా శాఖ యావత్ సిబ్బంది తమ పని విధానంలో మార్పులు తెచ్చి పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ట్రాఫిక్ రూల్స్, నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు అవుతుందనే భయం పౌరుల్లో రావడానికి రోడ్ సేఫ్టీ, యునిసెఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పక్షాన విద్యాశాఖ నుంచి పాఠశాలలో కూడా అవగాహన కల్పిస్తామన్నారు.

**కేంద్ర రవాణా చట్టానికి అనుబంధంగా మరికొన్ని సంస్కరణలు**

రవాణా శాఖ ఎన్?ఫోర్స్?మెంట్, ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రజలను రక్షించడానికి అవసరమైన విధి విధానాలపై టెక్నికల్ ఆఫీసర్స్ సమావేశాల్లో కూడా దిశానిర్దేశం చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని, ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టంచేశారు. ప్రజల ప్రాణాలను రక్షించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్రంలో వాహన చట్టాన్ని 28 రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్న మంత్రి, ఇక్కడ కూడా విధిగా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర రవాణా చట్టానికి అనుబంధంగా మరికొన్ని సంస్కరణలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. పొల్యూషన్?పై కఠినంగా వ్యవహరించేలా చర్యలు ఉంటాయన్న పొన్నం, ఆటోమేటిక్ వాహన తనిఖీలు నిర్వహిస్తామన్నారు. రవాణాశాఖ ఉద్యోగుల్లో పదోన్నతులు, వృత్తి రీత్యా పెండింగ్‌లో ఉన్న అంశాలు తొలగిస్తామని హామీ ఇచ్చారు. వాహనాల ఫిట్‌నెస్‌పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు.

# పార్టీలో అవినీతిపరులకు అడ్డూ అదుపు లేదు

*మెడికో హత్యాచారంపై దీదీ అరకొర చర్యలు :టీఎంసీ నేత జవహర్ సిర్కార్*



**విశ్వంభర, కోల్‌కతా:** బెంగాల్?లోని ఆర్?జీ కర్ ఆసుపత్రి ఘటనపై ఇప్పటికే సీబీఐ విచారణ, సుప్రీం కోర్టు ఆగ్రహంతో అతలాకుతలం అవుతున్న మమత ప్రభుత్వానికి మరో దెబ్బ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ జవహర్ సిర్కార్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా రాసిన లేఖలో పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ వైఫల్యాన్ని లేఖలో ఎండగట్టారు. ఘటనపై చర్యలు తీసుకోవడాంలో మమత నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఆర్?జీ కర్ ఘటనకు నిరసనగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు జవహర్ సిర్కార్ లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మమతాకు రాసిన లేఖలో "పార్టీలో అస్మదీయులు, అవినీతి పరులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అవినీతిపై ప్రభుత్వానికి ఆందోళన లేకపోవడం, ఒక వర్గం నాయకులు మిగిలిన వారిని అణగదొక్కడం వంటి చర్యలతో నాకున్న భ్రమలు తొలగిపోయాయి. అవినీతి అధికారులు అందలం ఎక్కడం వంటి విషయాలను నేను అంగీకరించలేకపోతున్నాను. పార్టీలో ఉన్న ఇన్ని సంవత్సరాలలో ఈ స్థాయి ఆందోళన, ప్రభుత్వ విశ్వాస రాహిత్యాన్ని నేను ఎన్నడూ చూడలేదు.ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో భయంకర ఘటన జరిగిన తర్వాత ఓపిగ్గా నెలరోజులపాటు ఎదురు చూశాను. మీరు (మమతా బెనర్జీ) పాత శైలిలో నేరుగా రంగంలోకి దిగి జూనియర్ డాక్టర్ల సమస్యపై స్పందిస్తారని ఆశించాను. కానీ, అది జరగలేదు. ప్రభుత్వం ఇప్పుడు చాలా ఆలస్యంగా అరకొర చర్యలు తీసుకొంది. పార్లమెంట్‌లో బంగాల్ సమస్యలు ప్రస్తావించేందుకు మీరు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను ఇక ఎంపీగా కొనసాగలేను. అవినీతి, మతతత్వం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల్లో నియంతృత్వంపై పోరాడటంలో ఏమాత్రం రాజీలేదు" అని జవహర్ మమతకు రాసిన లేఖలో పేర్కొన్నారు.సందీప్ ఘోష్ విషయంలో మమత సర్కార్?పై విమర్శలు..ఆర్‌జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో వైద్యురాలి అత్యాచారం, హత్యపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ అవినీతి ఆరోపణల విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో ఆందోళనలు నెలకొన్నాయి. ఇప్పటికే అతడిని ఈడీ, సీబీఐ విచారిస్తున్నాయి. అతడి ఆస్తులపై దాడులు నిర్వహించాయి. వీటికి సంబంధించి అతడికి సుప్రీం కోర్టులో కూడా ఊరట లభించలేదు. రెసిడెంట్ డాక్టర్ హత్యాచారం ఘటన జరిగిన ప్రదేశంలో మరమ్మతులకు ఆదేశాలు జారీ చేసింది కూడా అతడేనని తేలింది. మరోకళాశాలలో పోస్టింగ్ ఇవ్వడంతో మమత ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలొచ్చాయి.

## వాడవాడలా కొలువైన గణనాథుడు



**విశ్వంభర, కాటారం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రములో వాడవాడలా గణపతిని నెలకొల్పారు. చౌకిదార్ చౌరస్తా గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పెండ్యాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు భక్తులకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటరమణ, చక్రధర్, సంతోష్, కడార్ల నాగరాజు , పూర్ణ చందర్, జగదీష్, రవిచందర్, అనిల్, కేదారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




**విశ్వంభర, నాగర్ కర్నూలు:** నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజిపేట మండలం, ఎదరపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వినాయకుని కాలనీవాసులు అందరూ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, కిరణ్ కుమార్, వెంకటపతి, దశరథం, రాజు, శివ, రాము, అజయ్, నిశాంత్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలి మంత్రి శ్రీధర్ బాబుకి ఎమ్మెల్యే మురళి నాయక్ వినతి



**విశ్వంభర, మహబూబాబాద్ :** ఇటీవలే కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయినటువంటి ప్రజలను ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబుతో అలాగే తుమ్మల నాగేశ్వరరావుతో సుదీర్ఘ చర్చలు నిర్వహించారు మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్. స్వచ్ఛంద సంస్థల ద్వారా మహబూబాబాద్ నియోజకవర్గానికి నిత్యవసర వరుకులను సరుకులను మహబూబాబాద్ శాసనసభ్యుడు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ,ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్యా మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి , ఎమ్మెల్యే గారి సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్ మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమాధవ పెద్దిరమేష్ చందర్ రెడ్డి, కోదండరాం రెడ్డి స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## ప్రజావాణి 11వ తేదీకి వాయిదా

**విశ్వంభర,ఆసిఫాబాద్:** రాష్ట్రస్థాయిలో మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం 10వ తేదీ నుంచి 11వ తేదీకి వాయిదా వేసినట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, 10వ తేదీన ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘంతో ముఖ్య సమావేశం ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని 10వ తేదీ నుంచి 11వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని తెలిపారు.

## 28 గ్రామాల రికార్డులు స్వాధీనం

**విశ్వంభర, మేడ్చల్:**మల్కాజిగిరి జిల్లాలోని 28 గ్రామ పంచాయతీలను ఇటీవలే విలీనం చేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో గ్రామ పంచాయతీల రికార్డులను జిల్లా అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ రాధికా గుప్తా ఆదేశాల మేరకు జిల్లా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉంది : కేసీఆర్

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమంలో ప్రజా కవి కాళోజీ స్ఫూర్తి ఇమిడి ఉందని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి ( సెప్టెంబర్ 9) సందర్భంగా వారి సేవలను కేసీఆర్ స్మరించుకున్నారు. ప్రజాపక్షం నిలిచి ధిక్కారమే జీవితంగా స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన మానవతావాది కాళోజీ అని కేసీఆర్ కొనియాడారు. పుట్టుక.. చావుల మధ్య బతుకంతా తెలంగాణ కోసమే అర్పించిన అక్షర తపస్వి కాళోజీ అని కీర్తించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తాను బయలుదేరిన నాడు నిండు మనసుతో కాళోజీ దీవించారని ఈ సందర్భంగా కేసీఆర్ గుర్తుచేసుకున్నారు.నూతన తెలంగాణ రాష్ట్రంలో కాళోజీ స్ఫూర్తి కొనసాగే దిశగా వారి జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవంగా నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని కేసీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ భాష, సాహిత్యాలలో విశేషంగా కృషి చేసిన వారికి కాళోజీ పురస్కారాన్ని ఏర్పాటు చేసుకొని సాహితీవేత్తలను గౌరవించుకున్నామని అన్నారు. రాష్ట్ర వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టుకున్నామని, వరంగల్లో కాళోజీ కళా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళోజీ కవి, ఆలోచనలు అన్నివేళలా ఆదర్శమని పేర్కొన్నారు.

# ప్రాణాలు పణంగా పెట్టి

## రైలు ప్రమాదాన్ని తప్పించిన ట్రాక్‌మ్యాన్




**విశ్వంభర కొంకణ్:** విధి నిర్వహణలో భాగంగా ఓ ట్రాక్‌మ్యాన్ చూపిన తెగువ, సమయస్ఫూర్తి పెద్ద రైలు ప్రమాదాన్ని తప్పించింది. రైలు పట్టాలపై వెల్డింగ్ లోపాన్ని గుర్తించిన అతను, అదే మార్గంలో వస్తున్న ఓ ఎక్స్‌ప్రెస్‌ను ఆపేందుకు పట్టాల వెంట 5 నిమిషాల్లో అర కిలోమీటరు మేర పరుగులు తీశారు. చివరికి రైలును ఆపి వందలాది మంది ప్రాణాలను కాపాడారు.

**ఇదీ జరిగింది.:** అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మహాదేవ అనే ట్రాక్‌మ్యాన్ కొంకణ్ రైల్వే డివిజన్‌లో పనిచేస్తున్నారు. ఆయన తన విధుల్లో భాగంగా కొంకణ్ రైల్వే డివిజన్‌లోని కుమ్టా, హెూన్నావర్ స్టేషన్‌ల మధ్య తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే తెల్లవారు జామున 4.50 గంటల సమయంలో ఓ చోట పట్టాల జాయింట్ వద్ద వెల్డింగ్ అసంపూర్తిగా ఉన్నట్లు గుర్తించారు. అప్పటికే ఆ మార్గంలో తిరువనంతపురం – దిల్లీ రాజధాని ఎక్స్‌ప్రెస్ వస్తోంది. దీనితో వెంటనే అప్రమత్తమైన అతను కుమ్టా స్టేషన్‌కు సమాచారం అందించారు.

**రియల్ హీరో:** అయితే అప్పటికే రైలు ఆ స్టేషన్‌ను దాటి వెళ్లిపోయింది. దీనితో మహాదేవ నేరుగా లోకో పైలట్‌ను సంప్రదించేందుకు యత్నించారు. కానీ ఆ ప్రయత్నం కూడా విఫలమైంది. పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన మహాదేవ ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా పట్టాల వెంట రైలుకు ఎదురుగా పరుగు తీశారు. రైలును ఆపేందుకు కేవలం ఐదు నిమిషాల్లోనే అర కిలోమీటర్ మేర పరిగెత్తారు. లోకోపైలట్?కు సిగ్నల్ అందించి, సకాలంలో రైలును నిలిపివేయించారు. ఫలితంగా ఘోర రైలు ప్రమాదం తప్పింది. ఈ విధంగా ఒక సాధారణ ట్రాక్‌మ్యాన్ హీరోగా మారి వందలాది మంది ప్రాణాలు కాపాడారు. చివరికి వెల్డింగ్ పనులు పూర్తయిన తరువాత రైలు తిరిగి గమ్యస్థానానికి బయలుదేరింది. వందలాది ప్రయాణికుల భద్రత కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన మహాదేవను ఉన్నతాధికారులు ఒక రియల్ హీరోగా కొనియాడారు. అతడిని సత్కరించి రూ.15 వేల నగదునులబహుమతినిఅందించారు.ప్రయాణికులందరూమహాదేవ్?పైప్రశంసలవర్షం కురిపించారు.

## త్వరలో గల్ఫ్ ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం



**విశ్వంభర, హైదరాబాద్:** గల్ఫ్ సంక్షేమ బోర్డు, ఎన్నారై పాలసీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని టీపీసీసీ ఎన్నారై సెల్ ప్రతినిధి బృందం ఆదివారం సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో గల్ఫ్ ప్రభావిత ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 17 లోగా గల్ఫ్ సంక్షేమంపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జి పి. వినయ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, గల్ఫ్ జెఏసి నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు యానాల లింగారెడ్డికి ఘన నివాళి




**విశ్వంభర,రామన్నపేట:** తెలంగాణ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి అకాల మరణాన్ని చింతిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె చాంద్ పాషా, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకులు డాక్టర్ నకిరెకంటి అశోక్ కుమార్, ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య, బోగారం మాజీ ఉపసర్పంచ్ ఎండి ఇమామ్, నక్క శంకర్, పాండురంగ చారి, మోటె రమేష్, ఉద్యమ నాయకులు రెబ్బాస్ రాములు, రేపాక లింగస్వామి, రామన్నపేట మాజీ ఉపసర్పంచ్ సిపిఐ నాయకులు గంగాపురం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొలి పూజలు అందుకున్న గల్లీ బాయ్స్ యూత్ గణనాథుడు



**విశ్వంభర,రామన్నపేట:** రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా, గ్రామంలోని ఎస్.సి కమ్యూనిటీ హాల్ దగ్గర గల్లీ బాయ్స్ యూత్ గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరుడికి తొలి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విగ్రహ దాత ముత్యాల పెద్ద సాయిలు, రాములమ్మ, చాడ వెంకటేష్, శోభ కుటుంబం తొలి పూజ కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు.

# కాంగ్రెస్‌లో చేరిన హర్యానా బీజేపీ ఉపాధ్యక్షుడు జీఎల్ శర్మ



**విశ్వంభరచండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. హర్యానా బీజేపీ ఉపాధ్యక్షుడు జీఎల్ శర్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 250 మంది నేతలు, కార్యకర్తలతో కలిసి ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఓ ప్రకటన విడుదల చేసింది. జీఎల్ శర్మ తమ పార్టీలో చేరడాన్ని కాంగ్రెస్ నేతలు స్వాగతించారు.హర్యానా డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పనిచేసిన శర్మ తమ పార్టీలో చేరడంపై మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత భూపిందర్ సింగ్ హుడా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలను కాపాడేది కాంగ్రెస్ ఒక్కటేన ని చెప్పారు. కాంగ్రెస్ ఒక్కటే ఉపాధి కల్పన, అభివృద్ధి, క్రీడలు, పెట్టుబడులు తదితర అంశాల్లో రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేందుకు అందరం కలిసికట్టుగా పనిచేస్తామని భూపిందర్ సింగ్ హుడా పేర్కొన్నారు. జీఎల్ శర్మతోపాటు కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో ప్రముఖంగా గురుగ్రామ్ జిల్లా బీజేపీ కార్యదర్శి మహేశ్ వశిష్ఠ, రోహ్‌తక్ లోక్‌సభ ఐటీ సెల్ హెడ్ ప్రవీణ్ ముద్గిల్, బీసీ ప్రసాద్ గౌర్(లీగల్ సెల్), ప్రజాపతి సమాజ్ గురుగ్రామ్ ప్రెసిడెంట్ బస్తీరాం తదితరులు ఉన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్ తమ అభ్యర్థుల తొలి జాబితాను ఇప్పటికే విడుదల చేసింది. 31 మందితో తొలి జాబితాను కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ శుక్రవారం విడుదల చేశారు. ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫోగట్‌ను జులానా అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దింపారు.కాగా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వినేశ్ ఫోగట్‌తో పాటు బజరంగ్ పునియా కూడా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తారని ప్రచారం సాగింది. కానీ, ఇప్పుడు విడుదల చేసిన జాబితాలో బజరంగ్ పేరు లేకపోవడం గమనార్హం. అలానే కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సీఎం భూపేంద్ర సింగ్ హుడా ఘర్హి అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయనున్నట్లు కాంగ్రెస్ వెల్లడించింది. సురేందర్ పన్వార్‌కు సోనిపట్ నుంచి, జగ్‌బీర్ సింగ్ మాలిక్‌కు గోహానా నుంచి, భరత్ భూషణ్ బత్రాకు రోహ్‌తక్ నుంచి టికెట్ ఇచ్చారు. హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్ భాన్ హొడల్ స్థానం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. లాడ్వాలో కాంగ్రెస్ అభ్యర్థి మేవా సింగ్.. హర్యానా ముఖ్యమంత్రి, బీజేపీ నేత నయాబ్ సైనీతో తలపడనున్నారు.

## రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోంది
## కాంగ్రెస్ ప్రభుత్వంపై బాల్క సుమన్ ఫైర్



**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రా పేరుతో రాష్ట్రంలో హైడ్రామా నడుస్తోందని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఆరోపించారు. అన్యాయంగా పేదల ఇళ్లను కూలుస్తున్నారని విమర్శించారు. హైడ్రా చర్యలతో పేదలు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలపై కక్షకట్టినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం మీడియా సమా వేశంలో బాల్క సుమన్ మాట్లాడారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మంలో మున్నేరు వరద బాధితులను అడ్డుకున్నారని బాల్క సుమన గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తూ ఖమ్మం ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. వర్షాలపై వాతావరణ శాఖ ముందే హెచ్చరించినా రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఖమ్మంలో పర్యటిస్తే కాంగ్రెస్ పార్టీ దాడులకు పాల్పడిందన్నారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, వరద భాదితులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంటలు ఏ మేరకు నష్టపోయాయో అంచనా వేయాలన్నారు.

## రైలు కింద పడి ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆత్మహత్య

**విశ్వంభర, హైదరాబాద్ :** రైలు కింద పడి ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన ఘట్‌కేసర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..నర్సింహరాజు అనే ట్రాఫిక్ కానిస్టేబుల్ పీసీ 9782 (2009 బ్యాచ్) నగరంలోని ట్రాఫిక్ పీఎస్ గోపాలపురంలో పనిచేస్తున్నాడు. కాగా, నర్సింహరాజు ఘట్‌కేసర్‌లోని ఫోల్ నెంబర్ 216 వద్ద రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.సంఘటన స్థలంలో నర్సింహరాజు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. నర్సింహరాజు మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## పార్కుకు వచ్చే సందర్శకులకు
## ఇబ్బంది లేకుండా చూడాలి : సబితా ఇంద్రారెడ్డి



**విశ్వంభర, జల్పల్లి:** సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. ఆదివారం జల్‌పల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో గతంలో 59 లక్షల రూపాయలుతో అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను అభివృద్ధి చేశామన్నారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో జల్‌పల్లి అర్బన్ ఫారెస్ట్ పార్క్ ఏర్పాటు చేస్తే వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ వంటివి సరైన మెయింటెనెన్స్ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.అధికారులు తప్పకుండా ఎప్పటికప్పుడు దీన్ని మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే పార్క్‌కు వస్తున్న సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని సదుపాయా లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అక్కడున్న వాకింగ్ ట్రాక్ ఒక కిలోమీటర్ పొడువున కాలినడ కన నడుస్తూ వాకింగ్ ట్రాక్ పై నడిచే వాళ్లని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

## పేరుకేమో ప్రజా ప్రభుత్వం
## కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు: కేటీఆర్ ఫైర్



**విశ్వంభర, హైదరాబాద్:** హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పేరుకేమో ప్రజా ప్రభుత్వం కూల్చేదేమో నిరుపేదల ఇళ్లు అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా స్పందించిన కేటీఆర్ ఓ వీడియోను షేర్ చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న హైడ్రా అధికారులు కూల్చివేశారు. సున్నం చెరువు వద్ద పేదల ఇల్లు కూలగొట్టి సామాను బయటపడేయడంతో వర్షంలో తడుస్తూ రేకులు అడ్డం పెట్టుకుని నిరుపేదల తలదాచుకున్నారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించిన వీడియోను కేటీఆర్ తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టుపక్కల 40 వేల డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించిందని కేటీఆర్ గుర్తుచేశారు. ఆ ఇళ్లను వెంటనే పేదలకు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని విజ్ఞప్తి చేశారు. అప్పుడు ఇలాంటి హృదయ విదారక ఘటనలను చూసే పరిస్థితి రాదని అన్నారు. మానవ పునరావాస విధానాలతో బయటకు రావాలని.. ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు.

## సురేందర్ రెడ్డిది ఆత్మహత్య కాదు
## కాంగ్రెస్ ప్రభుత్వ హత్య : హరీశ్ రావు



**విశ్వంభర, హైదరాబాద్:** మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకున్న సురేందర్ రెడ్డిది ఆత్మహత్య కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించిన అంశంపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశం కొంత బాధతో దుఖంతో పెడుతున్న ప్రెస్ కాన్ఫరెన్స్. రైతు రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం చేస్తున్న వంచన, దుర్మార్గ పద్ధతులపై, అన్నదాతల పట్ల ఆవేదనతో మాట్లాడుతున్నాను. నిన్న రైతు సురేందర్ రెడ్డి రుణమాఫీ జరగలేదని ఆత్మహత్య చేసుకున్నారు. మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు చెట్టుకు ఉరేసుకున్నాడు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రైతుల పాలిట యమపాశంగా మారింది. దానికి సాక్ష్యం సురేంద్ రెడ్డి ఆత్మహత్య. ఆయన తన సూసైడ్ నోట్‌లో స్పష్టంగా రాశారు. బ్యాంక్ పాస్ బుక్ మీదనే సూసైడ్ నోట్ రాశారు. నా చావుకు కారణం క్రాప్ లోన్ మాఫీ కాకపోవడం. నా చావుకు కారణం క్రాప్ లోన్ చిచ్చు. సురేందర్ రెడ్డితో పాటు ఆయన తల్లి.. ఇద్దరు ఒకే రేషన్ కార్డులో ఉండడం వల్ల రుణమాఫీ కావడం లేదు. ఇద్దరికి క్రాప్ లోన్ ఉంది. రేషన్ కార్డు ఒకటే ఉండడంతో ఒక్కరికే రుణమాఫీ అవుతుందని అన్నారట బ్యాంక్ మేనేజర్. దాంతో తీవ్ర కలత చెంది సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని హరీశ్‌రావు తెలిపారు.సురేందర్ రెడ్డి తల్లి సుశీల పేరు మీద 2 ఎకరాల పాస్ బుక్ ఉంది. ఆమెకు రూ. 1,15,662 లోన్ ఉంది. సురేందర్ రెడ్డికి 4 ఎకరాలు.. ఆయన పాస్ బుక్ మీద రూ. 1,92,443 రుణం ఉంది. నాలుగు రోజుల క్రింత ఏపీజీవీబీ బ్యాంక్ వెళ్లి రుణమాఫీ ఎందుకు కాలేదని మేనేజర్‌ను అడిగారు. ఒకే రేషన్ కార్డు ఉండడంతో ఒక్కరికి రుణం మాఫీ అవుతుంది. ఇద్దరికి కలిపి 2 లక్షలు మాఫీ అవుతుంది. మిగతా రుణం చెల్లించాలని బ్యాంక్ మేనేజర్ అనిరుధ్ సురేందర్ రెడ్డికి చెప్పారట. దాంతో మానసికంగా కలత చెందిన సురేందర్ లక్షా 10 వేలు కట్టాలని కుటుంబ సభ్యులకు చెప్పి బాధపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. చివరకు మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు చెట్టుకు ఉరేసుకుని చనిపోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.ఈ సూసైడ్ నోట్ సాక్షిగా రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. పంద్రాగస్టు నాడు రుణమాఫీ అయిపోయిందని చెప్పావు..? అయిపోతే సురేందర్ రెడ్డి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు. మీరే చెప్పారు కదా రేషన్ కార్డుతో లింక్ లేదని. రుణమాఫీ గైడ్ లైన్స్ వచ్చిన రోజే అసెంబ్లీలో ప్రెస్ మీట్ పెడితే.. రేషన్ కార్డుతో లింక్ లేదని కొద్ది గంటలకు చెప్పారు. కానీ లింక్ ఉన్నది.. కాబట్టే బ్యాంక్ మేనేజర్లు రేషన్ కార్డు ప్రకారం రుణమాఫీ చేశారు. అందుకే సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేదని స్పష్టమవుతుంది. రుణమాఫీ లబ్దిదారులను ఆంక్షల పేరుతో వేధిస్తున్నవ్. నీవు పన్నిన పన్నాగం రైతుల మెడకు ఉరి తాడైంది. రాజకీయంగా బ్లఫ్ చేద్దామనుకున్నావ్.. నీ బ్లఫ్‌కు మూల్యం సురేందర్ రెడ్డి మరణం. సురేందర్ రెడ్డి నోట్‌లో ప్రతి అక్షరం నీ దురాగాతన్ని, నీ రాజకీయ దివాళకోరుతనాన్ని, నీ నగ్న స్వరూపాన్ని ఇవాళ బజారులో నిలబెట్టిందని చెప్పక తప్పదు. ఈ సూసైడ్ నోట్ నీ దుష్ట పాలన మీద తెలంగాణ రైతులు రాసిన పంచనామా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటంతో బీజేపీకి సంబంధం లేదు

*చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు అద్దుతున్నారు*

*వాస్తవిక గాథ నేటి యువతరానికి తెలియాల్సి ఉంది*

*మోసపూరితమైన కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి*

*సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి*



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గది. కానీ, నేడు ఈ చరిత్రకు సంబంధంలేని మతోన్మాద శక్తులు వాస్తవికతను వక్రీకరిస్తూ హిందు, ముస్లిం పోరాటంగా చిత్రీకరిస్తున్నారు. మత చాందసవాదులు కుట్రలను వక్రీకరణను తిప్పికొడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని వాస్తవికత చరిత్రను ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి తెలంగాణను లౌకిక ప్రజాస్వామ్యం వైపు నడిపించాలని సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నాలుగు భాష లు ముద్రించి ప్రచురించిన బుక్లెట్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ సాయుధ పోరా ట సేనాని కామ్రేడ్ రావి నారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రజాపీడకులైన దొరలు, దేశముఖ్ లకు మధ్య జరిగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగు అద్దుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాథ నేటి యువతరానికి తెలియాల్సి ఉంది. వేల ఎకరాల భూములు ఆక్రమణకు గురయ్యాయి. మహిళలపై అఘాయిత్యాలు జరిగేవి మాట వినకపోతే క్రూరమైన శిక్షలు విధించేవారు. ఈ కష్టాల కడలి నుంచి బయటపడాలని ఆలోచిస్తున్న క్రమంలో ఆంధ్రమహాసభ ఉద్యమం ప్రారంభ మైందన్నారు. కమ్యూనిస్టు పార్టీ గ్రామాల్లో ప్రజలను సంఘటితం చేసి, భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని నిర్మించింది. రైతుల పంటలను భూస్వాములు లాక్కుంటున్న తరుణంలో ప్రజలు తిరగబడ్డారు. చేతికి దొరికిన ఆయుధంతో దొరల గూండాలను తరిమికొట్టారు. అనంతరం 1947 సెప్టెంబర్ 11న కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ప్రజలు బందూకులు చేతబట్టి దొరలను గడగడలాడించారు. ఇలాంటి మహత్తరమైన సాయుధ పోరాట చరిత్రను అభాసుపాలు చేసి వక్రీకరించడం ద్వారా రాజకీయ లబ్ధిని పొందాలని బీజేపీ చూస్తున్నదని మండిపడ్డారు. బీజేపీ మోసపూరితమైన కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి. సెప్టెంబర్ 11-17 మధ్య తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుందామన్నారు.

## వ్యవసాయంలో మోదీ ప్రభుత్వం కొత్త ఒరవడి..!!



**విశ్వంభర ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం.. తాను అనుసరిస్తోన్న వ్యవసాయ విధానాలతో తరచూ వార్తల్లో నిలుస్తోంది. 2020లో మూడు వ్యవసాయ చట్టాలను ప్రవేశపెట్టడం ద్వారా వివాదాలను ఎదుర్కొంది. ప్రత్యేకించి- పంజాబ్, హర్యానాల్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. కేంద్ర ప్రభుత్వాన్ని రైతు వ్యతిరేకిగా చిత్రీకరించడానికి ప్రయత్నాలు జరిగాయి అప్పట్లో. వ్యవసాయ రంగాన్ని పణంగా పెట్టి కార్పొరేట్ ప్రయోజనాలకు కేంద్రం పూనుకుంటోందంటూ విమర్శించారు. రైతుల జీవితాలు, వారికి మరింత మెరుగైన జీవనోపాధిని కల్పించే లక్ష్యంతో ఏడు ప్రధాన పథకాలను ఇటీవలే ఆమోదించింది కేంద్రం. దీన్ని బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం అర్థరహితమని, రైతు వ్యతిరేకి అనే ముద్ర వేయడంలో అసంబద్ధమని విశ్లేషకులు అంచనా వేస్తోన్నారు. రైతుల పట్ల కేంద్రం ఎంత శ్రద్ధ చూపుతోందో కొత్తగా ఆమోదించిన ఏడు పథకాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ చట్టాల వివాదం అనేది ఓ తప్పుడు సమాచారం లేదా కేంద్రంపై అపవాదును మోపడానికేనేది సుస్పష్టమౌతోంది. వ్యవసాయ రంగాన్ని సరళీకృతం చేయడానికి రూపొందించిన మూడు వ్యవసాయ చట్టాలు- రైతుల సాధికారత సాధించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక చర్యలుగా మొదట్లో చిత్రీకరించారు. రైతులు తమ ఉత్పత్తులను ఏపీఎంసీ మార్కెట్ల వెలుపల విక్రయించడానికి అనుమతించడం, కాంట్రాక్ట్ వ్యవసాయాన్ని ప్రారంభించడం, వస్తువులపై స్టాక్ హోల్డింగ్ పరిమితులను తొలగించడం వంటివి అమలు చేయాలని ఈ చట్టాల ప్రధాన ఉద్దేశం.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని అడ్డుకున్న మహిళలు



**విశ్వంభర,తిరుమలాయపాలెం:** వరదల్లో చిక్కుకొని నిరాశ్రయులుగా మారిన తమను పట్టించుకున్న వారే లేరంటూ కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డిని వరద బాధితులు నిలదీశారు. ఆదివారం ఖమ్మం నగరంలో పర్యటించిన కేంద్రమంత్రి ఎదుట ధంసలాపురం ప్రాంతానికి చెందిన వరద బాధిత మహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ధంసలాపురం ప్రాంతంలో వరద ఇండ్లల్లోకి చేరడంతో తాము దిక్కులేని వారమయ్యామని, సర్వం కోల్పోయామని మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.. తమకు న్యాయం చేయాలని నిలదీశారు. మహిళలు ఒక్కసారిగా కిషన్‌రెడ్డిని అడ్డుకొని తమ గోడు వినాలంటూ ప్రాథేయపడ్డారు.తాగునీటికి సైతం ఇబ్బంది పడుతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. వర్షం సృష్టించిన బీభత్సం వల్ల ఖమ్మానికి జరిగిన నష్టం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా చూశానని కేంద్రం తగిన రీతిలో ఆదుకుంటుందని భరోసానిచ్చారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వరద బారిన పడిన బాధితులకు అన్నిరకాలుగా సహాయం చేస్తామని, అధైర్యపడొద్దని హామీ ఇచ్చారు. విలపించిన తండావాసులు ఆకేరు ఉప్పొంగడంతో ఇండ్లు మునిగి, పంటలు కొట్టుకుపోయి సర్వం కోల్పోయాం.. ఎలా బతకాలో అర్థం కావడం లేదు.. మమ్ములను మీరే కాపాడాలె సారూ' అంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని వరద బాధితులు వేడుకున్నారు. వరద విషాదాన్ని వివరిస్తూ దండం పెట్టి బోరున విలపించారు.

## 15 రోజుల క్రితమే ఎంగేజ్‌మెంట్
## ఇంతలోనే బీఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య



**విశ్వంభర, పెద్దపల్లి:** గుజరాత్‌లోని గాంధీనగర్‌లో పెద్దపల్లి జిల్లాకు చెందిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ బల్ల గంగా భవానీ(26) ఆత్మహత్య చేసుకుంది. డ్యూటీలో నుంచి మధ్యలోనే వెళ్లిపోయిన ఆమె.. తన క్వార్టర్స్‌లోనే ఉరేసుకుంది. 15 రోజుల క్రితమే నిశ్చితార్థం అయిన గంగాభవానీ బలవన్మరణానికి పాల్పడటంతో ఆమె కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.గంగా భవానీ ఈ నెల 7వ తేదీన హెడ్ క్వార్టర్స్‌లో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు సెంట్రింగ్ డ్యూటీ చేసి తన క్వార్టర్స్‌లోకి వెళ్లింది. రాత్రి 9 గంటలు అయినా గంగాభవానీ డ్యూటీకి రాకపోవడంతో అధికారులు ఆమె క్వార్టర్ దగ్గరకు వెళ్లారు. తలుపు గడియపెట్టి ఉండటంతో దంతివాడ పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి తలుపులను తొలగించారు. దీంతో కిటికీ ఇనుప గ్రిల్స్‌కు ఉరేసుకుని ఉండటం గమనించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కాగా, ఆదివారం సాయంత్రం గంగా భవానీ మృతదేహం ఎన్టీపీసీకి చేరుకోవడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా, గంగాభవానీకి ఇటీవలే వివాహం కుదిరింది. ఆగస్టు 22వ తేదీన ఎంగేజ్‌మెంట్ కూడా అయ్యింది. డిసెంబర్ 5వ తేదీన పెళ్లి నిశ్చయమైంది. నిశ్చితార్థం కోసం సెలవులకు వచ్చిన గంగా భవానీ ఈ నెల 1వ తేదీనే గుజరాత్‌కు వెళ్లి విధులకు హాజరైంది. ఇంతలోనే గంగాభవానీ ఇంతటి అఘాయిత్యానికి ఒడిగట్టడంతో ఆమె కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

## ముగ్గురు యువకుల లైంగిక దాడి గర్భం దాల్చిన బాలిక

**విశ్వంభర, సిద్ధిపేట:** సిద్దిపేట జిల్లా దుబ్బాకలో దారుణం చోటు చేసుకుంది. ఓ మైనర్ బాలికపై ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత బాలిక గర్భం దాల్చడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో నిందితులపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో సిద్దిపేట ఏసీపీ మధు వెల్లడించారు.దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఓ బాలిక తొమ్మిదో తరగతి చదువుతుంది. బాలికకు మాయమాటలు చెప్పి దుబ్బాక మండలానికి చెందిన ఒక యువకుడు, అక్బర్‌పేట-భూంపల్లి మండలానికి చెందిన ఇద్దరు యువకులు దగ్గరయ్యారు. ఈ క్రమంలోనే మూడు నెలల కిందట బాలిక తల్లి ఇంట్లో లేని సమయంలో ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఇటీవల బాలిక అనారోగ్యానికి గురైంది. దీంతో బాలికను ఆమె తల్లి సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించగా.. బాలిక గర్భవతి అని తేలింది. దీంతో బాలికను నిలదీయడంతో జరిగిన విషయాన్ని తల్లికి వెల్లడించింది. ముగ్గురు నిందితులపై బాలిక తల్లి దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో ముగ్గురు యువకులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఏసీపీ మధు తెలిపారు. బాలికలు, మహిళలకు మాయమాటలు చెప్పి అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చైనాపై భారత్ జయభేరి

### ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా బోణీ



**విశ్వంభర (క్రీడా విభాగం):** పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యంతో చరిత్ర సృష్టించిన భారత పురుషుల హాకీ జట్టు మరో టైటిల్ వేటను విజయంతో మొదలెట్టింది. ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా బోణీ కొట్టింది. విశ్వ క్రీడల తర్వాత ఆడుతున్న తొలి టోర్నీలో పంజా విసిరింది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ 30తో చైనాను చిత్తుగా ఓడించింది.ఒలింపిక్ విజేతగా ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో అడుగుపెట్టిన భారత జట్టు తొలి మ్యాచ్‌లోనే గర్జించింది. ఆదివారం చైనాతో జరిగిన మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు అద్భుతంగా ఆడారు. ఆట ఆరంభంలో చైనా ఆటగాళ్లు కౌంటర్ అటాక్‌తో భయపెట్టారు. కానీ, భారత డిఫెన్స్ వాళ్లను సమర్థంగా అడ్డుకుంది. అభిషేక్ సింగ్ 5వ నిమిషంలోనే గోల్ కొట్టి ఆధిక్యాన్ని 10కు పెంచాడు.

# శతక్కొట్టిన ఉపాసన

### తొలి సీజన్ విజేతగా నార్త్ ఢిల్లీ స్ట్రయికర్స్



**విశ్వంభర (క్రీడా విభాగం):** మహిళల ఢిల్లీ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్‌లో నార్త్ ఢిల్లీ స్ట్రయికర్స్ చాంపియన్‌గా అవతరించింది. ఉపాసన యాదవ్(114) శతకంతో గర్జించగా నార్త్ ఢిల్లీ జట్టు సగర్వంగా ట్రోఫీని ముద్దాడింది. ఆదివారం ఉత్కంఠ రేపిన ఫైనల్లో ఉపాసన ధాటికి సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. అనంతరం భారీ ఛేదనలో సౌత్ ఢిల్లీ బ్యాటర్ తనీషా సింగ్(72) చివరిదాకా పోరాడింది. కానీ, చివరకు నార్త్ ఢిల్లీ 10 పరుగుల తేడాతో గెలుపొంది టైటిల్ కొల్లగొట్టింది.మహిళల ఢిల్లీ ప్రీమియర్ లీగ్ ఫైనల్లో ఉపాసన యాదవ్(114 67 బంతుల్లో 18 ఫోర్లు, 3 సిక్సర్లు) చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్ బౌలర్లను ఉతికారేస్తూ సెంచరీతో మెరిసింది. ఆరంభ సీజన్‌లో తొలి శతకం నమోదు చేసిన ఉపాసన జట్టుకు కొండంత స్కోర్ అందించింది. ఆమె విజృంభణతో నార్త్ ఢిల్లీ స్ట్రయికర్స్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది.

### జో రూట్‌కు పెద్ద అభిమానిని : కేన్ విలియమ్సన్



**విశ్వంభర (క్రీడా విభాగం):** ఇటీవల అద్భుత ప్రదర్శన చేస్తున్న ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ కు తాను పెద్ద అభిమానినని అన్నాడు న్యూజిలాండ్ స్టార్ ఆటగాడు కేన్ విలియమ్సన్. విరాట్ కోహ్లి, స్టీవ్ స్మిత్, జో రూట్లతో కలిపి తనను ప్రస్తుత ఫ్యాబులస్ (ఫ్యాబ్) క్రికెటర్లుగా పిలవడంపై విలియమ్సన్ స్పందించాడు.'రూట్ గొప్ప ప్రదర్శనలు చేయగల ఆటగాడు. అతడి ఆటకి నేను పెద్ద అభిమానిని. కొవిడ్ తర్వాత నుంచి రూట్ సుదీర్ఘ ఫార్మాట్లో గొప్ప నిలకడను ప్రదర్శించాడు. 47 టెస్టుల్లో 4567 పరుగులు సాధించి 922 రేటింగ్తో ఐసీసీ టెస్టు బ్యాటర్గా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ అసాధారణమైన బ్యాటింగ్ వల్లే అత్యుత్తమ ఆటగాడిగా నిలిచాడు. అంతేకాదు విరాట్, స్మిత్కి కూడా నేను పెద్ద అభిమానిని. వారు క్రికెట్ని అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లగలరు' అంటూ వారిపై ప్రశంసలు కురిపించాడు. గ్రేటర్ నోయిడాలో అఫ్ఘనిస్తాన్తో న్యూజిలాండ్ ఒక టెస్టు మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత, శ్రీలంక పర్యటనకు వెళ్లి రెండు టెస్టులు ఆడి, మూడు మ్యాచ్ల సిరీస్ కోసం తిరిగి భారత్కు చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో కివీస్కు అనేక సవాళ్లు ఎదురవుతాయని, వాటిని అధిగమించి మంచి ప్రదర్శన ఇస్తామని విలియమ్సన్ తెలిపాడు.

### ముషీర్, దయాల్ విజృంభణ..

# ఇండియా బీ సంచలన విజయం



**విశ్వంభర (క్రీడా విభాగం):** క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఓటమి అంచున నిలిచిన జట్టు అనూహ్యంగా గెలుపొందడం.. విజయం తథ్యమనుకున్న జట్టు దారుణ పరాభవం ఎదుర్కోవడం చాలా సందర్భాల్లో చూశాం. ఇప్పుడు భారత దేశవాళీ క్రికెట్‌లోనూ అద్భుతం జరిగింది. 'ఇండియా బీ' జట్టు సంచలన విజయం సాధించింది. దులీప్ ట్రోఫీలో 'ఇండియా ఏ'ను చిత్తుగా ఓడించింది. తొలుత ముషీర్ ఖాన్(181) సెంచరీతో కోలుకున్న ఇండియా బీ.. ఆ తర్వాత బౌలర్ల జోరుతో శుభ్‌మన్ గిల్ బృందానికి చెక్ పెట్టింది. భారీ ఛేదనలో ఇండియా ఏ స్టార్ కేఎల్ రాహుల్(57) హాఫ్ సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. పేసర్లు యశ్ దయాల్(3/50), ముకేశ్ కుమార్(2/50)లు విజృంభించగా.. ఇండియా ఏ జట్టు 76 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. సూపర్ సెంచరీతో మ్యాచ్‌ను మలుపుతిప్పిన ముషీర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

**ఆ ఇద్దరి రికార్డు భాగస్వామ్యం..**

దులీప్ ట్రోఫీలో స్టార్లతో కూడిన ఇండియా బీ జట్టు ఇండియా ఏకు షాకిచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా ఏను కట్టడి చేసిన ఇండియా ఏ.. అనంతరం 90/7తో ఆలౌట్ ప్రమాదంలో పడింది. అయితే.. మిడిలార్డర్ బ్యాటర్ ముషీర్ ఖాన్(181) అద్భుతంగా ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు.

నవ్‌దీప్ సైనీ(56)తో కలిసి 8వ వికెట్‌కు 205 పరుగుల భాగస్వామ్యంతో జట్టు స్కోర్ 300 దాటించాడు.అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో రిషభ్ పంత్(61), సర్ఫరాజ్ ఖాన్(46)లు చెలరేగినా ఆకాశ్ దీప్(5/56) దెబ్బకొట్టాడు. అతడి ధాటికి ఇండియా బీ 184 పరుగులకే కుప్పకూలింది. సూపర్ బౌలింగ్‌తో ఇండియా ఏను పోటీలోకి తెచ్చాడు. కానీ.. ఛేదనలో కీలక ఆటగాళ్లు మరోసారి చేతులెత్తేశారు. అయితే.. కేఎల్ రాహుల్(57), ఆకాశ్ దీప్(43)లు పోరాడినా కూడా ఇండియా ఏకు ఓటమి తప్పించలేకపోయారు.

### పారాలింపిక్స్‌లో

# భారత క్రీడాకారుల కొత్త చరిత్ర



**18వ స్థానంలో భారత్**

**విశ్వంభర (క్రీడా విభాగం):** పారాలింపిక్స్‌లో భారత క్రీడాకారులు కొత్త చరిత్ర లిఖించారు. అసమాన పోరాటంతో పారా విశ్వ క్రీడల రికార్డులు తిరగరాశారు. ఈ క్రీడా పండుగ చరిత్రలోనే దేశానికి అత్యధిక పతకాలు అందించారు. దాంతో, భారత్ ఖాతాలో మునుపెన్నడూ లేని విధంగా 29 పతకాలు వచ్చి చేరాయి. పారిస్‌లో మన క్రీడాకారులు పారా విశ్వ క్రీడల్లో 7 స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్య పతకాలు కొల్లగొట్టారు. దాంతో, ఈసారి ఇండియా పతకాల పట్టికలో 18వ స్థానంలో నిలిచింది.పారిస్ వెళ్లేముందు.. పారాలింపిక్స్‌లో ఈసారి 25 పతకాలు సాధిస్తాం భారత పారాలింపిక్స్ కమిటీ అని చెప్పినప్పుడు అదే మాట నిజమైతే బాగుండు అనుకున్నారంతా. అయితే.. అంతకంటే నాలుగు పతకాలు ఎక్కువే వచ్చాయి. జావెలిన్ త్రోలో నవ్‌దీప్ సింగ్ స్వర్ణంతో గర్జించాడు. దాంతో, భారత్ పతకాల సంఖ్య 29కి చేరింది.

**పతకధారులు వీళ్లే..!**

ఈసారి అథ్లెట్లు ఏకంగా 17 మెడల్స్ సాధించడం విశేషం. పారాలింపిక్స్ ముగింపు వేడుకలు ఆదివారం సాయంత్రం అట్టహాసంగా జరుగునున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్చర్ హర్వీందర్ సింగ్, అథ్లెట్ ప్రీతి పాల్‌లు పతకధారులుగా వ్యవహరించున్నారు. హర్వీందర్ ఆర్చరీలో తొలి స్వర్ణం గెలుపొందగా.. ప్రీతి అథ్లెటిక్స్‌లో రెండు కాంస్యాలతో ప్రభంజనం సృష్టించింది.పారాలింపిక్స్‌లో షూటర్ అవనీ లేఖరాస్వర్ణంతో పతకాల ఖాతా తెరిచింది. అవనితో పాటు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో ఫైనల్ చేరిన మోనా అగర్వాల్ కంచు మోత మోగించింది.

అక్కడితో మొదలు భారత క్రీడాకారుల పతకాల వేట కొనసాగించారు. అథ్లెటిక్స్‌లో ప్రీతి పాల్ చిరుతను తలపిస్తూ.. 100 మీటర్లు, 200 మీటర్ల పోటీల్లో కాంస్యంతో చరిత్ర సృష్టించింది. ఇక షూటర్ మనీష్ నర్వాల్ రజతం కొల్లగొట్టాడు.. ఆర్చరీ, జావెలిన్ త్రో, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, క్లబ్ త్రో, జూడో, బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు పతకాలతో యావత్ భారతావనిని సంబురాల్లో ముంచెత్తారు.

# కోల్‌కతాకు కొత్త మెంటార్..

### రేసులో దిగ్గజ క్రికెటర్లు



**విశ్వంభర (క్రీడా విభాగం):** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ కొత్త మెంటార్ వేటలో పడింది. కోల్‌కతా జట్టు మూడో ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడడంలో కీలకమైన గౌతం గంభీర్ స్థానాన్ని భర్తీ చేయడంపై ఫ్రాంచైజీ దృష్టి పెట్టింది. 17వ సీజన్ తర్వాత గౌతీ.. టీమిండియా హెడ్‌కోచ్‌గా వెళ్లడంతో కొత్త మెంటార్ ఎంపిక కోల్‌కతాకు అనివార్యమైంది. 18వ సీజన్ మొదలయ్యే లోపే ఆ పని పూర్తి చేయాలని యాజమాన్యం పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్‌ను కేకేఆర్ ఫ్రాంచైజీ సంప్రదించినట్టు సమాచారం. గంభీర్ స్థానంలో మెంటార్‌గా కలిస్ అయితే బాగుంటుందని కోల్‌కతా యాజమాన్యం భావిస్తోంది. గతంలో ఈ లెజెండరీ ఆల్‌రౌండర్ కోల్‌కతాకు ఆడాడు. ఆ తర్వాత బ్యాటింగ్ కన్సల్టెంట్‌గానూ ఆ జట్టుపై తన ముద్ర వేశాడు. అందుకని కలిస్‌ను మెంటార్‌గా తీసుకోవాలని కోల్‌కతా అనుకుంటోంది.ఇక కోచ్‌గా ఆస్ట్రేలియా లెజెండ్ రికీ పాంటింగ్ ను నియమించేందుకు ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం పావులు కదుపుతోంది. ఈమధ్యే ఢిల్లీ క్యాపిటల్స్ పాంటింగ్‌ను కోచ్‌గా తొలగించింది. అయినా సరే బాధపడకుండా.. 'నేను మళ్లీ ఐపీఎల్‌లో కోచింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాన'ని ఆసీస్ లెజెండ్ ప్రకటించాడు. దాంతో, అతడి ఐపీఎల్ అనుభవాన్ని సొమ్ము చేసుకోవాలని కోల్‌కతా అనుకుంటోంది.


### ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ వీడ్కోలు..



**విశ్వంభర (క్రీడా విభాగం):** ఇంగ్లండ్ సీనియర్ ఆల్‌రౌండర్ మోయిన్ అలీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 10 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు అతడు ఆదివారం రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇంగ్లండ్ టీ20 వరల్డ్ కప్ హీరో అయిన మోయిన్ అలీఇకపై ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే కనిపించనున్నాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌కు అలీని సెలెక్టర్లు పక్కన పెట్టేశారు. దాంతో, ఇకపై మరో అవకాశం రావడం కష్టమనుకున్న అతడు వీడ్కోలు నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.'నాకు ఇప్పుడు 37 ఏండ్లు. ఈ నెలలో జరుగబోయే ఆస్ట్రేలియా సిరీస్‌కు నేను ఎంపికవ్వలేదు. ఇంగ్లండ్ తరఫున చాలా క్రికెట్ ఆడాను. ఇక తర్వాతి తరం ఆడాల్సిన సమయం వచ్చేసిందనే విషయం నాకు అర్థమైంది. అందుకు ఇదే సరైన సమయం అని భావిస్తున్నా. ఇంగ్లండ్ క్రికెటర్‌గా నా అధ్యాయం ముగిసింది' అని మోయిన్ అలీ ఓ పోస్ట్‌లో తెలిపాడు.

### యూఎస్ ఓపెన్ విజేతగా అరీనా సబలెంక

**విశ్వంభర (క్రీడా విభాగం):** యూఎస్ ఓపెన్ 2024 మహిళల ఛాంపియన్‌గా అరీనా సబలెంక నిలిచింది. ఫైనల్‌లో అమెరికాకు చెందిన జెస్సికా పెగులాపై 75, 75 తేడాతో సబలెంక గెలుపొందింది. దీంతో తన కెరీర్‌లో తొలిసారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ట్రోఫీని అందుకున్న వెంటనే కోర్టంతా తిరుగుతూ ఆమె సంబురాలు చేసుకుంది.ప్రపంచ నంబర్ 2 ర్యాంకర్ అయిన సబలెంక గత యూఎస్ ఓపెన్ ఫైనల్‌కు చేరినప్పటికీ ఆమె టైటిల్‌ను సాధించలేకపోయింది. కోకో గాఫ్ చేతిలో ఓటమి చవిచూసింది. ఇప్పుడు ఈ యూఎస్ ఓపెన్‌ను గెలిచిన 26 ఏండ్ల బెలారస్ క్రీడాకారిణి సబలెంక తన గ్రాండ్ స్లామ్‌ల సంఖ్యను మూడుకు చేర్చింది. 2023, 2024లో సబలెంక ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గింది.



### సకాలంలో బిల్లులు చెల్లించినా..

# క్రెడిట్ స్కోరు పెరగడం లేదా?




**విశ్వంభర (బిజినెస్):** భవిష్యత్లో పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవడం కోసం చాలామంది ముందు నుంచే మంచి క్రెడిట్ స్కోరు నిర్మించుకునే ప్రయత్నం చేస్తుంటారు. అవసరం లేకపోయినా క్రెడిట్ కార్డు తీసుకుని బిల్లుల చెల్లింపులు చేస్తూ ఉంటారు. నెలల పాటు ఇలా సకాలంలో బిల్లులు చెల్లించినా క్రెడిట్ స్కోరు ముందుకు కదలడం లేదంటూ వాపోయేవారు చాలా మంది. క్రెడిట్ స్కోరు పెరగడంలో తిరిగి చెల్లింపులది ప్రధాన పాత్రే అయినా.. అందుకు ఇతర కారణాలూ లేకపోలేదు.

* క్రెడిట్ స్కోరు పెరగడం, తగ్గడం అనేది క్రెడిట్ యుటిలైజేషన్ రేషియోపై ఆధారపడి ఉంటుంది. క్రెడిట్ కార్డు వాడేవారు దీన్ని దృష్టిలో పెట్టుకోవాలి. కార్డు పరిమితి రూ.1 లక్ష అనుకుంటే.. అందులో మీ వినియోగం రూ.30 వేల్లోపు ఉండేలా చూసుకోవాలి. అధికంగా మీ కార్డును వినియోగించడం వల్ల క్రెడిట్ స్కోరు పెరగకపోగా.. తరిగే ప్రమాదం ఉంది.
* క్రెడిట్ స్కోరు విషయంలో రుణాల్లో వైవిధ్యత ఉండడం ముఖ్యం. క్రెడిట్ కార్డు, వ్యక్తిగత రుణం, హోమ్లోన్ లేదా ఇతర తనఖా రుణాలు ఉంటే క్రెడిట్ స్కోరు మెరగవుతుంది. అదీ మీ ఆదాయ పరిమితికి లోబడే ఉండాలి. అలాగని వైవిధ్యం పేరిట రుణాలు పెంచుకుని, చెల్లింపుల్లో విఫలమైతే మొదటికే మోసం వస్తుందనే విషయం గుర్తుంచుకోవాలి.
* మార్కెట్లోకి మంచి రివార్డు ప్రయోజనాలతో కొత్త క్రెడిట్ కార్డు వచ్చిందనో లేదంటే తనకు ఎంత రుణం రావొచ్చో చెక్ చేద్దామనో కొందరు దరఖాస్తు చేసేస్తుంటారు. స్వల్ప వ్యవధిలో ఇలా దరఖాస్తులు చేస్తే అది మీ క్రెడిట్ స్కోరుపై నెగిటివ్ ప్రభావం చూపుతుంది.
* రుణాల విషయంలో సహ దరఖాస్తుదారునిగా వ్యవహరిస్తూ ఉంటే జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ రుణం తిరిగి చెల్లించాల్సిన వ్యక్తి చెల్లించడంలో విఫలమైతే ఆ రుణ భారం మీపై పడుతుంది. దీనివల్ల మీ ఆదాయంలో రుణ నిష్పత్తి పెరిగి క్రెడిట్ స్కోరు పడిపోయే అవకాశం ఉంటుంది.
* క్రెడిట్ రిపోర్టులను ఎప్పుడోగానీ తనిఖీ చేసుకోరు కొందరు. ఒకవేళ చూసుకున్నా స్కోరు మాత్రమే చూసి ఆగిపోతుంటారు. కానీ, క్రెడిట్ స్కోరును క్షుణ్ణంగా తనిఖీ చేస్తేనే పొరపాట్లు, తప్పులు బయటపడతాయి. అప్పుడే వాటిని సరిచేసుకునే అవకాశం ఉంటుంది.
* ముందు మీ స్కోరు పెరగడం లేదంటే ఎందుకు పెరగడం లేదనేది తెలుసుకోవాలి. అందుకు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వీటిల్లో మీరు ఎక్కడ పొరపాటు చేస్తున్నారో చూసుకుని సరిచేసుకొని, ఎప్పటిలానే సకాలంలో చెల్లింపులు చేసుకుంటూ వెళితే మీ క్రెడిట్ స్కోరు మెరుగవుతుంది.

### వార్తలను ఇక వినొచ్చు..

# గూగుల్ క్రోంలో ఈ ఫీచర్ తెలుసా?



**విశ్వంభర (బిజినెస్):** వార్తల కోసమో, సమాచారం కోసమో నిత్యం వివిధ వెబ్సైట్లలో కంటెంట్ చదువుతూం ఉంటాం. ఎక్కువసేపు చదవాల్సిన సందర్భంలోనో, ప్రయాణ సమయంలో ఎవరైనా కంటెంట్ను 'చదివి వినిపిస్తే బాగుణ్ను' అనిపించడం సహజం. ఒకవేళ మీరు ఆండ్రాయిడ్ గూగుల్ క్రోమ్ వాడుతున్నట్లయితే మీ కోరిక నెరవేరినట్లే. ఇక వెబ్పేజీలను చదవాల్సిన అవసరం లేకుండా.. క్రోమ్ బ్రౌజరే చదివి వినిపిస్తుంది. ఏదైనా పేజీలో సుదీర్ఘ వ్యాసం చదవాల్సిన సందర్భంలో గూగుల్ తీసుకొచ్చిన 'లిజన్ టు దిస్ పేజ్ సదుపాయం ఉపయోగపడుతుంది. తొలుత ఇంగ్లిష్తో పాటు కొన్ని భాషలకే పరిమితమైన ఈ ఫీచర్ ఇప్పుడు తెలుగులోనూ లభిస్తోంది. దీంతో మీకు నచ్చిన కంటెంట్ ఎంచక్కా హెడ్ఫోన్స్ పెట్టుకుని వినొచ్చు. ఉదాహరణకు ఈనాడు వెబ్సైట్లోని ఇదే వార్తను మీరు వినాలనుకుంటే మీ క్రోమ్ బ్రౌజర్లోని త్రీడాట్స్ మెనూపై క్లిక్ చేసి.. 'లిజన్ టు దిస్ పేజ్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. దానిపై క్లిక్ చేయగానే మొదటి నుంచి చివరి వరకు ఆ పేజీలో మొత్తం టెక్స్ట్నమీ వాయిస్ అసిస్టెంట్ చదివి వినిపిస్తుంది.వాయిస్ అసిస్టెంట్ చదువుతున్నప్పుడు ఏ పేరా చదువుతుందో కూడా కనిపిస్తుంది. కావాలంటే ఆడియో ఫాస్ట్ ఫార్వర్డ్/ బ్యాక్వర్డ్ చేసుకోవచ్చు. మేల్/ ఫీమేల్ వాయిస్ను మార్చుకోవచ్చు. వేగంగా వినాలనుకుంటే 1X, 1.5X, 2X.. ఇలా స్పీడ్ను కూడా అడ్జస్ట్ చేసుకోవచ్చు. మధ్యలో ఎవరితోనైనా మాట్లాడాలనుకుంటే పాజ్ చేసి.. తర్వాత మళ్లీ ప్లే చేసి కొనసాగించొచ్చు. వినే సమయంలో స్క్రీన్ ఆన్లో ఉంచాల్సిన అవసరం కూడా లేదు. బ్యాగ్రౌండ్లోనూ దీన్ని ప్లే చేసుకోవచ్చు. ఇంకెందుకు ఆలస్యం.. ఈ ఫీచర్ ట్రై చేయండి!

# స్టాక్ మార్కెట్‌లో ఎస్‌జీబీలను కొనండిలా..

**విశ్వంభర, బిజినెస్:** సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)ను.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తేదీల్లో ప్రైమరీ మార్కెట్ నుంచి లేదా ఎన్ఎస్ఈ, బీఎస్ఈల ద్వారా సెకండరీ మార్కెట్ నుంచి కొనవచ్చు. స్టాక్ మార్కెట్ల విషయానికే వస్తే.. సెకండరీ మార్కెట్‌లో ఎస్‌జీబీల ధర వాటి సైప్లై, డిమాండ్ల ఆధారంగా ఉంటుంది. స్పాట్ మార్కెట్‌లో భౌతికంగారానికున్న రేటుకన్నా ఎస్‌జీబీల విలువ తక్కువగా ట్రేడ్ అవుతూ ఉంటుంది. కాగా, తొలుత ఎన్ఎస్ఈ, బీఎస్ఈల్లో అధిక రాబడి గల రాయితీ ఎస్‌జీబీలు దొరుకుతాయా? అన్నది చూడాలి. కొనుగోలులో వాటికే మొదటి ప్రాధాన్యం ఇవ్వడం లాభదాయకం. ఇక మీ డీమ్యాట్ ఖాతాలో ఎస్‌జీబీ స్క్రిప్ కోడ్‌ను అన్వేషించి, ఆర్డర్ చేయవచ్చు. మరుసటిరోజు మీ డీమ్యాట్ ఖాతాలో బాండ్లు జమవుతాయి.

### రిలీజ్‌కు ముందే రికార్డు.. ఓవర్సీస్ ప్రీసేల్‌లో..

# దుమ్మురేపుతున్న 'దేవర'



ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'దేవర'. జనతా గ్యారేజ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుండటంతో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే.

విడుదల తేదీ దగ్గరపడటంతో ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుక్ స్టార్ట్ చేశారు మేకర్స్. అయితే అటు అడ్వాన్స్ బుక్ స్టార్ట్ చేశారో లేదో ప్రీసేల్‌లో 5 లక్షల టికెట్లు బుక్ అయినట్లు టీమ్ ప్రకటించింది. ఇక అమెరికాతో పాటు కెనడాలో కూడా ఈ సినిమా సత్తా చాటుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 10న విడుదల చేయనున్నట్లు దేవర టీం ప్రకటించింది. ఈ ట్రైలర్ ఈవెంట్‌ను ముంబైలో భారీ ఎత్తున్న ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.

### 'ఎమర్జెన్సీ'కి

# సెన్సార్ క్లియర్

### - కానీ ఆ సీన్స్‌కు నో పర్మిషన్!

బాలీవుడ్ స్టార్ నటి కంగనా రనౌత్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన 'ఎమర్జెన్సీ' సినిమా సెన్సార్ ఎట్టకేలకు పూర్తయ్యింది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (CBFC), యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అయితే సెన్సార్ బోర్డు సినిమాలోని పలు సన్నివేశాల విషయంలో అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయా సీన్‌స్‌ను తొలగించడమో లేదా వాటి స్థానంలో కొత్తవి యాడ్ చేయాలని మూవీయూనిట్‌కు సెన్సార్ బోర్డు సూచించింది. అందులో బంగ్లాదేశ్ శరణార్థులపై పాకిస్థాన్ సైనికులు దాడి చేయడం, ఓ చిన్నారి, ముగ్గురు మహిళలను శిరచ్ఛేదం చేయడం వంటి సన్నివేశాలను మార్చాలని చెప్పింది. ఇక భారత మహిళలను కించపరిచేలా నిక్సన్ పాత్ర చేసిన వ్యాఖ్యలకు సంబంధించి, బంగ్లాదేశ్ శరణార్థులు, కోర్టు తీర్పుల సమాచారం ఎక్కడిది? 'ఆపరేషన్ బ్లూస్టార్' ఫుటేజీ అనుమతికి సంబంధించి కొన్ని వివరాలు కోరింది.



### ది గోట్ లో డ్యుయెల్ రోల్‌లో

# విజయ్ డూప్‌గా నటించిన అయాజ్ ఖాన్



'ది గోట్' సినిమా భారీ బడ్జెట్, అంచనాలతో తెరకెక్కింది. ఇందులో తమిళ స్టార్ హీరో విజయ్ డ్యూయెల్ రోల్ కనిపించారు. ఫస్ట్‌హాఫ్ మొత్తం విజయ్ కనిపిస్తే, సెకండాఫ్ అంతా ఆయన యంగ్ వర్షన్ కనిపిస్తుంది. వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అందరూ చూపించినట్లుగా కాకుండా విజయ్ యంగ్ వర్షన్ కోసం ప్రత్యేకమైన ఫీట్ చేశారు.మేకప్ వేసి విజయ్ ఏజ్ తగ్గిపోయింది అని మోసం చేయలేదు. ఏఐ టెక్నాలజీతో ప్లాన్ చేసి యంగ్ విజయ్‌ను చూపించారు. సెకండాఫ్‌లో వచ్చిన విజయ్ క్యారెక్టర్ చూసి అంతా ఆశ్చర్యపోయారు. నిజంగా విజయ్‌లా కనిపించిన ఆ పాత్రను పోషించింది విజయ్ కాదట. కోలీవుడ్ ఆర్టిస్ట్ అయాజ్ ఖాన్ ఆ పాత్ర పోషించారట. కానీ, మనకు తెరపై కనిపించేది మాత్రం విజయ్‌నే. అలా కనిపించే అవకాశం కల్పించినందుకు డైరెక్టర్ వెంకట్ ప్రభు, విజయ్‌తో పాటు టీమ్ అందరికీ అయాజ్ కృతజ్ఞతలు తెలిపారు. అయాజ్ గతంలో ఎటువంటి పెద్ద సినిమాల్లో నటించలేదు. సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ తన నటనా నైపుణ్యాన్ని కనబరుస్తుంటారు. సోషల్ మీడియా వరకూ మాత్రమే సెలబ్రిటీ అయిన అయాజ్, ది గోట్ సినిమా తర్వాత సిల్వర్ స్క్రీన్ సెలబ్రిటీ కూడా అయిపోయారు. రీసెంట్‌గా మీడియా ఛానెల్స్‌కు ఇంటర్వ్యూలిస్తూ బిజీగా మారిపోయారు.


# ఓటీటీలోకి రాబోతున్న 'ఆయ్'



గీతా ఆర్ట్స్ 2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాసు నిర్మాణంలో తెరకెక్కిన తాజా చిత్రం ఆయ్ (AAY). ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు అంజి కంచిపల్లి దర్శకత్వం వహించాడు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌లో లవ్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా.. రూ.15 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా సెప్టెంబర్ 12 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవ్వనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తుంటాడు కార్తీక్ (నార్నె నితిన్). కరోనా వలన లాక్ డౌన్ రావడంతో తన సొంతఊరు అయిన అమలాపురం వస్తాడు. అయితే అమలాపురంలో వర్క్ ఫ్రం హోమ్ చేసుకుంటునే తన చిన్ననాటి ఫ్రెండ్స్ అయిన హరి(అంకిత్ కోయ), సుబ్బు(రాజ్ కుమార్ కసిరెడ్డి)తో కలిసి సరదాగా గడుపుతుంటాడు. అయితే అదే ఊరిలో ఉన్న పల్లవి (నయన్ సారిక)ని చూసి ఫస్ట్ లుక్‌లోనే ఇష్టం పెంచుకుంటాడు. అయితే ఊరులో ఉండే పల్లవికి సోషల్ మీడియాలో చలాకీగా ఉండడంతో పాటు కులం పట్టింపులు ఎక్కువ. అయితే కార్తీక్ తన కులం వాడే అనుకుని లవ్ చేస్తుంది. అయితే కార్తీక్ కులం వేరని తెలిసిన పల్లవి తన తండ్రి (మైమ్ గోపి) అతడిని చంపేస్తాడని దూరం పెడుతుంది. ఈ క్రమంలో కార్తీక్ ఏం చేస్తాడు. పల్లవి, కార్తీక్‌ల ప్రేమను పల్లవి తండ్రి ఒప్పుకుంటాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## తండ్రైన రణవీర్ సింగ్.. పండంటి బిడ్డకు జన్మనిచ్చిన దీపికా పదుకొణె



బాలీవుడ్ స్టార్ కపుల్స్ రణవీర్ సింగ్, దీపికా పదుకొణె తల్లిదండ్రులయ్యారు. ముంబయిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నటి దీపికా పదుకొణె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారు. ఇక రణవీర్ సింగ్, దీపికా పదుకొణె పేరెంట్స్ అవ్వడంతో సినీ ప్రముఖులతో పాటు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.'రామ్ లీలా' అనే సినిమాలో తొలిసారి కలిసి నటించారు రణవీర్ సింగ్, దీపికా పదుకొణె. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా సమయంలోనే వీరు ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాల అంగీకారంతో 2018లో పెళ్లి చేసుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి రామ్ లీలా తర్వాత, బాజీరావు మస్తానీ పద్మావత్ సినిమాలో కలిసి నటించారు. ఈ సినిమాలకు కూడా సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహించడం విశేషం.













Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com